ANDHRA PATRIKA
ILLUSTRATED WEEKLY

ఆంధ్ర సచిత్ర వారపత్రిక



రాచకొండ విశ్వనాథ శాస్త్రి

27-5-59



బంగారు పాపాయి

చిత్రకారుడు : వి. వెంకటేశ్వర్లు-వేమవరం.



శాక్యముని

బుద్ధజయంతి: మే 22. [ప్రఖ్యాతచిత్రకారుడు శ్రీ నందలాల్ బోస్ రచించిన చిత్రము.]

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సంవత్సర చందా
రు. 13—0—0
విడిప్రతిక 25 న.పై

Founder : K. NAGESWARA RAO

వికారి వైశాఖ బహుళ షష్ఠి బుధవారం

సంపుటము 53
సంచిక 34
27-5-59

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
స్వస్తిశ్రీవారి 'రేచుక్క — పగటిచుక్క' చిత్రంలో
ఎన్. టి. రామారావు



విశాఖపట్నం విశేషాలు

విశ్వకళాపరిషత్తు వ్యవహారాలు

శ్రీ వాసిరెడ్డి శ్రీ కృష్ణాగారిని మరో ఐదు సంవత్సరాలు ఆంధ్ర విశ్వకళా పరిషత్తు ఉపాధ్యక్షులుగా నియమించటము అధ్యాపకులకే కాక విశ్వకళాపరిషత్తుకు సంబంధించిన ప్రతివ్యక్తికీ సంతోషకరమైన విషయము.

శ్రీ॥ శ్రీ॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు విశ్వకళాపరిషత్తు నిర్వహణానికి సంబంధించిన ప్రతివిషయములోనూ ఒరవడులు పెట్టారు. ఆ ఒరవడులను అనుసరించి శ్రీ కృష్ణా పరిపాలన సాగిస్తున్నారు. ప్రణాళికలు అన్ని రంగాలలోనూ అమలు జరుస్తున్న ఈకాలంలో కృష్ణాగారి ఆధ్వర్యము క్రింద బహుముఖములుగా విశ్వకళాపరిషత్తు పెంపొంది వర్ధిల్లుతూంది. తమ మంచితనమువల్లనే పరిపాలన సాగిస్తున్నారు కాని-అధికారరీత్యా కాదు. కులమత తత్వములకు వీరు అతీతులు.

పరిణతమైన అర్హతతో విశ్వకళా పరిషత్తు అధ్యాపకులుగా ప్రవేశించి, ప్రిన్సిపాలై, రిజిష్ట్రారై ఉపాధ్యక్షులుగా రెండుమూడుసార్లు ఎన్నికఅయి ఇప్పుడు పాలనలు నామినేషను పద్ధతిలో కూడా నామినేటు అయినారు వీరు.

వీరి మంచితనమువల్లను కొన్ని కష్టనష్టములూ కలుగుతున్నాయి విశ్వకళాపరిషత్తు పరిపాలనలో. కొంత కాఠిన్యము వహిస్తేనే తప్ప పరిపాలనలో అవకతవకలు తగ్గవు. చిన్న అవకతవకలు కృష్ణాగారికి సమగ్రంగా తెలుసును కనుకనూ, పెద్ద పెద్ద వ్యక్తులను గురించినవి కనుకనూ ఇక్కడ పేర్కొనటము లేదు.

* * *

విశ్వకళాపరిషత్తు ఆవరణలో "ఓపెన్ ఎయిర్" రంగస్థలము ఒకదాన్ని, బహుశా కొంత కేంద్ర సహాయముతోనూ కొంత విశ్వకళాపరిషత్తు ధనంతోనూ నిర్మించారు. సుమారు ఓ లక్షరూపాయలైనా ఖర్చుఅయి వుంటుంది ఈరంగస్థలమునకు అని అంచనా. తక్కువే అయిందేమో. లైట్లు అనేకం అమర్చారు. ఏరంగు కావలిస్తే-ఆరంగు ఫోకస్ చేస్తారు. మబ్బులలో చంద్రుడు కదులుతూన్నట్లు కనిపిస్తుంది. పూర్వము బెజవాడలో బాలభారతీ నాటక సమాజము (మైలవరం) నాటక కంపెనీకితప్ప ఇంత రంగస్థలము ఆంధ్రదేశములోనే లేదు. నటులు రంగస్థలముమీద నుంచుంటే-"కుబ్జను కూడా" "రతీ"దేవిలాగ చూపగలిగిన శక్తి-యీ రంగస్థల నిర్మాణములో వుంది. ఈ నిర్మాణమునకు పూనుకుని సర్వవిధాలా శ్రమపడిన రిజిస్ట్రారు శ్రీ వేణుగోపాలస్వామి అభినందనీయులు. నాటక ప్రదర్శనము ఎలావున్నా నాటకానికి సగంరక్తి రంగస్థలమే కలిగిస్తుంది. కాబట్టి యీ రంగస్థలము మీద నాటక ప్రదర్శనము పాడుఅవటమే జరగదు.

ఈ మధ్యను ఆంధ్రనాటక ఎకాడమీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు నాటక ఆదర్శములగూర్చి ప్రసంగిస్తూ "నాటకకళ" పామరకళ అని అన్నారు. మరి "శకుంతల" "మృచ్ఛకటికము" "మాళవికాగ్నిమిత్రము" ఇవన్ని పామరులకు అర్థమయ్యే స్థాయిలో రాయబడినవనీ, ప్రదర్శించబడినవనీ వీరి ఉద్దేశ్యమయితే చేయగలిగినది ఏమీ లేదు.

"చింతామణి" "విప్రనారాయణ" "కంఠాభరణము" "కనకతార" "బాలనాగమ్మ" ఇత్యాది నాటకములు పామరులకు గ్రాహ్యమైనంతగా-ఆంధ్రీకృత సంస్కృత నాటకములు అర్థమవుతాయా ? ఇంగ్లండులో షేక్స్పియరు వర్ధంతులుజరుగుతాయి. ఆయన రాసిన ఉత్తమ నాటకములు ప్రదర్శిస్తారు.

అలాగే సంస్కృతీ ఉత్సవములు జరిపే నాటకకళాభిమానులు మచ్చుకైనా ఓ సంస్కృత ఆంధ్రీకరణమూ, కీ. శే. పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి "పాదుకా పట్టాభిషేక" మో, రాధాకృష్ణా సంస్కృతీ ఉత్సవాలలో ఆడిస్తూంటే-ప్రజల అభిరుచిని పెంపొందించినవారు అవుతారుకదా ?

* * *

ప్రజాప్రభుత్వములో, కొన్ని కొన్ని సంస్థలలో ప్రజాప్రతినిధులు లేనప్పుడే సంస్థల నిర్వహణ, పరిపాలనా బాగా జరుగుతాయనే అభిప్రాయము, విశాఖపట్టణ పురపాలక సంఘములో బుజువైనదని విశాఖపట్టణము పౌరులు కొందరు అనుకుంటున్నారు.

పురపాలకసంఘము రద్దు అయినా క స్పెషల్ ఆఫీసరు శ్రీ గురురెడ్డిగారు బహుశా ఈ పురపాలక సంఘము చరిత్రలో మొదటిసారి కాబోలును—పన్నులన్నీ నిర్ణీతకాలంలో వసూలుచేయగలిగారు. ఈ పన్నులన్నీ సకాలంలో వసూలయితే ప్రజోపయోగకార్యములకు వెచ్చించవచ్చును.

పెద్దమార్కెట్టు (దీన్ని చేపలమార్కెట్టు అంటారు.) ఎల్లప్పుడూ దుర్గంధపూరితము. శ్రీ గురురెడ్డిగారుమార్కెట్టులో అమ్మకునే వారికి సౌకర్యములు కలిగించి—కొనుక్కునే వారికికూడా సౌకర్యములు ఏర్పాటు చేశారు. కొంతవరకూపరిశుభ్రము చేయించారు. అయితే వానాకాలంలో నీళ్లు కనీసము ఒక అడుగు లోతున వుంటాయి. నీళ్లు నిలవకుండా శ్రీ గురురెడ్డిగారు తగు చర్యలు తీసుకుంటే శుభ్రమైన పదార్థాలు ప్రజలకు అందుతాయి.

ఆంధ్ర ప్రదేశ్‌లో ఎంక్రోచ్‌మెంటులకు ముఖ్యపట్టణము విశాఖపట్టణము మెల్ల మెల్లగా శ్రీ గురురెడ్డిగారు ఈ ఎంక్రోచ్‌మెంటులు రాజవీధిలో తగ్గించి వెడల్పు చేయిస్తున్నారు.

ప్రత్యేకముగా విజయవాడను చాలావరకు బాగుచేశాక - శ్రీ గురురెడ్డి గారిని విశాఖపట్టణము పరిస్థితులు బాగుచేయటానికి వేశారు. వారూ వారిపని వీలయినంతగా- ఉన్న కష్టాలను ఎదుర్కొంటూ నిర్వర్తిస్తున్నారు.

లాసన్ బేవద్దనుంచి—డాల్ఫిన్సునోసు దాకా చక్కని సముద్రపుటొడ్డువుంది "స్కాండల్ పాయింటు" వద్ద, ఇంకో రెండుమూడు చోట్లతప్ప—మద్రాసులోలాగ ప్రజ అనుభవించేయోగ్యత లేదు. ఒకనాటికి—బీచ్ అంతా ఒక పెద్ద "పాయిఖానా" అని ఓ ఇంగ్లీషు పత్రిక రాసింది. పట్టణమే ఒక పెద్ద "పాయిఖానా" అని శ్రీ భీమసేన్‌సచార్ అన్నారు. బీచ్ మాత్రము బాగుపడలేదు.

* * *

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సభ్యులు

విశాఖపట్నం విశేషాలు

శ్రీ కంచర్ల శ్రీరామమూర్తిగారూ, శ్రీ వి. జి.ఎం.వి. నరసింగరావుగారూ, (ఎం.ఎల్.ఏ) మిసెస్ ఏ. వి. యన్. కాలేజీ కమిటీ అధ్యక్షులు-జిల్లాకలక్టరుతో కాలేజీ పరిపాలనలో జరుగుతూన్న లోటుపాట్లు వివరించి-ప్రత్యేకముగా తెలుగు అధ్యాపకుణ్ని నిర్ణయించటం విషయంలో జరిగిన అన్యాయమును వివరించారు.

అధ్యాపకుడి విషయంలో అంతిమనిర్ణయం-నిజానికి ఇంకా తీసుకోలేదనీ-సక్రమంగానే జరుగుతుందనీ - కలక్టరు హామీ ఇచ్చారుట.

విశ్వకళాపరిషత్తు కాలేజీ విషయములలో జోక్యము కల్పించుకోవటమునకు ఎట్టి వీలూ లేదు.

విజయనగరం రాజా శ్రీ పి. వి. జి. రాజు (యం.పి.) మిసెస్ ఏ. వి. యన్ కాలేజీ, అభివృద్ధికి రూ 60,000/- చాలాకాలం క్రిందట ఇచ్చారు. వీరిని మిసెస్ ఏ. వి. యన్. కాలేజీపాలకవర్గంలో సభ్యులుగా వేసుకుంటే కొంత మేలుకు సహాయపడగలరేమో. కేవలము "కో ఆప్టింగ్" అధికారములవల్లనూ, అభిమానములవల్లనూ - ఏర్పడుతూన్న సభ్యత్వములకన్న - వీరి సభ్యత్వము కాలేజీకి ఉపకరించగలదు.

కమిటీసభ్యత్వము విద్యాధికులైన యువకుల చేతులలో పెడితేనే కానీ - మళ్ళీ సంవత్సరము సెంటినరీ జరుపుకోవలచుకున్న కాలేజీ-ఇదివరలో సంపాదించుకున్న కీర్తిని నిలబెట్టుకోవటము కష్టమేమో అనిపిస్తుంది! కాలేజీకి పాత విద్యార్థుల సంఘము వుంది. ఈ పాత విద్యార్థుల సంఘంలో ఈ విషయం చర్చించవలసిన అగత్యం చాలా కనపడుతూంది.

* * *

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు పూర్తికాలపు ఉద్యోగులు—విశ్వకళాపరిషత్తుకు సంబంధించని కార్యకలాపములలో కాలము వినియోగిస్తూండడమువల్లనూ, కళాపరిషత్తుకు సంబంధించని సంఘములలో సభ్యత్వములతో విశ్వకళాపరిషత్తు కార్యక్రమాలకు అపచారము చేస్తూన్నారని ఆంధ్ర విశ్వకళాపరిషత్తు ఉన్నత అధికారి ఒకరు అన్నారు. గ్రాంట్సు కమీషను కొద్దికాలమునుంచి వీరి వేతనములను పెంచింది. విశ్వకళాపరిషత్తు విషయములలో తప్ప వేరే విషయములలో వీరు కల్పించుకోరాదనే నిబంధన విధించేటట్టు పాసుచేస్తే కొంతవరకు వారిక్రింద వారు పుచ్చుకుంటూన్న వేతనముల రీత్యా సంపూర్తిగా కళాపరిషత్తుకే చెందగలరు.

ప్రత్యేకము ఈలోటు "లైబ్రరీ" విషయంలో సంపూర్ణంగా కనబడుతూందన్నారు కళాపరిషత్తు అధికారి.

* * *

తుని రైల్వేస్టేషనుదగ్గరనుంచి వాల్తేరు రైల్వేస్టేషనుదాకా-ఈ రోజులలో ప్రయాణికులకన్న "మామిడిపళ్ళబుట్టలకు" ఎక్కువ సౌఖ్యమూ, సదుపాయమూ లభిస్తూన్నాయి. ప్లాటుఫారములమీద ప్రయాణికులు నడిచేందుకు వీలులేకుండా కూడా మామిడిపళ్ళబుట్టలకు సౌఖ్యములు కలుగచేస్తూన్నందుకు - రైల్వేశాఖాఉద్యోగులు అభినందనీయులు.

ఇంతేకాదు. రైలు పది నిమిషాలు ఆపాలంటే, ఆపేక్షితంగా అరగంటకు పైగా రైలును ఉన్న స్టేషనులోనే ఆపగలశక్తి "మామిడిపళ్ళ" బుట్టలకు వుంది.

* * *

వాల్తేరు వచ్చే ప్రయాణీకులను - (ఇది కేవలము మదరాసు రైల్వేలోనే) సుఖపెట్టటానికి వాల్తేరుస్టేషను అధికారులకు-ప్రత్యేక అధికారము ఉన్నది. అవుటరు సిగ్నల్ లో గంటనుంచి గంటన్నర దాకా జనతా కానిండి - మరేదైనా కానిండి-రోజూ వీరు ఆపవలసిందే.


అదృష్టవంతులూ, టిక్కెట్టులేనివారూ, సామానులేనివారూ-ఇక్కడ అవుటర్ సిగ్నల్ లో దిగివెళ్ళిపోవచ్చును.

రెండవ ప్రణాళికలో-రైల్వేశాఖ కల్పించిన సదుపాయములలో-వాల్తేరుకు - వచ్చే రైళ్ళకు కల్పించిన సౌకర్యము ఇది ఒకటి.

★

"కాశ్యప"

ఆరుద్ర గళ్లనుడికట్టు-2



ఆధారాలు

అడ్డం

1. ఇందులో పాకము ఎలాగూ ఉంటుంది; మధ్యన రావాలి. పుడక మాత్రం వస్తే ఆటంకం.
3. ముతక సరుకు కలిపినా పసిడి మొదట కొంచెముంటే మంచి నగ.
6. వికటించిన పద్యాలు ఆదిలో తిరగేసి చెప్పేవాడు.
8. కోపంవస్తే ఏకవచనంలో, వీరి యంతో కలిపి నూరాలి కాబోలు.
9. ఈ వయస్సుకి ముచ్చట్లు ఎక్కువంటారు.
11. అన్నభార్యో, భర్తసోదరో, ఎవరైనా పెద్దదే.
12. ప్రసక్తి: నీ దీనికేకాదు శాంతికీ రాదు.
13. తిరకాసులో బంగారం.
14. ముఖములో యావత్తూ ఉంటే ప్రముఖమైనది.
15. నిగనిగల ఖనిజాలలో తవ్వే ప్రదేశం.
17. వకీలుగారు అవయవాల పట్టు కప్పెట్టుతున్నారు.
18. వలువ మొదట చిరిగిపోయింది.
20. తారుమారైనా నిస్సందేహంగా ప్రథమావిభక్తి.
21. నవరణకోసం; ఆదిలోనే ఇదా అని ఆక్షేపిస్తారుగాని చివర నున్నది కాయలూ పిందెలూ కాస్తుంది కనుకనా?

నిలువు

1. కొత్త పాపం కాదు; పురాతనమైనదే అని మొదటధ్వనిస్తుంది.
2. ఎటుచూసినా కఠినత్వానికి విశేషణం.
4. ఉత్తరాల్లో పాడి తరువాత తరువాత గరంజా కొంతకలిపితే 15 అడ్డంలో ఇది దొరుకుతుంది.
5. 9 అడ్డం వచ్చిన వ్యక్తి.
7. వికారంతో మొదలెట్టి వరములు చేరిస్తే విశదంచేసే వాంశములు.
8. మొదట కాకపోయినా వెంటనే నసలున్న అడవులు.
10. సరుకు; గదిచివర, సువారంలో మొదట, మధ్యను ఎలాగూ ఉంటుంది.
12. చెప్పులో రాయుంటే చెవిలో ఇది తప్పదా?
13. అయినవాడు కాడు.
16. నిలువ దుర్వినియోగంచేస్తే దక్కదు.
17. చిలుక: పరుషంతో మొదలెడుతుంది గాని, అదే సరళమైతే ఆదిలో తిక్క కనబరుస్తుంది.
19. ఎవరు సమాధానాలిచ్చినా క్రమం తెలుసుకోవాలి.

గత వారం నుడికట్టుకు జవాబులు.

1 పై	పె	చ్చు			2 కొ		3 కా	ను
క			4 చి	5 వ	ర		ము	
6 ము	7 ద	ము		8 స	త		9 ది	10 వా
	రు		11 కో	తి		12 కా		ద
13 చా	వు	14 మా	ట		15 కం	చు	16 క	ము
ల		య		17 న	ది		త	
18 దా	19 వా		20 బా	ర		21 మ	న	22 వి
	స్త్ర		23 కు	ము	లు			సు
24 ద్ర	వం		లు			25 మె	రు	గు



సరసము...విరసము

మంథా వెంకటరమణ రావు

వారిద్దరినీ చూడండి! ఎంత ఈడూ జోడుగా ఉన్నారో.

ఇది ఏమాత్రమూ అతిశయోక్తి కాదు —

అతడు దగ్గర దగ్గర ఆరడుగుల ఎత్తు. ఆమె అతడి భుజాలవరకూ ఉంది. అతడు అందగాడు. ఆరోగ్యవంతుడు. ఆమె అందగత్తె. జవ్వని. అతడి అందమంతా ఆహుపారులోనే ఉంది. ఆమె అందం ఆమె కళ్ళ సొత్తు. అతడు దగ్గర దగ్గర 30 ఏళ్ళున్నవాడు. ఆమె వయసు చెప్పడం కష్టం. పొడుగు. అందుకు తగ్గ అంగసౌష్టవం. అంచేత పాతిక వసంతాలు చూసిందనిపించవచ్చు. కాని ఆ ముఖంలో పాతికేళ్ళ అనుభవం అగపడదు. బొమ్మలతో ఆడుకునే పిల్లల ముఖాలలోని అమాయకత్వమే ఆమె ముఖంలో ఉంది. అతిసామాన్యంగా బట్టలు వేసుకుందనిపిస్తుంది. ఈ కాలంలో సింపుల్ గా వున్నట్లు అగుపించడం ఖర్చుతో కూడుకున్న పని అని ఒక ప్రఖ్యాత రచయిత కొండొకచోట వ్రాశాడు. లేగులాబీ రంగు నైలాన్ చీర. మెడ అందాన్నంతా బయటపెడుతూ క్రీమ్ రంగు సాటిన్ బ్లౌజు. మెడలో ఆభరణాలు లేవు. ఒక చేతికి ముద్దొచ్చే చిన్న గడియారం. కాళ్ళకి సింపుల్ బాటా చెప్పులు.

అతడి ముఖంలోనూ కరకుదనపు ఛాయలు ఏకోశానా లేవు. నిగనిగలాడే ముఖం. బ్రిల్ క్రీమ్‌తో సాపుచేసి జిగేల్ మంటున్న జుత్తు. ఎంతో ప్రయత్నంమీద తీర్చి దిద్దుకున్న కోరడాలాటి మీసకట్టు. వీటికి తగ్గట్టు టిప్‌టాప్ గా బట్టలు.

అతడొక ఉన్నతోద్యోగి. ఆమె వేరొక ఉన్నతోద్యోగస్థుని ముద్దుల కూతురు.

కావచ్చు! కాని వారిద్దరూ ఇప్పుడు దంపతులు. అతడామె ప్రియుడు. ఆమె అతడి ప్రేయసి. వారిద్దరూ చిన్ననాటి చెలికాండ్రు కారు. కనీసం ఒకే స్కూల్లో కాని కాలేజీలో కాని కలిసి చదువుకోనూ లేదు. ఏ గెల్లోనో పార్కులోనో తటస్థపడి హఠాత్తుగా ప్రేమించుకోనూ లేదు.

అయితే, పెళ్ళికిముందు ఆమె బొమ్మను అతడు, అతడిబొమ్మను ఆమె చూసుకున్నారు. అంతే. ఆనక పెళ్ళి-

ఇపుడు "హనీమూన్"

కాని వారిద్దరూ ఒకరికొరకొకరు పుట్టినట్టున్నారు. వారిద్దరినీ గమనిస్తే, వారి ప్రేమ కొన్ని జన్మల సాహచర్యంవల్ల ఇప్పటికి పక్వానికి వచ్చినట్టు అనిపిస్తుంది. ఆ సంగతి వాళ్ళకి తెలుసునన్నంత దనువుగా వారున్నారు.

వారి వివాహమయి రెండు నెలలయింది. ఈ రెండు నెలలుగా ఇద్దరు దేశద్రిమ్మరుల్లా తిరుగుతూనే ఉన్నారు. కోస్తాలో ఉన్న

మంచి పట్టణాలు చాలా చూశారు. చుట్టు పట్లనున్న అందమైన జాగాలన్నీ చూశారు. ఆ ప్రశాంతతలో ఆ ప్రకృతి సౌందర్యంలో వారు దివ్యత్వాన్ని చూశారు—ప్రమాదకరమైన ఎత్తయిన రాళ్లు ఎక్కి వెళ్ళి ఏకాంతంగా జలపాతాన్ని చూస్తూ ఆ హోరులో ఆ శక్తిలో ఏకమై అమరత్వాన్ని చూశారు. "ఇంకా ఎత్తుకి పదండి" అన్నదామె. అని, అతడి చేతికి తనచేయి ఊతగా ఇచ్చింది. అతడు కాదనలేదు. ఆమె అండగా వుంటే ఎవరెస్టునన్నా ఎక్కయగల ధైర్యం పుట్టుకొచ్చింది. "ఇంత ఎత్తునుండి ఆ పారే జలపాతంలోకి ఒక్క దూకు...మనమిద్దరం. ఎలా ఉంటుంది." "అంతకన్న కావల్సిందేముంది-నువ్వు నాతో కూడా వుండగా-" ఉక్కిరి బిక్కిరయేటట్టు ఆమె గలగలా నవ్వింది. అదీ ధోరణి. సముద్రపు ఒడ్డునపడి, మైళ్ళతరబడి నడిచిపోయేరు. ఎక్కడో ఏకాంతంగా ఓ కొబ్బరిచెట్టు క్రింద విశ్రాంతి. అక్కడ 'లంచి.' పచ్చిక బయళ్లలో సెలయేళ్ల శ్రుతులమధ్య, నీలాకాశాన్నీ, విమానాల్లా ఎగిరే రాబందుల్నీ చూస్తూ ఉండిపోయేవారు. అతడికి కవిత్వం పుట్టుకొచ్చేది. ఆమె ఆ కవిత్వంలో కరిగిపోయేది.

అప్పుడప్పుడు మూడో క్లాసు పెట్టెలో ప్రయాణం చేసేవారు. చవక బారు హోటళ్లలో తినేవారు. వారికి విచిత్రమైన అనుభవాలు కలిగేవి. అవి తలచుకుంటూ పగలబడి నవ్వేవారు. ఒకోసారి పస్తులుండేవారు. ఫ్లాస్కుల్లో కాఫీపోసుకుని, చేలని, చెట్లని ఆవుల్ని, పక్షుల్ని చూస్తూ, భయపెడుతూ, వాటివెంట పరుగెడుతూ, ఆ సంతోషం పట్టలేక ఏడుస్తూ రోజులు గడిపేరు.

ఇతడు ఈ లోకంలో లేడు. ఇద్దరూ లేరు, భూమిమీద. వీరిప్పుడు తక్కిన మనుషుల్లా ఉన్నారా? ఎలా వుంటారు? వీరికెక్కడ చూసినా ఆనందమే కనిపిస్తోంది. ప్రతిసన్నివేశంలోనూ హాస్యమే కనిపిస్తోంది. హాస్యమంటే, ఎగతాళిగా కాదు-భయంకరమూ, గొప్పవీ, విచారకరమైనవీ అని మనకనిపించే సన్నివేశాలన్నీ వారికి అతిసామాన్యంగా కనిపించేయి. అవి అంత సీరియస్‌గా తీసుకునే వ్యక్తుల్ని చూస్తే వారికి నవ్వొచ్చేది. మనకి చిన్నవి, అతిసామాన్యమైనవి అయిన సంగతులు, వారికి బ్రహ్మాండమైనవ కనిపిస్తాయి.

ఒక సంగతి గమనించండి. ఓనాడు వారు డజల పాతాన్ని చూసేందుకు వెళ్ళేరు. కొండల ఎక్కుతూ ఎక్కుతూ ఉండగా చిత్రమైన ఒక చెట్టుకి, అతివిచిత్రమైన పువ్వు కనిపించిందామెకి. అది గడ్డిజాతికి చెందిన చెట్టు. ఆ పువ్వు అంతే. అతిసామాన్య విషయం. కాని ఆమె ఆ పువ్వును చూసి ముగ్ధురాలయింది. మంత్రించిన మనిషిలా అక్కడే ఆ పువ్వును చూస్తూ చాలాసేపు ఉండిపోయింది. ఆ పువ్వుని వదలలేదు, తెంపలేదు ఆమె. ఇటువంటి వీరు, చంద్రమండలానికి రాకెట్టు వెళ్లిందంటే తేలిగ్గా నవ్వి, మరుక్షణం ఆ సంగతి మరిచిపోయేరు. వీరు ఈ లోకంలోని మనుష్యులే అనుకొనేందుకు ఏమాత్రం ఆస్కారం ఇవ్వలేదు.

వీరి ప్రణయం ఈ విధంగా పరిణమించింది. అతడంటే ఆమె కెక్కడలేని విశ్వాసమూ ఏర్పడింది. అతడు తనకై చేయలేనిది ఏదీ లేదని ఆమె నమ్మగలిగింది.

ఆమె ముఖం ఎప్పుడూ నవ్వుతూనే ఉండాలని, ఆ అమాయకత్వం ఎప్పుడూ ఆ కళ్ళలో అలానే ఉండాలని, ఏసందర్భంలోనూ ఆమె కనుబొమ్మలు ముడివడకుండా

★ సరసము - విరసము ★

ఉండాలని అతడి ఆశయం.

* * *

వీళ్ళు అనేకమైన ఊళ్ళు తిరిగి, అనేక ప్రకృతిచిత్రాలు చూసి, చిత్రవిచిత్రమైన మనస్తత్వాలుగల వ్యక్తుల నెరుగ్గొంటూ ఈ మహాపట్నం వచ్చేరు. ఇది వారి ఆఖరు మజిలీ.

పెద్ద హోటల్లో బసపెట్టేరు. ఇక్కడ వారి కార్యక్రమం చాలా ఉంది. ఈ మహాపట్నంలో ఎన్నో చిత్రవిచిత్రమయినవన్నీ ఉన్నాయి. వింత వింత ఉద్యానవనాలు, పురాతనపు కట్టడాలు, శిల్పాలు, జంతుప్రదర్శనశాలలు, పురాతన వస్తుప్రదర్శనశాలలు, ఒక బ్రహ్మాండమయిన ఎగ్జిబిషను, ఇవన్నీ చూసేయాలి. ఇవేకాక, ఈ ఊరు, ఈ వీధులు, ఆకర్షణీయమైన బజార్లు, ఈ మనుష్యులు, వీరందర్నీ, వీటన్నింటినీ చూసేయాలి. ఆ దృశ్యాలని అనుభవించాలి. అన్నింటినీ మించి, ఇదివరకు కని, విని, ఎరుగని చలనచిత్రం ఈ పట్నంలో నడుస్తోంది-ఆ అవకాశం జారవిడుచుకోకూడదు.

ఇంత కార్యక్రమం నెరవేర్చాలంటే మాటలా? కాని వారికి నియమిత కార్యక్రమం అంటూ ఒకటుందా? ఆ క్షణంలో ఏదితోస్తే అది ఆచరించడమే - ఈ పనిఅయింది, ఇంక ఏంచేద్దాం అని ఆలోచించవల్సినగతి వారికి పట్టలేదు. ఎన్నో చెయ్యవల్సిన పనులు వారి మనసులకు తడతాయి. ఇది ముందు, అది వెనుక అన్న భేదంలేకుండా, బయల్దేరేక పోతూ పోతూ అన్నీ చేసుకపోతారు. అలా చెయ్యడంలో పక్కనున్న చూడవల్సిన జాగాని మరిచి, ఎక్కడెక్కడికో వెళ్ళి, తిరిగి వెనక్కి రావడంకద్దు - కాని వారికి దూరాల లక్ష్యం ఏమీ లేనట్టుంది-వారికి కావల్సింది తిరగటం ఒకరికొకరు ఉండగా, తక్కిన ప్రపంచమంతా వారి ఆనందంకోసం.

ఉదయం, 'జూ' చూసేరు - అక్కడే ఉదయమల్లా గడిపేరు - జంతువు లన్నింటినీ చూసేరు. ఖడ్గమృగాన్ని చూడగా ఆమెకు జాలి వేసింది. 'అయ్యో పాపం!" అనిపించింది. చుట్టూ ఎత్తుగా ముళ్ళతీగెలుకట్టి, ఆ జాగాలో ఉంచేసుదాన్ని-ఆ జంతువులో శివిలేదు. క్రూరత్వం అసలులేదు. అక్కడ పడిఉన్న ఎండుకర్రపుల్లల్ని నములోంది. ఎంత జాలిగొలిపేదృశ్యం! పులులు సరేసరి. బక్కచిక్కి ఉన్నాయి. ఒకోదానిముందు ఒకోమాంసపునట్ట పడేసేరు. ఒకగొడ్డునో, మనిషినో ఓసారితినేసే భోగికి ఇదేమూలకి? 'జూ బడ్జెటు' పద్దులమీద ఆధారపడి ఉంటుంది వాటిభోగం ఇక్కడ. జంతువుల్ని చూడ్డంఅయింది. ఏనుగ ఎక్కి తిరిగేరు. కొంతసేపు బోటుషికారు ఇదంతా ఆమెకు కృత్రిమం అనిపించింది. పొందవల్సినంత ఆనందం ఆమె పొందలేకపోయింది. అచ్చులో చూసే పులులకీ, సింహాలకీ, తక్కిన జంతువులకీ, ఈజూలో ప్రాణంతో ఉండే ఈ జంతువులకీ అభేదం అగుపడలేదామెకు. వాటి అసలు జీవనవిధానం, వాటిప్రకృతి, వాటి గొప్పదనం, ఠీవి, క్రూరత్వం, ప్రేమ ఎవరికి ఏంతెలుస్తుంది? 'జూ'లో పర్యటన పూర్తయేసరికి మిట్ట మధ్యాహ్నమయింది.

"గార్డెన్సుకి పోదాం" అందామె—

"ఓపదే" అన్నాడతడు.

ఇద్దరూ ఓ 'టాక్సీ'ఆపి ఎక్కేసేరు. దారిలో తిండిమాట జ్ఞాపకంవచ్చిందతడికి. కారుఆపించి, ఆపిల్సు, ద్రాక్షపళ్ళు, మోసంబీలు మొయ్యగలిగినవన్నీ కొని కారులో వేసేడు. ఆచేత్తోనే కొన్నిదోసిళ్ళమల్లెలు, గులాబీలు తెచ్చి ఆమె ఒడిలో పోసేడు. ఇవన్నీ ఏం జేస్తాం అనన్నా, ఆమె అడగలేదు.

గార్డెన్సులో ప్రశాంతంగానూ, చల్లగానూ ఉన్న చోటికి పోయేరు. అతడు పచ్చికలో విశ్రాంతిగా పడుకున్నాడు. ఆమె అతడి తల తన ఒడిలోకి తీసుకుని సాదరంగా అతడి కళ్ళలోకి చూస్తూ, కబుర్లు చెప్తోంది. వారి కబుర్లకి, సబబు, సందర్భం అర్థం వుండవు. వారి మనసుల్లోని ఆనందాన్నీ, తృప్తినీ వెలిబుచ్చే సాంకేతికమైన శబ్దం తప్ప అది భాషకాదు. ఆమె కబుర్లు అతడ్ని నిద్రపుచ్చాయి. ఆమె అతడి ముఖాన్ని తృప్తిగా చూస్తూ కూచుంది. అతడు వులికిపడిలేచేడు. "పాడునిద్ర! నిన్ను కూడా మరిచి నిద్రపోయానే" అన్నాడు. ఆమె పలువరుసంతా కనబడేటట్టు మనోహరంగా నవ్వింది. నవ్వి, అంది. "నే మిమ్మల్ని మరవలేనులెండి." ఒకటో, రెండో ముట్టుకుని ఆపళ్ళని అలానే వదిలిపెట్టేరు. వారికి ఆకలి దప్పులంటూ వున్నాయా? వుంటే వుండవచ్చు. కాని వారికి సమయం ఏదీ? అతని చేతులని తన చేతుల్లోకి తీసుకుని, వేళ్ళతో రాస్తూ, ఆమె శూన్యంలోకి చూస్తూ వుండి పోతుంది. వారి మధ్యని మాటలు వుండవు. అతడామె కళ్ళకేసి చూస్తూ వుండిపోతాడు. లేదా ఆమె తలను తన ఒడిలోకి తీసుకుని, ఆమె ముంగురులు సవరిస్తూ, వేళ్ళకి చుట్టుకుంటూ, అప్పుడప్పుడు ఒకో పదం మాటాడుతూ వుండిపోతారు. ఆక్షణాలలో వారికి శారీరక వాంఛలుండవు. మరే కోరికలూ వుండవు. వాటికి అతీతులయిపోతారు. చాలాసేపు అలా గడిచింది.

"ఇక పోదాము" అతడు.

"ఎక్కడికి?"

"చెప్పు."

"మీరే చెప్పండి."

"బసకి పోదాం—స్నానంచేసి, బట్టలు మార్చుకొని, మార్కెటు చూదాం...ఆనక 'పిక్చరు'"

"మార్కెట్లో చూసేదేముంది?" నాకు ఏమీవద్దు."

"అసలు నిజమైన ఆనందం చూడడంలోనే వుందిలే. వింత వింత అందమైన వస్తువులతో రకరకాల షాపులు అటు చూస్తో పోతూ వుంటే సరదాగానే కాలం గడుస్తుంది." ఆమె అతడికళ్ళలోకి ఆరాధనగా చూసింది.

వెళ్ళిపోతున్న వారి వేపు ఆ పువ్వులు దీనంగా చూసేయి.

* * *

వారు మార్కెటు కని బయల్దేరేరు. కాని టాక్సీవల్ల ప్రయోజనం లేకపోయింది. కాస్త దూరం వెళ్ళగానే ఆమెకక్కడి షాపులు చూడాలని బుద్ధి పుట్టింది. అక్కడే బట్టల షాపులు, ఫాన్సీ గూడ్సు షాపులు చూసేరు. అతడామెను కావల్సినవి తీసుకోమని ప్రాధేయపడ్డాడు. కాని ఆమె వింటేనా? ఒక చిత్రమైన మానసిక స్థితిలో వుండగా మనిషికి ఏ కోరికలూ వుండవు. ఇప్పుడామె ఆస్థితిలోనే వున్నది.

ఆనక ఓ బొమ్మల దుకాణానికి వెళ్ళేరు. పట్టాలమీద పోయే రైళ్ళు, కార్లు తలలూపుతూ తిరిగే మనుషుల జంతువులబొమ్మలూ, ఇంకా చిత్రవిచిత్రమైనవీ చూసేరు.

"ఇవన్నీ కావాలా?"

"నాకెందుకూ?"

"కాలక్షేపానికి."

"మీ నోటుపుస్తకం, కలం ఇవ్వండి". అతడిచ్చేడు, ఎందుకోనన్న కుతూహలం అయినా లేకుండా. దానిమీద ఆమె ఏదో రాసి చూపింది. అతడు ఫకాలున నవ్వేడు. ఆమె మాత్రం ఊరుకోగలదా? వారి నవ్వులతో అక్కడవున్న నిర్జీవమైన ముఖాలన్నీ వికసించేయి. ఈ ఇబ్బంది కల్గించినందుకనా

ఏదైనా కొనాలన్నట్టు అతడు రాధాకృష్ణుల జంట దంతపు విగ్రహం తీసి 'ఇది నాకు' అన్నాడతడు. "ఏంచేస్తారు?" అన్నదామె. "సీతా! ఇది సాంకేతికం..." ఆమె చెవిలో గొణిగాడు. ఆమె అతడి కళ్లలోకి చూసి-బరువెక్కిన రెప్పలతో, దృష్టి నేలవైపు మరల్చుకుంది.

అక్కడికదయింది. పేవ్‌మెంట్ మీదికి వచ్చేసరికి ఓ బస్సు వారి ముందే ఆగింది. అందులో వెళ్ళివెళ్ళి పెద్దపెద్దషాపులు ఉన్న చోట దిగిపోయేరు. అది పెద్ద మార్కెట్టు.

ఓ బట్టల దుకాణానికి వెళ్ళేరు. ఇక్కడి అమ్మకపు కుర్రాడు అసాధ్యుడు. దయ అంటే ఎరగడు. లోనికివచ్చే 'కస్టమర్స్'ని ఊరికే పోనిచ్చే పద్ధతి ఇతడిదగ్గర లేదు. వారు రావడమే తడవు. వారి కేదేదో అడిగేసి, వారిముందు ఇంచుమించు మన దేశంలో తయారయే రకాల బట్టలన్నీ పరిచేడు. కొంతసేపు ఇవీఅవీ చూసేరు. అతడామెను ఏం కావాల్సినా తీసుకోమన్నాడు. ఆమె ఏమాత్రమూ చలించలేదు. పాపం అతడు ఇబ్బందిలో పడ్డాడు. ఇంతగడబిడా జరిగాక ఉత్త చేతుల్తో ఎలా వెళ్ళడమో అతడికి తెలిసింది కాదు. ఆమె వద్దంటున్నా వినక, రెండు 'బాజీ పీసెస్' తీసుకున్నాడు. ఎలా అయితేనేం బయటపడ్డారు.

బయట ఆమెకో దృశ్యం ఎదురైంది. చింపిరితల, మాసినచీర, జాలిగొలిపే చూపులతో ఒక మధ్యవయస్కురాలు. ఆమె నానుకుని ఒంటిపై సరైనబట్టలైనాలేని 12 ఏళ్ళ అమ్మాయి. వారు ఈమెను ఏమీ యాచించలేదు. ఆ కళ్లతో దీనంగాచూస్తూ నిల్చున్నారు. ఆమె మరో ఆలోచనలేకుండా టక్కుని తనచేతనున్న బట్టలు చింపిరితల దాని చేతుల్లో ఉంచేసింది. ఇష్టంలేకుండా మోసే బరువు తప్పించుకున్నట్టు నిట్టూర్చి, అతడివేపు కొంటెగా చూసింది. అతడు పకపకా నవ్వేడు. "అన్నా! పెంకితనం" అన్నట్టు కళ్ళు పెట్టిందామె. విలువైన బట్టలు పుచ్చుకుని ఆ చింపిరితలది ఏ చిక్కుల నెదుర్కొంటుందో అదైనా వారికి పట్టలేదు.

షాపులన్నీ తిరిగేసరికి సూర్యాస్తమయ సమయం అయింది.

"సీతా! మనకి పెళ్ళెప్పుడౌతుంది" జ్ఞాపకం చేసేడతడు.

'సరేపదండి-' అన్నదామె.

వారు కొన్నిగజాలదూరం నడిచి టాక్సీ కోసమని నిల్చున్నారు. పోయేకార్లని, వాటిలోని మనుష్యులని చూస్తూ ఆమె ఆలోచిస్తున్నది. ఇంతసేపూ ఏదో ఆమెకు తెలియకుండా ఆమెకళ్ళు ఆకర్షిస్తోంది. ఎన్నింటినో చూస్తూండడంవల్ల ఆమె కాళ



★ సరసము - విరసము ★

రింప ప్రయత్నించేదో ఆమెకు స్ఫురించ లేదు.

ఒక ఖాళీటాక్సీ తాపీగా ఎదురుగా వస్తోంది. అతడు ఆ ప్రయత్నంలో ఉండగా ఆమె అంది. "పదండి – ఆ షాపు కూడా చూసిపోదాం". వారిఎదురుగా కళ్ళు మిరుమిట్లుగొలిపే దీపాలతో ఉంది ఆ షాపు.

అదొక నగలదుకాణం. సువిశాలమైనది ఆ దీపాలకాంతిలో మెరిసిపోతూ అద్దాల బీరువాలవెనుక విలువైనఆభరణాలూ, వాటినీ, ఆకాంతినీ ప్రతిభింబింపజేస్తూ పెద్దనిలువుటద్దాలు.

రోడ్డుదాటి షాపుకి ఇద్దరూ వెళ్ళేరు. షాపులో ప్రస్తుతం ఓ పదిమంది ఉన్నారు కస్టమర్సు. అందులో కొందరు చూసిపోదామని వచ్చినవారు. ఇద్దరుయువతులు. వారి ముందు, కౌంటర్ మీద ఒకవరసనిఉన్నాయి చెవుల అలంకారాలు. ఆ వస్తువులని ఒక్కొక్కటే చూస్తూ ధరలనడుగుతున్న వారికి వినయంగా సమాధానమిస్తున్నాడొక యువకుడు. అతడికళ్ళతళుకులలో కాస్తంత వినోదంకూడా ఉట్టిపడుతోంది. ఓ ముసలామె, పూజ్యుడైన ఆమెభర్త ఓ పెద్దవెండి చెంబు, మరోపెద్ద వెండిపళ్ళెం తూకం వేయిస్తున్నారు. కొందరూరికే అద్దాలవెనుకనున్న వస్తువులని ఒకొక్కటే చూస్తూ కాలంగడుపుతున్నారు. వారికి వీరిద్దరూ తోడయ్యారు.

వీరు అడుగుపెడుతూనే యజమానిని ఆకర్షించేరు. యజమానినే కాదు. అక్కడున్న ఆ బాలగోపాలాన్నీ ఆకర్షించేరు. అందులో ఆశ్చర్యపడవల్సింది ఏమీ లేదు. అందుకువీరు ఇసుమంతయినా చలించలేదు. అందులోనూ ఏమీ ఆశ్చర్యపోవల్సింది లేదు. వీరు వారి లోకంలో లేరు. అదే దానికి జవాబు.

యజమాని,భృత్యబృందంలో ఒకడికి కళ్ళతోనే సంకేతాన్ని అందచేసేడు. ఆ భృత్యుడు వీరిని హృదయపూర్వకంగా ఆహ్వానించేడు, ప్రశ్నార్థకంగాచూస్తూ. ఆమెతన ఉద్దేశాన్ని రహస్యంగా ఉంచుకోలేదు.

"ఊరికేచూసి పోదామని వచ్చేం" అన్నదామె. దానికి ఆ యువకుడు (సేల్స్‌మన్) ఏమీ నిరాశచెందలేదు. వారు బీరువాలలోని వస్తువులని చూడడం ఆరంభించేరు. ఆ యువకుడు వారిని వెన్నంటే ఉన్నాడు. ఇంత జరిగాక అందరూ తమ తమ పనులలో నిమగ్నులయ్యారు.

చూస్తూ, చూస్తూ అతడు అది బావుంది, ఇది బావుంది అంటున్నాడు. ఆమె ఏమీ అనక చూస్తోంది.

"ఆ నీలపుపొడి ఉంగరం నీ వ్రేలికి ఎంతో…" అతడింకా వాక్యం పూర్తి చేయనేలేదు. ఆ యువకుడు జర్రున బీరువా అద్దం ఒక్క ఊపున ప్రక్కకు లాగి ఓ పాతికరకాల ఉంగరాలు ఉంచీసేడు, కౌంటర్ మీద. ఆమె అన్నీ చూసింది.

"తమకేదీ నచ్చలేదా?" సవినయంగా ప్రశ్నించాడు యువకుడు.

"ఆ నీలం పొడి డిటీసుకో సీతా…" అన్నాడతడు.

"నాకేవీవద్దు. చూదామనేగా మనం వచ్చింది" అన్నదామె ముక్తసరిగా.

యువకుడు కించిత్తయినా కించపడలేదు. నెమ్మదిగా అవన్నీ తిరిగి వాటి స్థానాల్లో వదేసి, బీరువామూసి వెంటబడ్డాడు.

వారు అన్నీ చూసేరు – చెవుల అలంకారాలు, రకరకాల గాజులూ, లాకెట్లు, హారాలు, అన్నీ – అతడన్నింటినీ మెచ్చుకున్నాడు. ఆ యువకుడు, ఇతడు మెచ్చుకున్న వాటికి మరి ఇన్ని కలిపి కౌంటర్ మీద పెట్టేడు. ఆమె వాటిని చూసింది. తిరిగి అవి బీరువాలలోకి వెళ్ళేయి. ఇప్పుడు యువకుడి ముఖంలో నిరాశ తాండవించింది. ఇటువంటి పరాజయం అతనెప్పుడూ పొందలేదు. ఉత్తినే చూసి పోదాం అని వచ్చి, అతని వర్ణనకి లొంగి క్రిందకి వచ్చి, ఊరికే పోయినవారు లేరు. షాపు యజమాని అలా వింతగా చూస్తూ ఉండిపోయేడు పాపం.

"ఇవి చూద్దమంటుంది – ఇక పోదామా" అన్నాడు ఆమె భర్త.

"పోదాం" శ్రుతి కలిపిందామె.

వారు షాపు యజమానిదగ్గర శెలవు పుచ్చుకున్నారు. పోబోతున్నారు. ఇంతలో వెనుకనుండి "ఆగండి!" అన్న కేక వినిపించింది. వారిద్దరూ ఉలికిపడి వెనుదిరిగి చూసేరు. ఆ యువకుడు దీనంగా వారివైపు చూస్తూ "ఇదికూడా చూసి వెళ్ళండి" అన్నాడు.

వారు తిరిగి వెనుకకు వెళ్లడం తప్పలేదు. ఒక అందమైన 8" × 6" × 1" పెట్టె కౌంటర్ మీదనుంచి, వారికోసం నిరీక్షిస్తున్నాడతడు. వారు కౌంటర్ దగ్గరకు వెళ్లగానే అది తెరిచి, వారి ముందు ప

(47-వ పేజీ చూడండి)

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

ఢిల్లీలో ఎండలు మండిపోతున్నాయి ధరల్లాగానే. ఎండలు ఒంటరిగా వచ్చే అలవాటు లేదుగనుక, నీటి ఎద్దడినికూడా వెంటబెట్టుకుని వచ్చాయి. వేసవి వెళ్ళగానే వరదలు, తరవాత బురదలు, నీళ్ళు చెడిపోవటం, వ్యాధులు ప్రబలటం, పోనుపోను మళ్ళీ ఉత్సవాలు, స్వాగతాలు...ఇదీ రాజధానిలో ఋతుచక్రభ్రమణక్రమం.

ప్రైవేటురంగంపై బ్రహ్మాస్త్రాలు

నీటి ఎద్దడి ఈ ఏడాది మరీ పెందరాళే వచ్చేసింది. మామూలుగా పార్లమెంటు సమావేశం ముగిసిన తర్వాత నీటి ఎద్దడి ఏర్పడటం పరిపాటి. దీన్నిగూర్చి లోక్‌సభలో ఒక విరామతీర్మానం ప్రతిపాదించాలని ప్రయత్నంకూడా జరిగింది. ఆరోగ్య శాఖామంత్రి పోనుకూ బెణుకూ లేకుండా, ఢిల్లీ కార్పొరేషన్ చిఫ్ ఇంజనీర్ నుంచి వచ్చిన ఒక లేఖ చదివి వినిపించారు: ఢిల్లీలో మే, జూన్ నెలల్లో నీటి ఎద్దడి రావటం గడిచిన ఏడెనిమిది ఏళ్ళుగా ఆనవాయితీగానే ఉంటోందని దానిసారాంశం.

ఈ సమాధానం అందరికీ నచ్చినట్లుంది. ఎందుకంటే ప్రతిపక్షసభ్యులు గాని, ఢిల్లీ పత్రికలుగాని దీనిమీద ఏమీ రభస చెయ్యలేదు.

ప్రైవేటు రంగంమీద పండిట్ నెహ్రూ ఈ మధ్య ఇంకో బాణం విసిరారు. "భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ పూర్తిగా, సర్వాంగ సౌష్ఠవంగా అభివృద్ధి కావడానికి, వ్యవస్థ స్వభావంలోనే కొన్ని బలహీనతలున్నా"యని చెబుతూ, "యీ దేశంలో మొట్టమొదటి ఉక్కు కర్మాగారం 50 ఏళ్ళకిందట స్థాపించబడినప్పటికీ, భారతదేశం తనకుతానుగా ఒక ఉక్కు కర్మాగారాన్ని తయారుచేసుకోలేకపోయింది. ఇది చాలా ఆశ్చర్యంగానూ హాస్యాస్పదంగానూవుంది" అని ఆయన అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశంలో అన్నారు.

దీనిమీద కొంచెం వ్యాఖ్యానం అవసరం. సింద్రీలో పదేళ్ళకిందట ఒక ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించారు. ఇది ప్రభుత్వరంగంలోని పరిశ్రమ. అయినా దేశానికి కావలసిన ఎరువుల తయారీ యంత్రాలను, పరికరాలను యీనాటికీ మనం దిగుమతి చేసుకుంటూనే ఉన్నాము. ఇది ఆశ్చర్యంగా లేదా? ఢిల్లీలో ఎనిమిదేళ్లనుంచీ ఏటేటా నీటిఎద్దడిరావటం ఇంకా ఆశ్చర్యంగా వుంది. శ్రీ నెహ్రూ అన్నట్లు, ఇది హాస్యాస్పదంగా కూడా వుంది. ఈపాటికి నీటిసప్లయికి సంబంధించిన యంత్రసామగ్రిని దిగుమతి చేసుకోవటం మానేసి దేశంలోనే తయారుచేసుకుంటూ వుండాల్సింది. పెట్టుబడిదారీ వ్యవస్థను సమర్థించటానికి, భారతీయ ఉక్కు పారిశ్రామికులను సమర్థించటానికి కాదు నేనిలా అంటున్నది. యంత్ర నిర్మాణ పరిశ్రమను స్థాపించటానికి ఈ దేశంలో మొదటి ప్రయత్నం 1956 లోనే జరిగిందన్నమాట ఎవరూ కాదనలేరు. ఈ పరిశ్రమ విషయమై సలహాలు ఇవ్వటానికి సర్ ఎరిక్ కోట్స్ బృందాన్ని, రష్యన్ నిపుణుల సంఘాన్ని ఆరోజే ఆహ్వానించారు. ఈ ప్రాజెక్టునంతటినీ మూడు భాగాలుగా విభజించారు. భారీ యంత్రాల నిర్మాణ పథకాన్ని రష్యన్లకు, ఫోర్జ్, ఫౌండ్రీ పథకాన్ని జెకోస్లావాకియన్లకు అప్పగించారు. మిగతా రెండు పథకాలను గూర్చి నివేదికలను తయారుచేసే పని రెండు బ్రిటిష్ కంపెనీలకు అప్పగించారు. ఇదంతా చూస్తే భారత ప్రభుత్వం మాత్రం మహా పొడిచేసిందేమున్నది, బ్రహ్మాండమైన శక్తి సంపదలున్నప్పటికీ ఈ ప్రాజెక్టులకై ఇతర దేశాల ఆర్థిక సహాయంమీద, సాంకేతిక సహాయంమీద ఆధారపడటంలేదా? అనిపిస్తున్నది.

ఇది నాణానికి ఒక ప్రక్క. ఇంకో ప్రక్క తిప్పిచూస్తే ఇనుము, ఉక్కు ధరలు కన్పిస్తాయి. ఇనుము, వుక్కు ధరలు ఇతర దేశాల్లో కంటే భారతదేశంలో ఎప్పుడూ తక్కువే. భారతీయ పారిశ్రామికులను కూడా ఇతరదేశాల్లోని ధరలకు ఇనుము ఉక్కు అమ్మనిస్తే, ఋణంచేసి ఉక్కుపరిశ్రమను అభివృద్ధి చేసుకోవలసిన గతే పట్టేది కాదు. అయితే ఇది యుద్ధ పరిస్థితివల్ల పట్టిన అవస్థ. మొదటి, రెండవ ప్రపంచయుద్ధాల మధ్యకాలంలో భారతీయ ఉక్కు పరిశ్రమ చాలా దురవస్థలో పడినందువల్ల దానికి రక్షణ ఇవ్వవలసి వచ్చింది.

కనుక తేలేదేమిటంటే ప్రైవేటు రంగాన్ని విమర్శించదలుచుకున్న పండిట్ నెహ్రూ సరైన వుదాహరణ ఎన్నుకోలేదనిపిస్తుంది. లేకపోతే ఆయనకు వివరాలు రాసిపెట్టిన వారు తప్పుగానైనా రాసిపెట్టి వుండాలి. ఆయనకు వివరాలు రాసిపెట్టటం అవసరం, ఎందుకంటే ఆయనకి ఆర్థిక విషయాలు అట్టే తెలియవు. ఏకనామిక్స్‌కంటె ఆయనకి సైన్సు ఎక్కువ వచ్చు.

ప్రభుత్వ రంగంలో కల్లా బాగా దెబ్బతిన్నది హిందుస్థాన్ గృహనిర్మాణ కర్మాగారం. పండిట్ నెహ్రూ చేసిన తొలి సాహసం ఇది. ఈ కర్మాగారపు 8 వార్షిక నివేదికను సమీక్షిస్తూ భారత ప్రభుత్వం ఈ క్రింది విషయాలు వెల్లడించింది.

"హిందూస్థాన్ గృహనిర్మాణ కర్మాగా

హాస్ని హెవర్స్ బసాకొలెంక్, బాలెన్‌బర్గ్ (ఇండో స్వీడిష్) కంపెనీ భాగస్వామ్యంతో స్థాపించి 1953 ఏప్రిల్ 1 నుంచి 1955 ఆగస్టు 15 వరకూ నడిపారు ఆ కాలంలో కర్మాగారానికి రూ. 14,70,876 37 నష్టం వచ్చింది. ఇందులో ప్రభుత్వానికి వచ్చిన నష్టం రూ. 5 లక్షలు. మిగతా నష్టాన్ని ఇండోస్వీడిష్ కంపెనీ భరించింది ఈ కంపెనీతో ఒడంబడిక అంతం కాగానే, హిందూస్థాన్ గృహనిర్మాణ కర్మాగారాన్ని 1955 ఆగస్టు 16 నుంచీ ప్రభుత్వం స్వాధీనపరుచుకున్నది. కర్మాగారం భవితవ్యంగూర్చి సలహాలిచ్చేందుకుగాను 1955 అక్టోబరులో ఒక నిపుణుల సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. ఈ సంఘం సలహాలు 1957 ఏప్రిలులో ఆమోదించబడినవి. కంపెనీ పెట్టుబడి ఏర్పాట్లనుగూర్చిన సలహా అమలుచేయటం త్వరలో పూర్తవుతుంది. మిగతా సలహాలన్నీ ఇదివరకే అమలు చేయబడినవి.

1955 ఆగస్టు 16 న కంపెనీ ప్రభుత్వ స్వాధీనంలోకి పూర్తిగా వచ్చేసినప్పటి నుంచి నష్టాలు రాకపోవటమే కాక, లాభాలుకూడా వస్తున్నాయి 31-7-56 తో అంతమైన మొదటి సంవత్సరంలో ప్రభుత్వ యాజమాన్యాన ఈ కంపెనీకి రూ 6813 81 లాభం వచ్చింది 31 7 57 తో అంతమైన సంవత్సరంలో రూ 38,971 57 లాభమూ, 31 7 58 తో అంతమైన ఏడాదిలో రూ. 58,860 లాభమూ వచ్చింది. మొత్తం రూ 1,03,645 లాభం వచ్చింది."

ఈ సమీక్ష అసలు యథార్థాన్ని స్పృశించకుండా వదిలేసింది. 1955 ఆగస్టు 16 నుంచీ ఈ కంపెనీ పూర్తిగా ప్రభుత్వయాజమాన్యంలోకి వచ్చిందని ఈ సమీక్షలో ఉన్నది.

అయితే 1953 ఏప్రిల్ 1 తేదీకి ముందు అది ఎవరి యాజమాన్యంలో ఉన్నది? ప్రభుత్వ యాజమాన్యంలో కాదా? "అధిక సంఖ్యలో, త్వరగా, చవకగా గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవా"లని 1948 మేలో కదా నిర్ణయించింది!


ఆ తరవాత పెట్టుబడిని గూర్చి నిపుణుల సంఘం చేసిన సిఫార్సులను గూర్చి ప్రస్తావిస్తూ, ఈ పరిశ్రమకు ఎంత పెట్టుబడి అయిందో ప్రభుత్వం తన సమీక్షలో వెల్లడించకుండా తప్పించుకున్నది. 1948 సెప్టెంబరు దాకా ఈ కర్మాగారంమీద నిజంగా ఖర్చుపెట్టింది రూ 68 లక్షలు. 1958 జూలై 31 నాటికి కంపెనీకి ఉన్న నిరాసుల విలువ రూ 2,20,322 ప్రీఫాబ్రికేటెడ్ గృహాలు తయారుచేసేందుకే ఈ కంపెనీ స్థాపించారు. నిజానికి ఇక్కడ తయారుచేస్తున్నది ఎలక్ట్రిక్ స్తంభాలు ఇదీ గృహనిర్మాణ కర్మాగారం వ్యవహారం

ఇంకో వ్యవహారం చూద్దాం ప్రభుత్వ రంగంలోని రెండు నూనెశుద్ధి కర్మాగారాలను నిర్వహించేందుకు ఇటీవల 'రిఫైనరీస్ ఇండియా' నెలకొల్పారు. దీని డైరెక్టర్ల సంఘానికి శ్రీ ఫిరోజ్ గాంధీ అధ్యక్షుడు.

నూనెశుద్ధి కర్మాగారాన్ని, లేక కర్మాగారాల్ని ఎక్కడ నెలకొల్పాలో నిర్ణయించేందుకు నిపుణుల సంఘాల్ని కనీసం మూడింటినైనా భారత ప్రభుత్వం నియమించటం జరిగింది. మొదటిసంఘం కలకత్తాలో స్థాపించాలని సిఫార్సు చేసింది. ఈ సంఘం నివేదికను ప్రభుత్వం తిరస్కరించింది రెండవసంఘం ఒక కర్మాగారం చాలదనీ రెండు కర్మాగారాల్ని స్థాపించాలనీ నిర్ణయించింది; ఈ సంఘం నివేదికనుగూడ ప్రభుత్వం తిరస్కరించింది మూడవసంఘం అస్సాంలో గౌహతికాక మరే ప్రదేశంలోనైనా కర్మాగారం కట్టవచ్చునని సిఫార్సు చేసింది. కాని ప్రభుత్వం గౌహతిలోనే స్థాపించాలని నిర్ణయించింది. ఈ మూడు సంఘాలకూ ప్రజలు పన్నులరూపేణా చెల్లించిన డబ్బు బోలెడు ఖర్చయింది ఇది అట్టే "పట్టించుకోనక్కర్లేదు" డబ్బే కాదు అనవసరంగా కాలం వృథా అయింది పాకిస్తాన్‌లో గ్యాస్‌నూ, అస్సాంలో పెట్రోలునూ ఒకేసారి కనిపెట్టారు. ఇప్పుడు కరాచీలో గ్యాస్ వాడుతున్నారు. కాని అస్సాంలో పెట్రోలు మాత్రం ఇంకా గనుల్లోనే సురక్షితంగా ఉన్నది

పండిట్ నెహ్రూ ప్రణాళికలను గూర్చి కూడా ప్రస్తావించారు నిజమే. ప్రభుత్వం ప్రణాళికలు తయారుచేస్తున్నమాట నిజమే. మ్యూజియములు, ఆర్ట్ గ్యాలరీలు సంగీతశాలలు కట్టాలని ఒకవంక ప్రణాళికలు తయారవుతున్నాయి, మరోవంక నీటి ఎద్దడి ప్రణాళికలు తయారవుతున్నాయి ఢిల్లీకి కనీసం 8 గంటలసేపైనా నీరు సప్లయి అవుతోంది. రాజస్థాన్‌లో వేసవి వచ్చిందంటే కుండెడు నీళ్ళు రూపాయికిగాని దొరకవు పరిస్థితి ఇలా ఉండగా, ప్రభుత్వంలో ఉన్న పార్టీకి తప్పిస్తే ఇంకేపార్టీకి ప్లానింగ్ అంటే ఏమిటో తెలియదని ఎబ్బావాయించుకుంటున్నారు

ప్రజలు కష్టపడిపనిచెయ్యాలని శ్రీ నెహ్రూ ఎప్పుడూ ఉద్ఘాటిస్తూవుంటారు కాని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ దేశంలో కష్టపడి పనిచెయ్యటమనేది శుష్కనినాదం మాత్రమే అయింది క్రమశిక్షణనుగూర్చి కూడా శ్రీ నెహ్రూ చాలరోజులుగా ఉద్ఘాటిస్తున్నారు అయినా స్వతంత్ర భారతదేశమంత క్రమశిక్షణారహితదేశం ఇంకోటి లేదు ఊరికే ప్రజలకు ఉపన్యాసాలివ్వటంవల్లా, అది చేయాలి, ఇది చేయాలి అని చెప్పటంవల్ల జరిగిన పని చిన్నమెత్తులేదు. ఈ సంగతి ప్లానింగ్ సంఘంవారి నివేదికలు చూస్తే స్పష్టమవుతూనే ఉంది. ★



పార్టీ పనికే కాలమంతా వినియోగించటానికి వీలుగా చైనా అధ్యక్షపదవిని త్యజించిన మావోసేటుంగ్, కొత్తగా అధ్యక్షపదవికి ఎన్నికోబడిన సిద్ధాంతవేత్త లియుషావ్ చీ.

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

[గత వారం తరువాయి]

సాంధ్యవందనం చేసి, తెల్లని ధోవతి, లాల్చీ తొడుక్కుని కర్రచేత్తో ఊపుకుంటూ చిట్టెమ్మ ఇంటికి వెళ్ళారు బ్రహ్మయ్య గారు.

'రా...తాతయ్యా!' శారద బ్రహ్మయ్య గారిని ఆహ్వానించి ఉయ్యాలమీద కూర్చోపెట్టింది.

'మా ఇంటికి యీ మధ్య రావడం మానేశావేమే?' బ్రహ్మయ్యగారు శారదను దగ్గరకు తీసుకుని తల నిమిరారు.

'పరీక్షలు కదూ...చదువుకోవలసి వచ్చి తీరిక లేక...'

సమాధానం బ్రహ్మయ్యగారికి సంతృప్తి ఇచ్చింది. అయినా ఎదిగిన పిల్ల అస్తమానం వీధుల్లో తిరగడం భావ్యం కాదనుకున్న బ్రహ్మయ్యగారు శారద యీ సంగతి గూడ గుర్తించిన తెలివైన పిల్ల అనుకున్నాడు.

'వదినా!...ఒక ముఖ్య విషయం మాట్లాడాలని వచ్చాను...యీ వేసంగిలో శివరాం పెళ్ళి చేసెయ్యా లనుకుంటున్నా... నేను, నువ్వు ఎంతకాలం బ్రతుకుతాం...శారద 'ఊ' అంటే మర్నాడే లగ్నం నిశ్చయిస్తాను!'

శారద త్రుళ్ళిపడింది. చికాకుగా ముఖం ప్రక్కకు త్రిప్పుకుంది. శివరాం మీద ఎక్కువ విహ్వభావం లేకపోయినా, మాధవ రావుమీద ఎక్కువ పెంచుకున్న శారదకు యీ మాటలు ములుకుల్లా చెవుల్లో గుచ్చుకున్నాయి.

'శారద యిష్టం...నా సలహా ఏముంది?' చిట్టెమ్మ ముభావంగా ఒక నవ్వు నవ్వింది. శివరాం అంటే చిట్టెమ్మకు చాలా అభిమానం, తెలివైనవాడూ, బుద్ధిమంతుడూ అని.

తండ్రి చనిపోయి నప్పటినుంచి తాతగారి యింట్లోవుంటూ శ్రద్ధాభక్తులతో, వినయ విధేయతలతో మెలిగే శివరాం, శారదకు ఈడుజోడైన భర్తఅని చిట్టెమ్మ ఏనాడో తీర్మానించుకుంది.

'ఏమంటావు...శారదా!' బోసినవ్వు నవ్వుతూ బ్రహ్మయ్యగారు ఒక్క పట్టున ముక్కుపొడుం నాసికారంధ్రాల్లోకి దట్టించి ఆనందంగా ఆఘ్రాణించారు.

'ఇప్పుడు...పెళ్ళికి...తొందరేమొచ్చింది...నసిగింది శారద.'

'ఈడువచ్చినపిల్ల యింట్లో వున్న ఏముంటుంది...సరేలే నీ పెళ్ళికి లగ్నం పెడతాగా!'

అంటూ బోయిగా నవ్వుతూ శారదకు యీ పెళ్ళి యిష్టమే అన్న భావనతో బ్రహ్మయ్యగారు భావికార్యక్రమం గురించి ఆలోచిస్తూ గబగబ వెళ్ళిపోయారు.

'అమ్మమ్మా-' శారద పిల్చింది బ్రహ్మయ్య గారు వెళ్ళిపోయాక.

'ఏంటి?'

'...నాకు...యీ పెళ్ళి...వద్దు...'

'శివరాం బుద్ధిమంతుడు...మంచివాడు!'

'అది నాకు తెల్సు...కానినే పెళ్ళిచేసుకోను.'

చిట్టెమ్మ ఒక్కనిమిషం ఆలోచనలో పడింది. బ్రతికివున్న ఒక్క మనుమరాలిని గారాబంగా పెంచి ఆమె కోర్కెలు తీర్చి ఆమెకు ఆనందం చేకూర్చాలనే అభిలాషతో వున్న ఆ ముసలావిడకు శారద మనస్సు నొప్పించటం యిష్టం లేకపోయింది.

'నువ్వు కాదంటే...ఎవరేం చెయ్యగలరు?'...అయినా ఒకసారి ఆలోచించమ్మా!'

చిట్టెమ్మ నచ్చచెప్పి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

శారద తీవ్రంగా ఆలోచించ సాగింది. మాధవరావును కలుసుకుని తన భావిజీవితం గురించి నిర్ణయించాలని నిశ్చయించుకుంది.

బ్రహ్మయ్యగారు మర్నాడు పెళ్ళికి ముహూర్తం నిశ్చయించుకుని చిట్టెమ్మదగ్గరికి వచ్చారు. చిట్టెమ్మ మనుమరాలిని మరోసారి యీ సంగతి అడిగి చూడమని బ్రహ్మయ్యగారికి సలహా యిచ్చింది.

'మీ యిష్టం' అని ఊరుకుంది శారద, మనస్సులో నివిషయం పైకిచెప్పడం యిష్టంలేక.

నాకు తెలుసు......మనకు తెలియకుండా ఏనాడో వాళ్ళిద్దరు పెళ్ళిచేసుకున్నారే!' పకపకనవ్వారు బ్రహ్మయ్యగారు.

ఈ పరిస్థితి పరికించిన శివరాం ఆశతో ఒక్కసారి ఆనందించాడు. బహుశా శారద తనమనస్సు మార్చుకొని మునుపటి స్నేహం అందించగలదని మురిసిపోయాడు.

నాలుగురోజులు యింకా పెండ్లి ముహూర్త ముండనగా, శారద పారిపోయింది. చిట్టెమ్మ లబోదిబోమని తలమొత్తుకుంది. బ్రహ్మయ్య గారు కొయ్యబొమ్మలా ఆశ్చర్యపోయారు. శారద ప్రవర్తన ఎరుగున్న సుభద్రమ్మకు యీ వార్త ఆశ్చర్యంకలిగించలేదుగాని వంశ ప్రతిష్ఠ గంగలో కలుపుతూ లేచిపోయిందే మని బాధపడింది. శివరాంగుండెలు బ్రద్దలైనంత విలపించాడు. పిచ్చివాడిలా ఒంటరిగా బాధపడ్డాడు. 'ఆడదాని హృదయం అర్థం కాని వస్తువు' అని నిర్ణయించుకున్నాడు. భగ్నమైన ప్రేమబ్రతుకులో వేసిన బడబానలం తన్ను పూర్తిగా భస్మంచేసి గొంతురాళ్ళు యిచ్చేలా అగుపించింది. బ్రతుకులో విరక్తి, స్త్రీమీద విహ్వభావం, శివరాం మనస్సులో ఉదయించి ప్రవేశ్య నాటుకున్నాయి. నాల్గు గోడలమధ్యలో, రెండుకళ్ళకు ఎదురుగా కనిపించే వ్యక్తులపై పెంచుకున్న మమకారపు మంచుతెరలు ఒక్కసారిగా విడిపోయాయి. అనంతమైన ప్రకృతి, విశాలమైన ప్రపంచం ఎదురుగా శివరాంకళ్ళకు కనిపించాయి. ఒక స్త్రీవల్లకల్గిన అవమానం, పరాభవం, తిరస్కృతిప్రేమయిచ్చే దుర్భరమైన బాధనుంచి తప్పుకుని జీవితం సక్రమంగా గడపాలంటే, విశాలమైన ప్రపంచంలో ప్రవేశించి, జీవితవిధానమే మార్చుకోవాలనిపించింది శివరాంకు.

"ఆ నిశ్చయం పరిణామమే నేటి వర్తన!" రైలువేగంలో వేగంగా కంటిముందు తిరిగింది గతచరిత్ర. రైలు పెట్టెలో ని ఆ అమ్మాయి స్వరూపం గత స్మృతులను

ఆంధ్రరాజధాని కథాకేంద్రంగా కలిగిన సీరియల్.

కలికింది. శివరాం బాధగా నిట్టూర్చాడు.

తల నెరిసిన తాతగారు కుర్చీలో కూర్చుని పెట్టెలో మూలగా ఆలోచనలతో పెట్టె ఉపరిభాగం తదేక ధ్యానంతో చూస్తున్నారు. ఆ తాతను చూస్తుంటే బ్రహ్మయ్య గారు కళ్ళముందు కనిపించారు శివరాంకు. వడిలిపోయి ముడతలు పడినశరీరం; .. అజాను బాహుడు; నెరిసిన పెంట్రుకలతో జ్ఞాన వృద్ధులా గంభీరంగా కనిపించే మనిషి... బ్రహ్మయ్యగారికి కూడా కోపం తెప్పించాడు శివరాం. ఆయన కోరిక కాదని యిల్లు విడిచి వచ్చేయడమే బ్రహ్మయ్యగారి కోపానికి కారణం.

బి. ఏ పూర్తయ్యాక రెండు సంవత్సరాలు చిన్న చిన్న ఉద్యోగాలుచేసి, సంతృప్తిలేక, తాడూ బొంగరం లేని యీ జీవితాన్ని ఒక ప్రణాళికపై నడిపించాలని ఆశించి, అనంతమైన జగతిలోకి దూసుకుపోయి క్రొత్త విలువల బ్రతుకు బ్రతకాలని ఉబలాట పడ్డాడు శివరాం. ప్రేమించిన స్త్రీ లేచిపోవడం మనస్సులో రగిన విషాదం, విరక్తి, ఆపరిసరాలు పూర్తిగా మరిచిపోయేలా మరోచోటికి ఎక్కడికో వెళ్ళిపొమ్మని ప్రేరేపించాయి. పరిమిత ప్రదేశంలో ఉండే పరిమిత అభ్యున్నతి అవకాశాలలో, ప్రతినిమిషం స్థానిక బలిమితో పోటీపడే జనంమధ్యలో నిజమైనఅభ్యున్నతి పొందే పరిస్థితులు చాలా తక్కువ అని గ్రహించుకున్నాడు—శివరాం. తల్లి, చెల్లెలు తాతగారి ప్రాపకంలో ఉండడం, సంసార బాధ్యతలు దిద్దుకునే అన్నగారొకరు తనకన్న పెద్దగా మసలుతూండడం, శివరాంకు ఎక్కువ ఆస్కారం చూపించాయి, తన కోర్కె నెరవేర్చుకోడానికి.

ఒకరోజు ఉదయం స్నానంచేసి, బట్టలు తొడుక్కుని, నిర్మలమైన మనస్సుతో, తీవ్రమైన నిశ్చయంతో కుర్చీలో కూర్చున్నాడు శివరాం, స్నానం చేస్తున్న తాతగారికై నిరీక్షిస్తూ. బ్రహ్మయ్యగారు కాలకృత్యాలు నిర్వర్తించుకుని ఒక పట్టు కుక్కపాడుం పీలుస్తూ మనమడి ప్రక్కనే కుర్చీలో ఒరిగారు. సుభద్రమ్మ కాఫీ తెచ్చి యిచ్చింది యిద్దరికీ.

'తాతయ్యా!...పొగాకు కంపెనీలో వుద్యోగానికి రాజీనామా యిచ్చాను...ఈ వేళ సాయంత్రం మెయిలులో హైద్రాబాదు వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నాను.!'

తాను చెప్పదలుచుకున్నది క్లుప్తంగా తేల్చి మౌనంగా కూర్చున్నాడు శివరాం.

కొరసిన కనుబొమలు చిట్లించారు బ్రహ్మయ్యగారు. ఆశ్చర్యం, కోపం, జాలి ఒక్కుమ్మడి ఆయనలో నృత్యంచేశాయి.

'ఏమిటి అంటున్నావు?'

శివరాం మాట్లాడలేదు. తన ప్రశ్నకు సమాధానం తనే వెతుక్కొని, తెలుసుకుని సుభద్రమ్మవైపు ఒక్కసారి చూశారు బ్రహ్మయ్యగారు చురుకుగా. 'ఉద్యోగం ఎందుకు వదిలేశావురా!' సుభద్రమ్మ దీర్ఘం తీసింది.

'యీ ప్రాంతాల్లో నేను యింక వుండలేను. ఒక్కణ్ణీ ఎక్కడికో పోవాలని వుంది!

'ఆ కోరికలు మాకు లేకనే యింతకాలం పట్టుకు వేళ్ళాడేము కదూ!' బ్రహ్మయ్యగారు గర్జించారు.

కొడుకు మనస్తత్వం అర్థం చేసుకున్న సుభద్రమ్మ నీరసంగా నిలబడిపోయింది. మొదటికొడుకు వెంకటేశ్వర్లు భార్య చెప్పు చేతల్లో కీలుబొమ్మ అయిపోయాడు.

రెండవ కొడుకు దూరదేశాలకు పోతానంటున్నాడు. బ్రతుకులో పుత్ర సందర్శనం, పుత్రప్రేమ యింక తనకు లేవేమో అని నిరాశతో మనస్సులో క్షోభపడింది సుభద్రమ్మ.

'ఉన్న ఊళ్ళో వంద రూపాయలు ఉద్యోగం దొరికింది. మనకున్న పొలాల వ్యవసాయం చూసుకుంటే, జీవితం సుఖంగా వెళ్ళిపోతుంది. ఇది తెలిసి కూడా దూరదేశాలకు పోయి ఏం బావుకుందామని నీ ఉద్దేశ్యం!' అనునయంగా, ఆగ్రహం తగ్గించి మాట్లాడారు బ్రహ్మయ్యగారు.

ఎంతదూరం వెళ్ళినా, ఏ సంపాదించినా ఉన్న ఊళ్ళో, సాటిమనుష్యులతో బ్రతుకుతున్న రీతిగా ఉండదని బ్రహ్మయ్యగారి నమ్మిక. అత్యంత అభిమానంతో చిన్నప్పటి నుంచి పెంచి పెద్ద చేసిన శివరాం ఒక్కసారి యీ ముసలితనంలో తన్ను వదిలి వెళ్ళిపోతున్నాడనగానే బ్రహ్మయ్యగారికి హృదయము బాధలో కలగిపోయింది.

తాను అభిమానంగా చూచుకునే వాళ్ళంతా యీ ఆఖరి ఘడియల్లో తనకళ్ళ ముందు కనిపిస్తూ ఉండాలని బ్రహ్మయ్యగారి కోరిక. ప్రాణం వదిలేముందు తనమనుమలని, ఆ పుత్రుల్ని అందర్నీ పిలిచి, వారిముఖ్య నిశ్చింతగా, నిర్మలమైన అనురాగ ఆనందాలతో, కళ్ళుమూయాలనే కల ఎన్నాళ్ళనుంచో బ్రహ్మయ్యగారిలో మెదులుతూ వుంది. శివరాం వెళ్ళిపోతాననడంతో బ్రహ్మయ్యగారు దెబ్బతిన్న ఆవేదనతో లోలోపల కుమిలిపోయారు.

'నేను వెళ్ళిపోవాలి...వెళ్ళక తప్పదు!' శివరాం గంభీరంగా, బాధగా నిట్టూర్చాడు. మనుమడి మనస్సు శారదవల్ల బాగా ఛిద్రమై పోయిందని బ్రహ్మయ్యగారికి తెలిసినా శివరాం ప్రయాణానికి అదే ముఖ్యకారణ



"ఏం లాయరువయ్యా—నిజంగా నేనాదొంగతనం చెయ్యక పోయినాకూడా నన్ను విడిపించలేక పోయుందువ్"


మని మాత్రం ఆయన గ్రహించలేకపోయారు.

'వెడతా...వెడతానంటున్నావు. ఎక్కడికి వెడతావు! ఏం చేస్తావు?' పళ్ళు కొరికి రుద్రుడులామండి పడ్డాడు బ్రహ్మయ్యగారు.

క్రొత్త ప్రదేశంలోకి...వివిధ మనస్తత్వాలు కలవిచిత్ర దేశాల్లోకి...అభ్యున్నతికి అవకాశాలు కనిపించే విశాల ప్రదేశంలోకి నాకు ఒక క్రొత్తజీవితం కావాలి... ఇక్కడ ఉండలేను!" నిశ్చలమైన కళ్ళతో తన నిర్ణయం నిక్కచ్చిగా చెప్పాడు. శివరాం తాతగారంటే మునుపుచూపే భయం అతనిలో ఎక్కడా పొడచూపలేదు. బ్రహ్మయ్యగారు మనుమడి దృష్టిమాసి ఆశ్చర్యపోయారు. మనుమడు మారిపోయాడని ఖేదపడ్డారు.

నామాటవినరా!...యిక్కడ నీకు ఏం లోటు చేశాను...మనకున్న పొలాలు, ధనం చాలదా బ్రహ్మయ్యగారు శివరాం భుజం మీద ఆప్యాయతతో తట్టారు.

'కాదు తాతయ్యా!..కూపస్థమండూకంలా బ్రతుకగల రోజులు అంతరించాయి. బ్రతికిన కొద్ది దినాలు చైతన్యంతో బ్రతకాలి. చైతన్యం జీవితంలో కలగాలంటే ప్రపంచం లోతుపాతులు పరిశోధించాలి. ఉద్యోగాన్వేషణ నాకు ప్రధానం కాదు యిప్పుడు. నా జీవితం మారాలి ... క్రొత్త జీవితం కావాలి ... ఆ క్రొత్త జీవితం అన్వేషణకే


చక్కని దుస్తులు ధరించే వనిత-నమితా సిన్హా అనుభవం



నేను ఇక్కడనుంచి వెళ్ళిపోతా!' బాధగా చేతుల్లో తల యిముడ్చుకుని కుర్చీలో క్రుంగాడు శివరాం.

'అయితే... ఈ ముసలితనంలో... నన్ను విడిచి వెళ్ళిపోతావా శివరాం!'

రెండూ వేడికన్నీటి చుక్కలు గంభీరంగా నిలుచున్నాయి బ్రహ్మయ్యగారి ముడతల కన్నుల్లో.

'తాతయ్యా!' లేచి బ్రహ్మయ్యగారి దగ్గరికి వచ్చాడు శివరాం. "తాతయ్యా!" ...నీ అభిమానం, అనురాగం నా జీవితంలో మర్చిపోలేను'...కాని మీరు నాకు నిజంగా ఆనందం యివ్వాలంటే, నన్ను యిక్కడి నుంచి దూరంగా పంపెయ్యాలి ... ప్రతి నిమిషం గతం జ్ఞప్తికి తెచ్చే యీ పాత వాతావరణంలోనే బ్రతుకలేను!'

బ్రహ్మయ్యగారు, మౌనంగా ఆవేదనతో తలదించుకున్నారు. సుభద్రమ్మ మాట రాక బొమ్మలా నిలుచుండిపోయింది. 'నేను సాయంత్రము వెళ్ళిపోతా తాతయ్యా హైద్రాబాదుకు!' శివరాం ఉబికివచ్చే దుఃఖంతో, కిటికీలోంచి వీధిలోకి చూశాడు.

'నీ యిష్టం!' బ్రహ్మయ్యగారు మెల్లిగా లేచి మరో గదిలోకి వెళ్ళిపోయారు. కాఫీ చల్లారిపోయి, కప్పులనిండా అలాగే వుంది. శివరాం ఊళ్ళోకి నడిచిపోయాడు. చల్లారిపోయిన కాఫీ కప్పులు లోపలికి చేరవేసింది సుభద్రమ్మ కాళ్ళీడ్చుకుంటూ.

సాయంత్రం బ్రహ్మయ్యగారి యింటి ముందు జట్కా నిలుచుంది. పాత ట్రంకు పెట్టె, ఒక బెడ్డింగు అందులో పెట్టాడు జట్కావాడు. బ్రహ్మయ్యగారు జట్కా ఎక్కారు. ప్రేమ పొంగి పొరలగా, కన్నీరు తుడుచుకుంటూ బేలగా నిలుచుండి పోయింది సుభద్రమ్మ గుమ్మంలో. లక్ష్మి శివరాంవైపు దిగాలుగా చూసింది.

'వెళ్ళివస్తానమ్మా!' శివరాం తల వంచుకునే అంటూ జట్కా ఎక్కాడు. జట్కా టకటకమంటూ రైలుస్టేషనుకు నడిచింది. బ్రహ్మయ్యగారు జట్కాలో ఏమీ మాట్లాడలేదు.

రైలువచ్చింది. శివరాం రైలుఎక్కాడు. సందడిగా తొందరగా ప్లాటుఫారముమీద పరుగెడుతున్న జనం మధ్యలో ఊపుకు, రాపిడికి తట్టుకుంటూ, నిశ్చలంగా, తదేక దృష్టితో కదిలిపోతున్న రైలులో కంటి చూపుకు దూరమైపోతున్న శివరాంవైపు చూస్తూ చేతికర్ర నేలమీదమోపి, నిలుచుని, అలాగే బ్రహ్మయ్యగారు ఉండిపోయారు. రైలు వెళ్ళిపోయాకకూడా కాసేపు అక్కడే నిలబడిపోయారు.

'ఈ వందరూపాయలు దగ్గర ఉంచు శివరాం! డబ్బు కావలిస్తే నాకు రాస్తూండు. తరుచు నీ క్షేమం తెలియ చేస్తూండు... నే బ్రతికివుండగా నువ్వెక్కడున్నా లోటు కలగకుండా చూస్తా!' ముసలి బ్రహ్మయ్యగారు కన్నీరు గ్రుక్కుకుంటూ ఆ వేదనతో సతమతమౌతూ డబ్బు అందిచ్చారు శివరాంకు. శివరాం డబ్బు తీసుకోలేదు.

'ఇతరులడబ్బు ఖర్చు చెయ్యడానికి కాదు నేను దూరప్రాంతాలకు పోయేది. స్వతంత్ర జీవనంతో యితరులకు ఆధారంగా నిలబడాలని నా ఉద్దేశ్యం. నా దగ్గరున్న డబ్బు నాకు చాలు....'

శివరాం మనస్తత్వం ఎరుగున్న బ్రహ్మయ్యగారు మనుమడు డబ్బుకూడా తీసుకోలేదని బాధపడినా, ఏ మనలేకపోయారు.

కనుమాపులో దూరంగా మాయమైపోతున్న తాతగారిని అభిమానంగా చూసి జేబులో చెయ్యి పెట్టాడు శివరాం. ఏభయ్ రూపాయలున్నాయి. జీవితం స్థిరపడేదాకా యీసొమ్మే ఆదుకోవాలి. ప్రయాణంలో ఒకరోజు జరిగింది. క్రొత్త బ్రతుకులో ప్రథమంగా క్రొత్తఉదయం కనిపించింది. రైలు వేగంలో వీచే నిర్మల ఉదయపవనంలో హాయిగా స్వేచ్ఛగా, బరువుతగ్గి తేలికైన మనస్సులో, మౌనంగా నవ్వుకున్నాడు శివరాం తనలో.

[ఇంకా వుంది]


బంగారం సింగారం
బొమ్మల కథ
నలుగురూ ఓడ దిగి ద్వీపం ప్రవేశించారు
ఇప్పుడు ఎటెళ్లాలి చెప్మా!
ఈపాటికి హోటళ్ళు వుంటే కమ్మటి ఉప్మా వేడి పెసరట్టు..
అబ్బో- నామాట వింటావా- నువ్వా- నే నొస్తాలుం ఇక్కడ దిగడి పోయి నన్ను కనక వదిలేస్తే..
వదిలేస్తే మీరు డబ్బంతా తెవ్వుకు...
చిటికలో వస్తా వూరు వెళ్తాను మీ అందరికీ నా హోటళ్లో కాతాలు ఇప్పిస్తా!...
బంగారు శర్మా- నీ ఆశకి అంతు లేదే-
సింగారం! ఇప్పుడు కనక ఈ పాతర తాలూకు అసలు యజమాని...
ఎవడూ- ధన గుప్తుడా!- ఓరి బాబోయ్!
ఆయనకీ- అంజనం వల్ల ఈ అజ తెలిసి నిజంగా వస్తే....
ఏముంది- ఆ పెట్టె మీ ఇద్దరి చేతా బయటకి తెయించి- మీ చేతే ఓడ దాకా మోయించి తీసుకు పోతాడు
బాబోయ్! నేనేం చేతునోయ్- ఈ శకున పక్షి మాట తెమిటోయ్!



అయ్యో! దేవుడా ఇంత దూరం వచ్చి-తేరా
ఏం ఖరమాతారురా! ఆ జన్మలో మీ కాయన ఓ నెల జీతం బాకీ ఉండి ఉంటాడా! దాని మీద ఓ డజను జన్మలకి వడ్డీ కట్టి చెబితే చాలు ఈ పాతర, వాడి తాత దాచిన పాతర కూడా ఇచ్చినా......
అలా అయితే- ధనగుప్తుడు కూడా రావాలమ్మా!
ముందర దారి సంగతి చూడండాయ్ భగవాన్లూ!
దారి! మరే ఇటు కదూ సింగారం-
తాను అటు-
గుర్తులు వెతుక్కుంటూ నలుగురూ మెల్లిగా ఆ పాత జన్మలో పెట్టెలు పాతేసిన పాత నుయ్యి దగ్గరికి వచ్చారు- నుయ్యి చాల వరకూ పూడి పోయి వుంది-
ఈ నూతిలో నేనా నేను ఆ జన్మలో పడి చచ్చి పోయిందో! హాయ్యో బంగారం! ఎంత పని చేశావురా! ఇప్పుడు నిన్ను నువేవా తవ్వవా కావాలిటరా!
యాడవకు మావా! మనిషయ్యాక చావకుండా వుంటామా! అయినా మళ్ళీ పుట్టాంగా-యాడవకు
పుడితే పుట్టాం గాని-మళ్ళీ నువ్వు కూడా ఎందుకు పుట్టావిరా-శని గ్రహాప్పేనుగా-
ఋణానుబంధం అంటా ఇదేనండి మావయ్యాగారూ- అసలు ఫాయిదాల తో వసూలు కావల్సిందేగా- షేరు షేరే మరి- హా హ్హా!
తవ్వండి-తవ్వండి- ఇంకా ఆలోసెం ఎందుకూ- తవ్వండి





వర్షం

రాచకొండ విశ్వనాథశాస్త్రి

వర్షం దబాయించి జబర్దస్తీ చేస్తోంది.

సాయంకాలం అవుతోంది. మబ్బులవల్ల, మామూలుకంటే, చీకటి ఎక్కువగా ఉంది. రోడ్డుపక్క కమ్మలపాక — టీ దుకాణంలో చీకటి చిక్కగా ఉంది. అడివిపాలెంనుంచి వచ్చి తన దుకాణంలో చిక్కుకుపోయిన పీటీబాబుని ఉద్దేశించి,

"మూడ్రోజులకొక్కని ఒగ్గదీ వరసం" అన్నాడు దుకాణంవాడు. ఒగ్గితే సెవి కదవాయిస్తానన్నాడు.

బల్లమీద దిగులుపడి కూర్చుండిపోయేడు పీటీబాబు అనబడే పురుషోత్తం.

"టేసన్‌కేకదు బాబూ ఎళ్లాలన్నావు?"

ఆకాశం మెరుపుతో చీల్చుకొంది.

"అవును."

"అబ్బో! ఎక్కడ, రోండుకోసులుంది!" పిడుగుపడ్డట్టుగా ఉరిమింది.

"ఏఁ ఏఁటీ?"

"రోండుకోసు లుందయ్యా బాబూ! బొగ్గులకోసం పెద్రోజ్జ అక్కడికి తగిల్నాను. సదువుకోనోడుగాని కాకరికి. రోండుకోసులుంది" అది రెండువేలమైళ్ళ దూరం అన్నట్టుగా చెప్పేడు దుకాణంవాడు.

"బస్సు దొరకదా?" అని హీనస్వరంతో అడిగేడు పురుషోత్తం.

"ఈ వొరసంలో బస్సు రాగల్దా? ఎక్కటి నీకు? ఉత్తప్పుడేరాదు. మాకుర్రోడు నడిసెళ్ళాడు" పురుషోత్తానికి కొంచెం గాభరా వేసింది. అత్యవసరమైన పనిమీద అతను ఉత్తరా వెళ్ళవలసివుంది. మూడు రోజుల లోపల అక్కడికి వెళ్ళాలి అంటే మరో రెండుగంటల్లో అతను స్టేషన్ చేరుకోవాలి. బస్సురాదుట. బళ్లు కనిపించవు. వర్షం చూస్తే పెను ప్రళయంలా ఉంది.

"నేను కలకత్తా వెళ్ళాలి."

"ఏవూరూ?"

"కలకత్తా"

"అబ్బో, శానాదూరంటే! అక్కడి కెళ్ళాల నువ్వు?"

"అవును"

"ఎళ్ళలేవు"

చాలా ఖచ్చితంగా చెప్పేడు దుకాణంవాడు. దిగులుపడి కూర్చుండిపోయేడు పురుషోత్తం. కళ్ళల్లా మెరుపులు మెరుస్తున్నాయి. కొండలు బద్దలయినట్టు ఉరుములు ఉరుముతున్నాయి. శివాలెత్తి గాలి పరిగెడుతోంది. పగపట్టినట్టుగా వర్షం తెగపడుతోంది. చీకటిపట్టిన పాకలో, కొత్తపంట్లాం, కొత్త చొక్కా, కొత్తజోళ్ళు బాగా కనిపిస్తున్నాయి. ఆ మూడూ పురుషోత్తం వేసుకున్నాడు. అతన్ని బాగా చూడాలి అంటే దీపం వెలిగించి చూడాలి. అతను చక్కనివాడా? ఒప్పుకొనేవాళ్లు తక్కువ. అతని నడుంమాత్రం చక్కగా సన్నగా ఉంటుంది. అతను నిండుమనిష్యుడే కాని స్ఫురద్రూపిలా ఉండడు. అతని పదిహేనోయేట "ఇరవయ్యేళ్ళుండవా?" అని చాలామంది అనుకొనేవారు. దుకాణంవాడిని ఆ సమయంలో అడిగితే "నలభై దగ్గరుంటావా" అని అనగలడు. పురుషోత్తం పాతికసంవత్సరాల క్రితం పుట్టేడన్న సంగతి, ఆ పుట్టుక తెలిసినవాళ్ళకితప్ప మరొకరికి తెలియదు. అతను ఎదగని పడ్డలా ఉండిపోయేడు.

ఆ సమయంలో ఆ దుకాణంలో దూరకుండు అతగాడు ఆ మండుగోజు బయల్దేరేడు. పయనమవసం కలకత్తాకి పయనమయేడు. అంతలో అతని మేనమామ గారి ధూళీలా వచ్చిపడ్డాడు. ఆ మేనమామ అందరికీ ఉచితంగా సలహాలివ్వగలడు; అవలీలగా పనులు పురమాయించగలడు. అతగాడు వచ్చిపడి "నీకు పెళ్ళి కావాలనే సంగతి నీకేమైనా తెలుసా?" అని పురుషోత్తాన్ని ప్రశ్నించి టకాయించేడు. టకాయించి "పెళ్ళిపెళ్ళి. మంచిది, వయసుది, డబ్బుది, అడివిపాలెంలో మున్సబుకూతురుంది. పిల్లని చూసేని అలా కలకత్తా వెళ్ళిపోవచ్చు. పెళ్ళి పెళ్ళి. పెళ్ళి మాకు" అని మేనల్లుణ్ని వెంట తరిమేడు. వాస్తో చేతిలో పెద్దసంచీ పట్టుకొని అడివిపాలెంలో బంధువులింట్లో ప్రత్యక్షమై సాయంకాలం మున్సబుగారింట్లో కొత్తబట్టల్లో పెళ్ళికూతురిముందు ప్రత్యక్షమయేడు పురుషోత్తం. ఆ పిల్ల తన చూపుతో అతనికో చిక్కుప్రశ్న వేసింది.

"మునిసిబు" గారిది పాతకాలపు పెంకుటిల్లు. లోపల వరండాలో వాసమీద కూర్చొబెట్టేరు పెళ్ళికూతుర్ని. ఆ పిల్ల ముఖం వేసుకొని కూర్చొంది. వక్కనే వాకిట్లో తులసికోటపక్క దండెంమీద తెల్లచీర ఒకటి ఆరవేసి ఉంది. వాకిట్లో తోమిన ఇత్తడిగిన్నెలు తడితో మెరుస్తున్నాయి. ఇంటివెనక మామిడిచెట్టొకటి చీకటిగా అటుపచ్చగా కనిపిస్తోంది. దాని పక్కనే కొబ్బరిచెట్టొకటి నిటారుగా



★ వర్షం ★

తు గా గంభీరంగా మామిడిచెట్టుకోసం ప్రాణాలివ్వడానికి సిద్ధంగా నిల్చొంది. అస్తమించడానికి తటపటాయిస్తూ దూరాన్న సూర్యుడు ఆకాశంలో అవతల కుమ్మం దగ్గర నిల్చున్నాడు. అంతలో గదితలుపులన్నీ గప్పున తెరచి ఆకాశమంతటా కుంకొన్నవరో కుమరిస్తుంచేరు. అంతట, చెట్టున మామిడిచిగుళ్ళు, చెట్టున కొబ్బరి కొమ్మలు సంతోషంతో మూగనవ్వు నవ్వేయి. ఆరవేసిన తెల్లచీర వెలుగుని వరాండా అంతటా ఎర్రగా గుప్పున వెదజల్లింది. మెరిసే ఇత్తడిగిన్నెలు రాగిరంగు కలుపుకొని బంగారంలా మెరిసేయి. తులసికోటలో తులసిమొక్కన రక్తికలా, నిల్చొంది.

దీపపు వెలుగున దేవీవిగ్రహంలా కనిపిస్తోంది పెళ్ళికూతురు. ఆమె తల కొంచెం దించి, రెప్పలు కొంచెం పైకెత్తి, పురుషోత్తాన్ని నిదానంగా పరిశీలనగా చూసింది. ఆమెకళ్ళు విశాలంగా స్వచ్ఛమైననీటితో నిండిన తటాకాల్లా ఉన్నాయి. మారుమూల గ్రామంలోనే ఉన్నప్పటికీ ఆ తటాకాలు మెరిసే చుక్కల్నీ, వెలిగే చంద్రుణ్ణీ, మండే సూర్యుణ్ణి కూడా సుస్పష్టంగా చూడగలవు. అవి చాలా దూరం చూడగలవు.

ఏవేవో ప్రశ్నలువేసి కూతురిచేత జవాబులు చెప్పిస్తోంది తల్లి. ఆపిల్ల సన్నంగానే మాట్లాడుతోందిగాని, గుహలో మాట్లాడినట్టుగా గంభీరంగా మాట్లాడుతోంది. ఇంటర్వ్యూ ముగిసేక పురుషోత్తం లేచి నిల్చున్నప్పుడు, ఆమె చాపమీద కూర్చొనే అతణ్ణి నిదానంగా మరోసారి బరువుగా రెప్పలు కొంచెం పైకెపంచి అతణ్ణి చూసింది. చూసి, నెమ్మదిగానిల్చొని లోనికి వెళ్ళిపోయింది. ఆమెచూపు అతన్లో ఏదో అలజడి పుట్టించింది. కాని అతని కేమీ సరిగా అర్థం కాలేదు.

మర్నాడు బంధువులింట్లో మధ్యాహ్నం భోజనంచేసి రెండెడ్లబండి ఎక్కి రోడ్డు జంక్షన్‌కి బయల్దేరేడు. మధ్యాహ్నం ఒంటిగంటయింది. మువ్వలు చప్పుడుచేస్తూ ఎడ్లు ముందుకి సాగేయి. దార్లోనే ఆ నన్నమున్సబుగారింటినీ, బండి దాటుతూంటగా ఆ అమ్మాయి ఎందుకోసమో వీధివసారాలోకి వచ్చి బండీ చూసి ఇంట్లోకి వెళ్ళిపోకుండా, అక్కడే ఆగి, గుమ్మాన్ని ఒచేత్తో అనుకొని నిశ్చలంగా నిల్చొని అతణ్ణి నిశ్చలంగా చూసింది. బండి ముందుకి సాగిపోయింది. ఆమె దూరాన్న ఉండిపోయింది. కాని ఆ చూపు అతణ్ణి వెంటతరుముతోంది. మరోవిధంగా చెప్పాలంటే, ఆ చూపు

అతన్లో గోతులు తవ్వుతోంది. కొన్నాళ్ళ క్రిందట పురుషోత్తం జబ్బుపడి ఆస్పత్రికి వెళ్ళేడు. అప్పుడతను చాలా నీరసపడి గిక్కిపోయున్నాడు. ఆస్పత్రిలో డాక్టర్ల వెనక నుంచి ఓ నర్సు ముందుకొచ్చి "ఇలారా" అని అతణ్ని తూకపు మెషీను దగ్గరకి తీసుకు వెళ్ళింది. తీసుకువెళ్తూ తనని ఆమె చూడ్డం అతను గమనించేడు. ఆమె చాలా లేతగా ఉంది. రోగుల బాధలకి బాగా అలవాటుపడిపోగా ఆమె ఇంకా అమానుషంగా తయారవలేదు. ఆమె కళ్ళు చాలా చిన్నవి. ఆమె చూపులో అర్థం అతనికి తూకం మెషీను చూసేదాకా బోధపడలేదు. దాన్ని చూసేక "ఓహో! ఈమె నా బరువెంతో అంచనా కడుతోంది" అనుకున్నాడు. మెషీన్ మీంచి అతను దిగిన తరువాత ఆమె జాలిగా చూసి, హెచ్చరికగా నవ్వి, "మరేం భయంలేదు. ధైర్యంగా ఉండు. నిమిషంలో నయమవుతుంది జబ్బు" అని హుషారిచ్చింది. కృతజ్ఞత ఎలా తెలియజేయాలో తెలియక అతనప్పుడు కంట తడిపెట్టేడు. బండిలో కూర్చొని వెళ్తూంటే ఆ లేత నర్సెందుకో గాని గుర్తొచ్చింది పురుషోత్తానికి. దూరంలో నల్ల కొండలు, ఇవతల కొబ్బరితోటలు, పక్కన పచ్చని చేలు, పైన తెల్లటి మేఘాల చాందినీ, అంతా అలా చూస్తోనే అతడు ఆలోచనలో పడిపోయేడు. నేను సరియైన బరువులేనా? అని ఓసారి అనుకున్నాడు. కాని అతనికేమీ సరిగా అర్థం కావడంలేదు. తడికర్రకి నిప్పంటనట్టుగా, అతని మనసు రాజుకోడంలేదు. బండి తాజాగా వెళ్తోంది. "ఓహోయ్! హోయ్ హోయ్" మంటూ బండీవాడు ఎడ్లని అదిలించినప్పటికి తుళ్ళిపడి, బండిలోంచి దిగేడు పురుషోత్తం. ఆ సమయంలో ఎక్కడో ఆకాశం దద్దరిల్లింది. తోటల్లో గాలి గలగలమంది; రివ్వురివ్వుమంది. పురుషోత్తం ఆకాశంకేసి చూసేడు, తెల్ల మబ్బుల్ని గాలి తుడిచిపారేసింది. ఓ పక్క నల్లమబ్బులు, లావాలా, పెనుగడ్డలా పెల్లుబికి, వాహినిగా విజృంభించి ముందుకొస్తున్నాయి.

నాటురోడ్డూ ట్రంకురోడ్డూ కలిసేచోట, రోడ్డుపక్క, అధికారిలా నిల్చున్న చింత చెట్టు ఈదురుగాలికి తల విసిరి ఆకాశాన్ని ఎదిరిస్తోంది. చెట్టుకింద కమ్మలపాక చలిగాలికి ముసలమ్మ వణికినట్టు వణుకుతోంది. అంతలోనే మబ్బులు ముంచుకొచ్చేయి. ఎండవేడికి పలకమీదినీరు మాయమైనట్టు ఎండంతా కూడా చూస్తోండగా మాయమయింది; పొలాలమీద మబ్బులనీడ ప్రవాహంలా పరిగెట్టింది.

బండివాడు గాలినీ ధూళినీ బూతులు తిడుతూ బండిని మళ్ళించి మొత్తాలమీదికి చెంగున ఎగిరేడు. ధూళిని చీలుస్తూ ఎడ్లు కొడుతీసేయి. పురుషోత్తం, ఎదురుగా ఉన్న కమ్మలపాకలోకి దూకేసరికి వర్షం దడ దడలాడుతూ దిగింది. జోరుగా వీస్తోన్న గాలి మరికొంత జోరుచేసేసరికి, ప్రవాహం ఒక్కసారిగా పల్లానికి దిగినట్టు, వర్షపుధార పాకని ముంచేసి హోరుమంటూ ముందుకుపోయింది.

కమ్మలపాక 'టీ' దుకాణంలో బల్లమీద గంటపైనుంచీ కూర్చున్నాడు పురుషోత్తం. 'టీ' బల్లమీద గళాసులు పనిలేక పడున్నాయి. కెటిల్ వంటిదొకటి పొయ్యిమీద పడుకుంది. పొయ్యిలో నిప్పు చల్లబడిపోతోంది. దుకాణం అంతా తీరుబాటుగా ఉంది. టీ చెయ్యడం తనపని కానట్టుగా ముక్కాలిపీటమీద ముసలిపిల్లిలా కూర్చున్న దుకాణంతాత, ఆరిపోయిన చుట్టని రెండు పీల్పులు పీల్చి, అంటించకుండా దాన్ని టీ బల్లమీద పెట్టి, "ఏవూరు బాబూ మనది?" అని పురుషోత్తాన్ని మొదటి ప్రశ్నగా అడిగేడు. తరువాత వరసగా, నెమ్మదిగా— కమ్మలచూరునుంచి వానజల్లుకి ఒకటీ ఒకటీగా నీటిబొట్లు తాజాగా కిందికి దిగినట్టు— ప్రశ్నల్ని వరసగా దింపడం ప్రారంభించేడు. జవాబివ్వకపోతే ఏం కొంపమునిగిపోతుందో అన్నట్టు వాటన్నింటికీ పురుషోత్తం జవాబిస్తున్నాడు.

అన్నీ తెలుసుకుని, ఆఖరికి, నువ్వు వెళ్ళదల్చుకున్న చోటుకి వెళ్ళలేవు అని ఖచ్చితంగా పురుషోత్తంతో చెప్పేసి అందుగురించి సంతృప్తిపడి నవ్వుకున్నాడు దుకాణంతాత.

పైన వర్షం జోరుచేస్తోంది. గాలి గీంకొడుతోంది. ఆకాశాన్ని మెరుపులు చీలుస్తున్నాయి; ఉరుములు బద్దలుకొడుతున్నాయి. కొండలన్నీ వానతాకిడికి మొండికెత్తి నిల్చున్నాయి. చెట్లన్నీ తిరగబడుతున్నాయి. దుకాణంలో పొయ్యిలో నిప్పుకి గాలి అందడంలేదు. మీదనుంచి వురిసేనీరుమాత్రం కెటిల్ మీంచి జారి నిప్పుల్లో ఇంకుతోంది.

నవ్వివ నవ్వుని మాసినగడ్డంలో మాయం చేసేసి "బొగ్గులకెళ్ళేడు. కుర్రోడింకా రానేదు బాబూ. ఎక్కడుండిపోనాడో ఏటో" అన్నాడు దుకాణం తాత.

'అయితే బస్సు రాదంటావా?' అన్నాడు పురుషోత్తం.

'ఆమాటకొస్తే రెయిల్ గాడీ వేరాదు. ముండమోపిబస్సుకి నెక్కటి!?" అని, ప్రపంచమంతా ఆ విధంగా వర్షంవల్ల స్తంభించిపోయినందుకు, హర్షం వెలిబుచ్చేడు దుకాణం తాత.

గాలికీ వానకీ పాకమీద పాములు జారినట్టుగా చప్పుడౌతోంది. ట్రెయిన్ రావడానికి పూర్తిగా రెండుగంటలైనా వ్యవధిలేదు.

'పెందలికాడే బయల్దేల్తి నడిచేసినా అందేద్దువు. మరింకిప్పుడీల్లేదు. ఏటూ పూట్చాల ఏకవే మరింక.''

నడచివెళ్ళడానికి వీలుపడనందుకూడా హర్షం వెలిబుచ్చేడు దుకాణం తాత.

బాధింపబడుతూ అలానే కూర్చున్నాడు పురుషోత్తం. బొగ్గులకోసం పయనమైన కొడుక డింకా రానేదని దుకాణంతాత విసుక్కుంటున్నాడు. పాకంతా తడిసి ముద్దయింది. చలి హెచ్చూ, చలిగాలి జోరూ అయేయి. పైన వర్షంపడుతోంది.

"పడకేటి చెస్తి బాబూ? దానిటయాం అది."

ట్రెయిన్ రాడానికి రెండుగంటలైనా వ్యవధిలేదు. రెండుకోసులదూరం అలానే

(42-వ పేజీ చూడండి)

సువర్ణ చాలా మిశ్రమం

కొంతపాత్ర సామానువెళ్లగా జబ్బునుంచి బయటపడిన సరోజిని ఓ ఆదివారం మధ్యాహ్నం, పోగామిగిలిన శేషసంపదని అద్దంలో చూసుకుంటోంది. అక్కడే చాపమీద పడుక్కున్న భర్త చూపులో 'జాగ్రత్త, నీ అందమే పోయింది సుమా!' అన్నభావం పొడగట్టినట్టు ఊహించుకుంది ఆమె. అతని ధ్యానం మళ్ళించాలని 'అదేవిటో గుంటలిద్దరికీ విరోచనాలు సరిగా అవడం లేదండీ. యాజులుగారి నడిగి ఏదైనా అరకు తెద్దురూ' అంది.

'ఊఁ' అన్నాడు పరాకుగా చంద్రయ్య.

'ఊ అంటేకాదు. పాపకి అజీర్తిముదిరేలాగుంది. పెద్దవాడు కడుపునొప్పి అని ఒకటే గోల'.

'అలాగేలే'

'మందుకి కూడా నేను పరుగెత్తితే బాగుండదు. మీరు చెప్తే కాస్త శ్రద్ధగా వింటాడా డాక్టరు.'

భార్య అన్నమాటల్లో మెంగపనులు కూడా తానే చెయ్యవలసి వచ్చిందన్న ఫిర్యాదు తోచి చంద్రయ్యవెళతానే అదేసోదా' అని కసురుకున్నాడు.

ఫిజిక్స్ లేబరేటరీలో అటెండర్ పనీ, పిల్లలతో ఆడుకోవడమూ తప్ప వేరే బాధ్యత లెరగడు చంద్రయ్య. కూరా నారానుంచి మొగుడికి బేష్టదాకా సరోజినే చూసుకుంటుంది. చంద్రయ్య చంద్రుడిలా కులాసా పురుషుడు. ఆషాఢాకాశంలాటి జీవితం అతని నవ్వుమొగాన్ని ఏదో విచార మేఘంతో కప్పజూస్తుంది. అయితే అతని ధైర్యోత్సాహాలు మారుతంలాటివి.

భర్త విసుక్కోడని సరోజిని బాగా

రుద్రాభట్ల నరసింగరావు

ఎరుగును. విసుక్కుంటే మట్టుకు అతనికేదో కొంగ ఉన్నట్టే లెక్క.

జుత్తుచిక్కు తీస్తూ 'ఈ పళ్ళులేని పన్నికి జుత్తులేని నానెత్తికి సరిపోయిందంటే. ఉన్నది కూడా తెగ ఊడిపోతుంది. మళ్ళీ జుత్తు రావడానికేదైనా నూనె లేగుటండీ?' అంది మొంగుగు మాట్లాడకపోయే సరికి సరోజినే అంది: 'సుందరమ్మగారు కొందండీ—అంటే వాళ్ళ ఆయనే తెచ్చారుట లెండి; అందరికీ నాలా బజారు సామాన్లు కూడా తెచ్చుకోవలసిన కర్మేం?—అదేవిటమ్మా దాని పేరు, ఆఁ...బ్రాహ్మి ఆయిల్ను.'

ఏదో ఆలోచన తట్టగా తటాలున లేచి 'బ్రాహ్మి అంటే సరస్వతే కదుటోయ్?' అని అరిచాడు చంద్రయ్య.

'ఏమో నాకేం తెలుసునండీ'

'అవును పాపం నీకెలా తెలుస్తుందిలే, కాని ఇదిగో విను

"బ్రాహ్మీ సరస్వతీ భారతీ......" అని అమరకోశుడు చెప్పాడు.

ఇంతలోనే భర్త మళ్ళీ హుషారుగా ఉన్నందుకు సంతోషించింది సరోజిని. 'ఎప్పుడూ గంధోళిగాడిలా వుండే తమరు ఇంతసేపూ బెల్లం కొట్టిన రాయిలా కూర్చుండి పోయారేవండి?' అని నవ్వుతూ అడిగింది.

'దిగులుతో నీ గుండెలో గుబులుగా ఉందని ఎరుగవో అబలా!'

'ఎందుకో దిగులు?'

'వీడు ఆడుతూ పాడుతూ పనిచేస్తాడని తెలుసుగదా? ఆ మన అప్రమత్తత—అజాగ్రత్త అనడానికి ప్రమత్తత అని కాబోలు అనాలి...తెలుగు మేష్టరి కొనాడు సమర్పించుకున్న మామిడిపండ్ల బుట్ట మార్కులనే గాని మాటలనివ్వలేక పోయింది—సరే అది ప్రస్తుతం—ఊహుఁ...అప్రస్తుతం. చెప్పొచ్చేదేమిటంటే లేబరెటరీలో రెండు వందల రూపాయలు ఖరీదుచేసే సామానుపోయింది.'

'అయ్యో నిజంగానే?'

'ఆహా, అందుకని మన జీతంలో నెల నెలా పాతికకోత'

'అయ్యో అయ్యో చావు కబురు చల్లగా చెప్పేరే...'

'ఓహో నీకూ నా మాటల ధోరణి పట్టుబడుతోందే! ఆరునెలలు సావాసం చేస్తే...'

'చాలెండి! రేపణ్ణుంచి పిల్లలకేం పెట్టడం! మనముద్ద ఎలా ముక్కలు చేసుకోవడం? తెల్లారితే అప్పులాళ్లు పీకలమీద సవారీ అవుతారే! ఇంత పూచీ పేచీ లేని వాళ్ళు దొరికారేం ఖర్మండీ! రెండువాంఛలు గంగపాలయితే చీను కుట్టినట్టయినా లేదే మీకు!...' అని సరోజిని గోల చేయ సాగింది.

'చీను కుట్టినట్టు ఎందుకుండాలి భామా! వామ చేత్తో కూడదీస్తాను నష్టాన్ని,' అంటూ వెళ్ళిపోయాడు చంద్రయ్య.

ఏ నవరాత్రుల్లోనయినా భర్తకి బేరం తగిలిందేమో అని ఆశపడింది సరోజిని. చంద్రయ్య మద్దెల వాయిస్తాడు. స్టేజి ఎక్కి హరికథో గిరికథో ప్రజలేది చెప్పమంటే అదే చెప్పేస్తాడు. ఆశుకవి. అనేక వేషాలు వెయ్యడంలో నేర్పరి. కాని కలిగిన నష్టానికి ఆమె ప్రాణం పుసూరుమనడం మానలేదు. తలనూనెకిగాని, పిల్లలకి మందిప్పించుకోవడానికి గాని దమ్మిడీలేని పరిస్థితిలో ఇలాటి దండుగలుకూడా ఏమిటి దేవుడా అని వాపోతోంది.

ఆ సాయంత్రం బోలెడు ఖాళీ ఆముదం సీసాలూ, సిగరెట్ల డబ్బాలూ తెచ్చాడు చంద్రయ్య. రెండు రోజులు పెళ్ళాం పిల్లల్ని వొంటింట్లోనే పడుకోమని చెప్పి గదిలో అవన్నీ దాచి తాళంవేశాడు. మరునాడు పొద్దున్నే పక్కయింటతని సైకిలు మీద ఎక్కడికో వెళ్ళి పెద్ద సంచితో ఏదో

ఆటా, వాయూ, పెద్ద గొల్లపచ్చు తెచ్చాడు.

భర్త స్వయంగా ఇన్ని సరుకులు తేవడం చూసి ఇక తన కాపురం మూడు పువ్వులూ ఆరు కాయలుగా వుండబోతోంది కాబోలు అని సంబరంతో ఎదురు వెళ్ళింది సరోజిని.

'ఇవి నలువరాణి పత్రాదులు కలువగంటే, ఇంటికోసం కాదుసుమా,' అంటూ చంద్రయ్య గదిలోనికి వెళ్ళి పోయాడు.

గదిలోనుంచి అప్పుడప్పుడు యివతలికి వచ్చేవాడు చంద్రయ్య. ఏవో హుకుంలు జారీ చేసేవాడు. భర్తప్లాను ఏమిటో తెలియకపోయినా నష్టం మాత్రం లేదనే నమ్మకంతోవున్న సరోజిని, విసుగుకున్నా, అతను కావాలన్నవి—కల్వం, అమాన్ దస్తా, డేగిశా. నూనెవగైరాలు—ఎక్కడో అక్కడ సంపాదించి అందించేది.

ఓ మందులకంపెనీకి తానేదో తయారు చేస్తున్నానని మాత్రమే చెప్పాడు భర్త. వాళ్ళు ముట్టజెప్పే ధనంలోనిదే తనకో నవరం, వీలయితే కేశవర్ధనీ, పిల్లలకి విరోచనాల మాత్రలూ కొనమని పురమాయించింది సరోజిని.

రెండురోజులపాటు చంద్రయ్య నూరడం, వండడం, అచ్చువేయించిన చీటీలు సీసాలకీ డబ్బాలకీ అంటించడం—ఈ పనులలో మునిగి పోయాడు. తర్వాత వీటన్నిటినీ స్నేహితుడిదగ్గర ఎరువు తెచ్చిన సూట్‌కేస్‌లో చక్కగా అమర్చుకుని వెళ్ళి పోయాడు.

'ఏమండీ కొంపలంటుకు పోతున్నట్టు అర్ధరాత్రి వెళ్ళొచ్చారు? డబ్బిచ్చేశారా?' అనడిగింది సరోజిని.

'అప్పుడే ?'

మరునాటినుంచి చంద్రయ్య మామూలుగా కాలేజికని బయలుదేరుతున్నాడు. మునపటిలాగాక, బాగా చీకటిపడ్డాక వొస్తున్నాడు. ఆ డబ్బుమాట చెప్పడు.

సరోజిని నిరాశపడి ఊరుకుంది.

భర్త భోంచేసి వెళ్ళాక పిల్లల్ని పొరుగింటావిడ ఖాయిదాలోఉంచి బజారుకి వెళ్ళడం సరోజిని అలవాటు.

ఇవ్వాళ బయలుదేరుతూ 'పిల్లలకి అజీర్తి ఎక్కువయి పోయింది పిన్నిగారూ; ఎలాగో ఏవిటో తగ్గడంలేదు.' అంది సుబ్బమ్మగారేమైనా నాటుక్కంలో మోకుం చూపిస్తుందేమోనన్న ఆశతో.

'దీనికంత బెంగెందుకమ్మాయి!' కాస్త వాము లేహ్యం చెయ్యి. అంతఓపిక లేకపోతే గంటస్తంభం దగ్గర ఓ ఆయుర్వేద మంగులమ్మే అతనున్నాడుట—ఎర్రపాగా, నల్లకళ్ళజోడూ, రూపాయంత కుంకం బొట్టూ అతనూ—మా ఆయన అతనిదగ్గరే కొన్నారుట

(41-వ పేజీ చూడండి)



అంతస్తుల నాగరికత

బస్సు కదిలింది. ఎండ వేడిమికి తట్టుకోలేక బస్సులోకి వచ్చిపడినవాళ్ళల్లో సగంమందికే. సీటు దొరికింది. మిగిలినవాళ్ళు ఇనప కడ్డీలు పుచ్చుకొని వ్రేలాడుతున్నారు. బస్సులోకి ప్రవేశమే దొరకని కొందరు దురదృష్టవంతుల కో।మాపులను నిరసిస్తోందా అన్నట్టు పెద్ద ధ్వనిచేసుకొంటూ బయలుదేరిందిబస్సు.

ఇంకా ఐదు నిముషాలైనా కాలేదు. బస్సులో పెద్ద రణగొణ ధ్వని ప్రారంభమైంది. ఆడవాళ్ళు వెనకాల సీట్లలో కూర్చున్నారు. అక్కడకు దగ్గరలో వున్న సీటులో ఒక ముసలాయన కూర్చున్నాడు.

"ఇంతమంది ఆడవాళ్ళు ఇలా నిలబడి వుండగా నువ్వు కొంచెం లేచి అలా ముందు కెళ్ళకూడదుటయ్యా పంతులూ!" అంది ఒక ముసిలావిడ.

"నేను నయాపూల్ నుంచి ఇక్కడే కూర్చున్నాను. నన్ను కూర్చోమనడానికి లేవమనడానికీ నువ్వెవరు?"

"నే నెవర్ని బాబూ! నేనో ముసిలిముండని. అయినా కాలం ఇట్టా మండిపోతా వుంది. ఇంతమంది ఆడపడుచులు పిల్లలతో నిలబడలేక పడతా, లేస్తావుంటే నీ కామాత్రం ఆలోచనలేదుటయ్యా?" ముసిలావిడ ముసిలాయనను వెక్కిరించింది.

దాంతోటి బస్సులో కలకలం రేగింది. ముసిలమ్మను ఆడపడుచులందరూ తెగపొగిడి వదిలిపెట్టారు. మగవాళ్ళల్లో కొంతమంది ముసిలాయనను బలపరిచారు. ఈ ఆడవాళ్ళకు ఎక్కడికెళ్ళినా ప్రత్యేకస్థానం ఇవ్వటం బుద్ధిపొరపాటన్నారు. కొందరు మాత్రం, ముసిలాయనను వ్యతిరేకించారు. తమ తీవ్ర నిరసన తెలిపారు. ఆడవాళ్ళు పిల్లలతో నిలబడటం కష్టమన్నారు. మగవాళ్ళం వాళ్ళకి ఉపకారం చెయ్యకపోతే రేపొద్దున్న మన వాళ్ళే ఈ స్థితిలో వుంటే వాళ్ళగతేం కావాలని ప్రశ్నించుకొన్నారు. కొందరు నీళ్ళు నమిలి అదీవుంది...ఇదీ వుందన్నారు. వాద ప్రతివాదనలు తీవ్రరూపం దాల్చక పోయినా ప్రయాణీకులలో సంచలనం కలిగింది. రెండు మూడు స్టేజీలు దాటేవరకూ జనం ఆ విషయానికే చిలవలూ పలవలూ తొడిగి తర్కవితర్కాలతో కాలక్షేపం చేశారు.

ముసిలావిడ కొంతసేపు మానం దాల్చి ఇంకో స్టేజి దాటగానే మళ్ళీ ఈ విషయాన్ని కెలకటం మొదలెట్టింది. ముసిలాయన ఆవిడ అన్నదానికి ప్రతిగా ఏదో ఒకటి అంటూనే వున్నాడు. ఉండుండి ఒక్కసారిగా ఆవిడకు కోపం ఉద్రిక్తమైపోయింది.

"గోతికింద నక్కల్లే కూర్చున్నావులే

వేదుల కామేశ్వరరావు

గాని ఇంకీపాటికి లేవ్వయ్యా! లెగు, లెగు!" అంది ఆమె. కోపావేశంలో గొంతుక జీర పోయినా గట్టిగా అరిచింది.

అంతే! ఆడవాళ్ళందరూ తలోమాటా విసిరారు. మెల్లిగా గాలివాన దుమారం లేచింది. మాటలు సూదుల్లా గ్రుచ్చుకొంటున్నాయి. ఇంకా భీభత్సం తీవ్రరూపం దాల్చలేదు.

కండక్టరు ఇంతవరకూ ఓపికపట్టినవాడల్లా ఆ చివరనుంచి ఈ చివరకు దూసుకొచ్చాడు. "ఏమిటయ్యా పంతులూ! బస్సును నువ్వుగాని కొనుక్కున్నావా? ఆడవాళ్ళు అంత ఇదిగా చెబుతూంటే నీకామాత్రం తెలియద్దుటయ్యా?" అన్నాడు కండక్టరు.

"నేను నీకు డబ్బిచ్చాను. నువ్వు టిక్కట్టిచ్చావ్. నేను దిగవలసిన స్టేజి వచ్చే వరకూ నన్ను బ్రహ్మదేముడైనా కదపలేడు తెలుసా?" అన్నాడు ముసిలాయన తన దృఢనిశ్చయాన్ని పదిమందికీ తెలియబరుస్తూ.

"ఏమిటయ్యా నువ్వనేది? నీకసలు బుద్ధుందా లేదా? నేను బస్సు కండక్టర్ని! బ్రహ్మదేముడొచ్చినా నిన్ని సీటులో కూర్చోనియ్యను" అంటూ కండక్టరు ఆయన రెండుచేతులూ పుచ్చుకొని బలంగా లాగి ఒక్కగెంటు గెంటాడు. ముసిలాయన వెళ్ళి నిలబడ్డజనంలో పడ్డాడు. ఆయనకు కోపం ముంచుకురాగా తొడి ప్రమాణాన్ని లేచాడు. నలుగురూ పట్టుకొని నిలబెట్టినా పూనకం పూనినట్లు బస్సులో పెద్ద వీరవిహారం చేస్తున్నాడు.

కండక్టరుకూ కోపం తగ్గలేదు. ఆయనింకా సణిగితే క్రిందకు దింపేస్తానన్నాడు. ప్రయాణీకులు ఇరుపక్షాలవారినీ శాంతింపచెయ్యటానికి సర్వప్రయత్నాలూ చేశారు. ముసిలాయన ఏదో అన్నాడు. కండక్టరు చెయ్యెత్తాడు. నలుగురూ అతడ్ని వెనక్కిలాగి ఊరుకోబెట్టారు.

ఇంకోస్టేజి దాటింది. బస్సు కదిలింది. ఒకాయన నిలబడి "అయ్యో నే నిక్కడే దిగాలి" అన్నాడు.

"నిద్రపోతున్నావా? ఊరో. ఒక అణా ఇలాఇచ్చి టిక్కట్టు పుచ్చుకో" నిప్పులు చెరిగినట్లు మాట్లాడాడు కండక్టరు.

"మాటలు తిన్నగా రానియ్యి" అన్నాడు దిగటం మర్చిపోయినవాడు.

"ఏం చేస్తావేంటి?" మళ్ళీ చెయ్యెత్తాడు కండక్టరు.

జనం అతడ్ని వెనక్కిలాగి ఊరుకో బెట్టారు.

ఇంకో స్టేజిదగ్గర బస్సు ఆగింది. మర్చిపోయినవాడు సణుక్కొంటూ దిగాడు. కండక్టరు బెల్లు గట్టిగా నొక్కాడు. బస్సు కదిలింది.

"స్టేషనుకు రెండు టిక్కట్టు లియ్యి నాయనా!" అంది ఒకావిడ.

"నువ్వసలు బస్సు ఎవర్నడిగి ఎక్కావమ్మా? ఈ బస్సు స్టేషనుకుపోదు. రాణీగంజి వెడుతుంది. మీకు తెలియదు; ఒకళ్ళ నడగరు! దిగుదిగు!!" అన్నాడు కండక్టరు.

బస్సు ఆగింది; ఆమె దిగింది.


కండక్టరు ఇంకోకాయన దగ్గరకు వెళ్ళి చెయ్యిసారించాడు.


"ఏం కావాలి?" అన్నాడాయన నిర్లక్ష్యంగా.

"నా బొంద! తమరు టిక్కట్టు పుచ్చుకొన్నారా?" అన్నాడు కండక్టరు.

"ఓ అదా!" అంటూ ఆయన పావలా కాసు కండక్టరు చేతిలోపెట్టి బస్సు కిటి

(41-వ పేజీ చూడండి)


ప్రజాభిప్రాయము సత్యము కన్న
చలన చి
సామాన్య
ప్రజలు ఉట్టి గొర్రెలమంద-
మంచిమ్యూజిక్కు కాపీకొట్టు !-



కొక్క ప్రయత్నమే ఒకొక్క చిత్రము!
83
84
నేడే
నేడే చూడండి
రేపుండదు
పిక్చరు హిట్ అయింది!!!
కాని...కా..రీ...
నీకు వచ్చేది రూపాయిలో 21 నయాపైసలు మాత్రమే....
21%
82
80.
81
56
55
54
53
52
51
50
53A
49
42
43
44
45
46
47
48
లా టికెట్టు వాడో సినిమాకే దారి చూపె
ముదలి గారు)-
20
19
18
17
24
23
22
21
16
21A
15
ఆట ఆడే పద్ధతి
31 వ పుట చూడండి
8
9
10
11
12
13
14
షదం పరమౌషధం' అని మురుపకు


BAR ASSOCIATION
వాదనకు అవకాశం లేదు—బ్రూక్ బాండ్ టీ మీరిచ్చు డబ్బుకు ఎన్నో కప్పుల కమ్మని టీ నిచ్చును.
నిర్వివాదంగా సీల్డ్ ప్యాకింగు బ్రూక్ బాండ్ టీ పరిశుద్ధతకు హామీ.
ఒక్క మాటలో అధిక సంఖ్యాకులు యితర టీల కంటె బ్రూక్ బాండ్ టీనే త్రాగుచున్నారు.
అన్ని వేళలా
బ్రూక్ బాండ్
టీనే
త్రాగి ఆనందించండి
బ్రూక్ బాండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
BB 272K

చలన చిత్ర సోపానపటము

ఈ గేం (బ్లింగ్) ఆడే పద్ధతి

జీవితంలో వెలుగునీడలను చూపించేవాటిలో వెలుగునీడల సాధనంఅయిన చలనచిత్రాన్ని నిర్మించడంలో కనబడే వెలుగు నీడలను పురస్కరించుకుని రూపొందించిన చలనచిత్ర సోపాన పటము (మధ్యపుటలు చూడండి) కేవలం వినోదంకోసం తయారైనది. 'సినిమా' తియ్యడం చాలాహుషారైనపని అనీ, సులభంగా డబ్బు గడించే సాధనమనీ అనుకునేవారు ఒకసారి ఆడిచూడవచ్చు ఏమీతోచనిపూటకూడా కులాసాగా ఆడుకోవచ్చు. ఆటకి కనీసం ఇద్దరుండాలి. చెరొకపావునూ పెట్టుకోవాలి. పందెం ఒకటినుండి ఆరువరకు. దీనికి గవ్వలుగాని సొగటాలకువేసే పాచికలుగాని ఉంటే మంచిదే లేకపోతే ఈ పుటలోఉన్న 'అంకెలబొమ్మ' పనికొస్తుంది. ఒక చీపురుపుల్లనో పెన్సిల్నో పట్టుకుని కళ్లుమూసుకుని, ఇందులో దాన్ని మోపండి. ఏ అంకెమీద పడితే, అన్నిగళ్లు మీపావుని నడపండి. గడిమీద పావు, ముందుకెళ్లాలో వెనక్కెళ్లాలో చెప్పే వివరాలు షరత్తులూ ఈ దిగువన ఉన్నాయి.

నిబంధనలు

మొదట ఆరుపందెంపడితే తప్ప ఆటలోకి దిగకూడదు. ఆ తరవాత ఆరుపందెం పడినప్పుడల్లా రెండోఛాన్సు తీసుకోండి:

4. శెబాష్! పదివేలు రొక్కం చేతికందింది. చలో చెన్న పట్నం (6 వ గడికి వెళ్ళండి)

6. చెన్న పట్నంలో దిగారు (ఇంకోఛాన్సు) 4 నుండి ఇక్కడికి వస్తే ఇంకో ఛాన్సు లేదు.


8. మీరు సినిశాస్త్రాలతో కథమీద కూర్చున్నారు. మూడు వేలు ఖర్చు: బెంగెట్టుకోడానికి ఓఛాన్సు వదులుకోండి.

10. పేకాటలో పడ్డారు డబ్బుపోయింది కాబట్టి ఇంటికి టెలిగ్రాంఇచ్చి ఈలోగా ఓఛాన్సు వదిలి శాడ్ సాంగు పాడుకోండి.

11. నాగేశ్వరరావు మీరు తీసే పిక్చరులో వేస్తాడని పుకారు రెండుగళ్లు అంటే 13 లోకి జరగండి.

14. డిస్ట్రిబ్యూషన్ కుదిరిపోయిందని ఇంకో పుకారు! ఒకగడి జరగండి.

16. లక్కీ! అంజలీదేవితో ఇంటర్వ్యూ దొరికింది. ఇంకో ఛాన్సు తీసుకోండి.



18: ఎన్. టి. రామారావు దగ్గరకి సిఫార్సు. అదృష్టం! ముందడుగు వెయ్యండి (19 కి)

20: రేలంగి మీ పిక్చరులో వెయ్యడానికి ఒప్పుకున్నాడు ఇంకోఛాన్సు తీసుకోండి.

ఇక్కడ పందెం ఒకటిపడాలి 21 వ గడిలో అడుగు వేస్తేనే, 22 కు వెళ్ళి ముందుకు పోతారు. 21 వ గడిని దాటించే పందెంపడితే 21-A లో వచ్చి మళ్ళీ తారల ఇళ్ళచుట్టూ ప్రదక్షిణాలు చెయ్యాలి 21 గడిలో పడేదాకా అదే పద్ధతి.

23. మీరు కవిని మన్నించి, కథ విషయంలో స్వాతంత్ర్యం ఇచ్చారు. కాబట్టి ఝామ్మని 41 వ గడికి వెళ్ళిపోవచ్చు.

24. రచయితని శాసించి మీకు తోచినట్టు రాయించారు. ఏదో తయారైంది అందువల్ల 5 వ గడికి వెళ్ళిపోండి.

29. ఈచదరం డిస్ట్రిబ్యూషన్ ఆఫీసుకు ప్రదక్షిణం ఇక్కడ డిస్ట్రిబ్యూటరు కథ మార్చమన్నాడు కాబట్టి 8 వ గడికి తిరిగి వెళ్ళండి.

30. తక్షణం 31 లోకి వెళ్ళండి (30 లో పడేలా పందెం పడకపోతే 30-A లోకి వస్తారు. 30 లోకి పావు వచ్చేదాకా తిరుగుతూ ఉండడమే)

31. డిస్ట్రిబ్యూటరు మొదటివాయిదా డబ్బు ఇచ్చాడు. ఇంకో ఛాన్సు.

33. మీపిక్చరుకి కావలసినఏడు పాటలూ స్పెన్సరులో దొరికాయి. ఏడూ హిట్ లవుతాయి తెలుగులో రికార్డుచెయ్యండి. మ్యూజిక్ డైరెక్టరు అక్కర్లేదు (ఇంకో ఛాన్సు)

35. సారీ మీరు కాపీ కొట్టదలచుకొన్న ఏడు రికార్డులలో మూడిటిని ఇంకోకంపెనీవాళ్లుకూడా కొని మీకన్న ముందు రికార్డు చేశారు. కాపీకి కాపీరైటు ఉండాలి! ఏం చేస్తాం. మళ్ళీ 33 కి వెళ్లండి. ఇంకోఛాన్సుమాటుకు వద్దు.

37. మల్లాది రామకృష్ణశాస్త్రి గారు మీకోపాట రాసిస్తానన్నారు: (ఇంకోఛాన్సు).

39. పేబాక్ గాయకుడికి జలుబుచేసింది. (ఒక ఛాన్సు వదులుకోండి).

40. మీ డైలాగు రైటరుకి గిరాకీ పెరిగింది. అందర్ గ్రౌండు లోకి వెళ్ళిపోయాడు. (ఓ ఛాన్సు వదులుకోండి).

42. రాజేశ్వరరావు శాస్త్రీయమైన బాణీలో అద్భుతమైన పాటచేసి ఇచ్చారు. (44 కు ముందడుగు).

45 నుండి 58 దాకా స్టుడియోలో చోటు కోటాకోసం యజ్ఞం! 58 వ గడిలో పావు ఆగితేనే బయటపడతారు. లేదా చక్కర్ కొడుతూ ఉండడమే పని.

51. తీరా సెట్ వేసుకొన్నాక, డిస్ట్రిబ్యూషన్ ఆఫీసునించి డబ్బు రాలేదు! 32 కు తిరిగిపోండి.

55. డ్యూయెట్ సీనులో కూయవలసిన కోకిలకి, పేబాక్ రికార్డు చెయ్యాలి. లతామంగేష్కర్ వాయిస్‌తప్ప మరొకటి పనికి రాదంది కోకిల. ఒక ఛాన్సు వదిలి ఆగండి.

58. హీరోకి ఒక సీను, కొంత డైలాగూ నచ్చలేదు. తీసి పారెయ్యమన్నాడు. పని తగ్గింది కాబట్టి రెండుగళ్లు ముందుకు పొండి.

61. గిరాకీ ఉన్న ఒక ఆర్టిస్టు మధ్యాహ్నం రెండు గంటల కాల్షీటుకు సాయంత్రం ఆరున్నరకల్లా వచ్చేసింది. ఎనిమిదిదాకా

[58-వ పేజీ చూడండి

నక్షత్ర ఫలితాలు

[27-5-59 మొదలు 2-6-59 వరకు]

గ్రహ స్థితి.

కే		ర బు	శు
	31న తేదీ శుక్రుడు కర్కాటకములో ప్రవేశించును.		కు
	మకర, కుంభ, మీన మేషములలో చంద్రుడు.		
శ	గు		రా

* అశ్విని [చూ, చే, చో, లా] *

ఈ వారము మీకు కార్యభారము ఎక్కువ. వింతమాటలు వినుట. పరాక్రమముచే ఘనత, ప్రయాణము, ధనలాభము కలుగుతవి. అనారోగ్య సూచనలు కనబడగానే జాగ్రత్త పడుట మంచిది. ఉద్యోగస్థులకు స్వల్ప అనుకూలత. విద్యార్థులకు ప్రతికూల ఫలితాలు కలుగును. రాజకీయ వాదులకు వారమంతా అలజడితోపాటు అనుకూలత. 27, 28, 29 పితృవర్గ సహాయము, కార్యలాభము, ప్రయాణము. 1, 2 అనారోగ్య సూచనలు.

* భరణి [లీ, లూ, లే, లో] *

ఈ వారము యత్న కార్యసిద్ధికి ఆలస్యము కలుగుతుంది. వర్తకులకు లాభము తక్కువ. ఆత్మీయుల ఆరోగ్యము చికాకు కలిగిస్తుంది. ఉద్యోగస్థులకు వనపర్వత ప్రాంతములకు బదిలీఅయే సూచనలున్నవి. రహస్యములను కనిపెట్టుటకు నియోగించ బడుతారు. వారమంతా చికాకుగా వున్నా వారాంతమందు అజ్ఞాత మిత్రుని సహాయమువల్ల కార్యసిద్ధి కలుగుతుంది.

* కృత్తిక [అ, ఈ, ఊ, ఏ] *

ఈ వారము ధనాభావము ఎక్కువ. ఎవరిసహాయమువల్ల కార్యసాధన చేదామనుకున్నారో, వారివల్లనే ఆటంకములు కలుగుతవి. అయినా దైవబలమువల్ల క్రమేణా కార్యానుకూలత అవుతుంది. ఇంట్లోవారి ఆరోగ్యము బాగుండదు. ఉద్యోగస్థులకు ఒత్తిడి, వర్తకులకు నిరాశ. వారమంతా ఆందోళనగా వున్నా సాధు సాంగత్యము, పుణ్యక్షేత్ర సంచారము, నష్ట ద్రవ్యలాభము కలుగును.

* రోహిణి [ఓ, వా, వీ, వూ] *

ఈ వారము ప్రతికూలత ఎక్కువ. యత్న కార్యములు శ్రమాధిక్యముతో ఫలిస్తాయి. కోర్టుదావాలు అనుకూలిస్తాయి. పరోపకారానికి యత్నపడి సాగక నిందలు పొందుతారు. భార్య ఆరోగ్యము సరిగా వుండదు. ఇచ్చి పుచ్చుకునేపట్ల వివాదాలు. ఉద్యోగస్థులకు అధికారుల ఒత్తిడివున్నా తోటివారిసహకారము లభిస్తుంది. వారమంతా నిరాశగావున్నా వారాంతమందు కొంత కార్యసిద్ధి కలుగుతుంది.

* మృగశిర [వే, వో, కా, కీ] *

ఈ వారము ఎన్ని అవాంతరములు వచ్చినా లెక్కచేయక పట్టుదలతో ప్రయత్నించి కార్యలాభమును పొందుతారు. ఆశించిన డబ్బు సమయానికి అందక అప్పుచేస్తారు. సోదర సహాయము కలుగుతుంది. ఆత్మీయులవల్ల నిందలు పొందుతారు. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. గనుల యజమానులకు, ఇంజనీరింగుశాఖ ఉద్యోగులకు రంగులు, లోహపుసామానుల వ్యాపారస్థులకు కష్టముతో కూడిన యోగము. 1,2 ప్రమాద సూచన.

బి. నరసింగరావు

* ఆరుద్ర [కూ, ఖ, ఙ, ఛ] *

ఈవారము మీకు యోగప్రదము బంధువుల సహాయముతోనూ, అధికారుల సహాయముతోనూ ఆటంకములను గడిచి ఫలం పొందుతారు. ఆదాయము వృద్ధి అవుతుంది. వైద్యజ్యోతిషశాస్త్ర ప్రసంగాలు చేస్తారు. ఈశాన్యదిక్కునుండి కుశలవార్త తెలుస్తుంది. గవులకు, గణితశాస్త్రజ్ఞులకు, శిల్పులకు, నటీనటులకు యోగకాలము, 27, 28, 29 తేదీలు ధర లాభము. కార్యసిద్ధి.

* పునర్వసు [కే, కో, హా, హీ] *

ఈవారము మీకు యోగదాయకముగా వుంటుంది. ఆశించినసొమ్ము చేతికివస్తుంది. నూతన కార్యములు, ప్రారంభిస్తారు. కోర్టుదావాలలో అనుకూలత వుంటుంది. పండితగోష్టి జరిపి నూతనాంశాలు తెలుసుకుంటారు. వారమంతా శుభయోగములున్నా కొంత ఆందోళనతో కూడివుంటుంది. 27,28 ధనలాభము. కార్యసిద్ధి 1,2 అధిక ఖర్చులు, న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు, పండితులకు, ఉపాధ్యాయులకు మేలుగా వుంటుంది.

* పుష్యమి [హూ, హే, హో, డా] *

ఈవారము వినోదములలో పాల్గొనుట, దధి, క్షీర, మధుర పదార్థయుక్త సుభోజనము రజితపాత్రలలో భుజించుట, తలచిన కార్యములలో జయము, నీటిమీద ప్రయాణము, తెల్లనివస్తువులు కొనుటమొదలైన యోగములు కలుగును. ప్రత్తి, దూది, నూలు, బట్టలు, వెండి, బియ్యము: ద్రవపదార్థ జన్యముల క్రయ విక్రయములలో వర్తకులకు లాభము. కవులకు గాయకులకు కళాకారులకు నటనటులకు మేలుగా వుంటుంది. విద్యార్థులకు మంచి కాలము. 1, 2 అధిక ఖర్చులు, ఆందోళన.

* ఆశ్రేష [డీ, డూ, డే, డో] *

ఈవారము ధనధాన్యవృద్ధి. కృషి మూలకముగా లాభము వివాహాది శుభకార్యములలో పాల్గొనుట, ఇష్టవస్తులాభము, పరోపకారంవల్ల కీర్తివంటి రాజయోగములు కలుగును. విద్యార్థులు వినోదములలో పాల్గొన్నా చదువుబాగా సాగుతుంది. విలువగల వస్తువుల క్రయవిక్రయాలలో వర్తకులకు రెట్టింపు లాభము. కవులకు గాయకులకు, కళాకారులకు యోగకాలము. ఆప్తులతో విందు, వినోదము.

* మఖ [మా, మీ, మూ, మే.]

ఈవారము మీకు కార్యభారము ఎక్కువ రాబడి తక్కువ. గృహావసరములు తీరక కలతలు, ఆరోగ్యము సరిగాలేని సూచనలు కనపడగానే ఔషధచికిత్స పొందవలసిన మేలు కాకుండా గ్రహశ్రేష్ఠుడైన రవికి శాంతి చేయించుటమేలు. ఉద్యోగస్థులకు కొత్త సమస్యలు, వర్తకులకు ఆందోళన. 27, 28 పితృవర్గ సహాయము, ధనలాభము. ప్రయాణము. 1, 2 న ఆరోగ్యభంగం.

* పూర్వఫల్గుణి (పుబ్బ) *
[మో, టా. టీ, టూ.]

ఈవారము మీకు మిశ్రమయోగము. మొదట్లో నిరాశగావున్నా మిత్రసహాయమువల్ల కార్యలాభము పొందుతారు. ధనలోపమువల్ల ఆందోళన. ఉద్యోగస్థులకు ఏమంత బాగుండదు. విద్యార్థులకు బద్ధకమువల్ల చదువుసాగదు. ఆప్తుల ఆరోగ్యము ఆందో

ఈ వారము ధరలు:

నూలు, వస్త్రములు:- తగ్గుదలలో వుంటును.
నూనెదినుసులు:- స్వల్పముగా తగ్గును.
ఆహారధాన్యములు:- కొద్దిగా పెరుగును.
బెల్లము, పంచదార:- చింతపండు:- మార్పు లేదు.
పప్పుదినుసులు:- మార్పు లేదు.
వెండి, బంగారము:- నిలకడగా వుండును.

జన్మనక్షత్రమును బట్టిగాని, జన్మనక్షత్రము తెలియనివారు నామనక్షత్రము (వారివారి పేర్ల ననుసరించి పేరు మొదటియక్షరము)ను బట్టిగాని ఫలితాలు తెలుసుకోనునది. కృష్ణుడను పేరునకు మృగశిరానక్షత్రమును, వాష్ణే ను పేరునకు స్వాతియు, శ్రీధరుడను పేరునకు చిత్తయును, క్షేత్రపాలుడను పేరునకు హస్తయును, భీముడు, భైరవుడు అనే పేర్లకు పూర్వాషాఢయును చూచుకోనునది.

శన కలిగిస్తుంది. వారములో అవయోగములు వున్నా మిత్రసహాయము. కార్యసిద్ధి విదేశీయుల పరిచయము. విచిత్రవస్తు సంపాదన వంటి శుభయోగములుకూడా వుంటవి.

* ఉత్తరఫల్గుణి (ఉత్తర) *
(టే, టో, పా, పీ)

ఈ వారము మీరు సహాయము పొందదలుచుకున్న వ్యక్తిమూలముగా కార్యహాని పొందుతారు. ధనాభావం కూడా ఎక్కువ ఇంట్లో వారి ఆరోగ్యము ఆందోళన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక చింతవల్ల దైవముపై భారమువేసి కార్యలాభము పొందుతారు. ఉద్యోగస్తులకు ఒత్తిడి, వ్యాపారస్తులకు నిరాశ విద్యార్థులకు మంచికాలముకాదు. పుణ్యక్షేత్ర సంచారము, దేవతాదర్శనము, విచిత్రములను చూచుట జరుగును. వారమంతా అవయోగ, శుభయోగ మిశ్రమముగా వుంటుంది.

* హస్త [పూ, ష, ణా, ఠ] *

ఈ వారము మీకు అనుకూలతకన్న ప్రతికూలత ఎక్కువ. యత్న కార్యములు ఎక్కువ శ్రమతో ఫలిస్తాయి. కోర్టుదావాలు అనుకూలిస్తాయి. ఇతరులకు సహాయము చేయబూని ఫలించక నిందలు పొందుతారు. ఇచ్చిపుచ్చుకోవడములో వివాదములు కలుగుతాయి. ఉద్యోగస్తులకు అధికారుల అనాదరణ, తోటివారి సహకారము వుంటాయి వర్తకులకు వారమంతా నిరాశ, వారాంతమున మేలు. 1 2 భార్య అనారోగ్యముచే ఆందోళన విద్యార్థులు పరీక్షలలో తప్పుతారు.

చిత్త [పే, పో, రా, రీ]

ఈ వారము ఎన్ని ఆటంకములు వచ్చినా పట్టుదలతో ప్రయత్నించడంవల్ల కార్యసిద్ధి అవుతుంది. ఆశించిన సొమ్ము సమయానికి అందక అప్పు చేస్తారు. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. రసాయనిక శాస్త్రజ్ఞులకు లోహ రంగుల వ్యాపారస్తులకు కష్టముతో కూడినలాభము గనుల యజమానులకు, యంత్రములు నడుపు నిపుణులకు ఇంజనీరింగు ఉద్యోగులకు మేలు కాలము.

* స్వాతి [రూ, రే, రో, తా]*

ఈ వారము మీకు యోగకాలము. బంధు సహాయము అధికారుల సహాయము కలుగుట చేత అన్ని చిక్కులువీడి కార్యసిద్ధి అవుతుంది. ఆదాయము వృద్ధి పొందుతుంది. శాస్త్ర ప్రసంగాల్లో పాల్గొంటారు. కవులు నూతన రచనలు చేస్తారు. బంధువుల క్షేమవార్త తెలిసి సంతోషము పొందుతారు. విద్యార్థులకు ఉత్సాహముగా వుంటుంది. గణిత శాస్త్రజ్ఞులకు కవులకు, శిల్పులకు, నటీనటులకు మేలుకాలము.

* విశాఖ [తీ, తూ, తే, తో] *

ఈ వారము మీకు మంచి భాగ్యయోగము. అనుకున్న డబ్బు చేతికి వస్తుంది. ఇబ్బందులు తీరుతవి. దావాలలో గెలుపు పొందుతారు. పిల్లల అభివృద్ధికి చేసే ప్రయత్నాలు ఫలిస్తవి. విజ్ఞానాభివృద్ధి కలుగుతుంది. విద్యార్థులు పరీక్షలలో నెగ్గుతారు. న్యాయస్థాన ఉద్యోగులకు, న్యాయవాదులకు, పండితులకు, ఉపాధ్యాయులకు మేలు కాలము.

* అనూరాధ [నా, నీ, నూ, నే *]

ఈ వారము మీకు యోగదాయకము. ధనయోగము వుంటుంది. సంగీత సభలు, కవితాగోష్ఠివంటి వినోదాలలో పాల్గొని మృష్టాన్న భోజనము వెండి పాత్రలలో చేస్తారు. శుభకార్యములలో పాల్గొంటారు. నూలు, బట్టలు, బియ్యము, వెండి, వస్త్రవర్తకులకు లాభము. విద్యార్థులు ఉత్సాహంగా చదువుకుంటారు. కవులకు గాయకులకు, కళాకారులకు నటీనటులకు మేలుగా వుంటుంది.

* జ్యేష్ఠ [నో, యా, యీ, యూ,] *

ఈ వారం కూడా మీకు గతవారంవలె నే యోగదాయకముగా వుంటుంది. అసంపూర్తిగా వుండిపోయిన పనులు లాభదాయకముగా ముగుస్తవి. శుభ, పుణ్య కార్యాలలో పాల్గొంటారు. నూతన గృహ నిర్మాణమునకు ప్రయత్నిస్తారు. ఉద్యోగస్తులకు హోదా పెరుగుతుంది, వర్తకులకు విలువగల వస్తువుల క్రయవిక్రయములలో ఎక్కువ లాభము. వారమంతా శుభయోగములతో కూడివున్నా వారాంతమున కుటుంబ కలహముచే ఆందోళన కలుగుతుంది. స్త్రీలతోనూ, మిత్రులతోనూ విందు వినోదము.

* మూల [యే, యో, బా, బీ] *

ఈ వారము రాబడి తక్కువ. ఖర్చులు ఎక్కువ. గృహావసరములు తీరక స్పర్ధలు వస్తాయి. అనారోగ్య సూచనలు కనబడగానే ఔషధ చికిత్స పొందడము, రవికి శాంతి చేయించడము మంచిది. ఉద్యోగస్తులకు కొత్త సమస్యలు. వర్తకులకు ఆందోళన.

★ నక్షత్రఫలితాలు ★

విద్యార్థులకు చదువు సరిగా జరగదు. వారమంతా భయాందోళనలతో కూడివున్నా పితృవర్గ సహాయము, కార్యలాభము కలుగుతవి.

*** పూర్వాషాఢ [బూ, ధ, భా, ఢా]***

ఈ వారము నిరాశగావున్నా మిత్రసహాయమువల్ల కార్యలాభము అవుతుంది. ఇంట్లో వున్నవారి అనారోగ్యమువల్ల ఆందోళన కలుగుతుంది. ఉద్యోగస్తులకు స్వల్ప అనుకూలత. వర్తకులకు వారాంతమందు లాభము. వారమంతా ఉద్రేకముగా వుంటుంది. విదేశీయుల పరిచయము. అపురూప వస్తుసంపాదన కలుగుతాయి. 1, 2 అధిక ఖర్చులు. మనోవ్యధ. విద్యార్థులు పరీక్షలలో తప్పుతారు.

ఉత్తరాషాఢ [బే, బో, జా, జీ]
(మో, టా, టీ, టూ)

ఈ వారము మీకు మిశ్రమయోగము. ఆశించిన సహాయము లభించక, అవసరములు తీరక ఆందోళన కలుగుతుంది. అయినప్పటికీ దైవానుగ్రహమువల్ల కష్టములు గడిచి కార్యసిద్ధి పొందుతారు. ఉద్యోగస్తులకు అధికారుల అనాదరణ. వర్తకులకు చాంచల్యము. పూజ్య పురుషుల సాంగత్యమువల్ల మనోవికాసము కలుగుతుంది. వారమంతా అశాంతిగావున్నా నష్టద్రవ్యలాభము పొందుతారు. 1, 2 అధిక ఖర్చులు.

*** [శ్రవణము జూ, జే, జో, ఘా] ***

ఈ వారము అనుకూలతకన్నా ప్రతికూలత యెక్కువ. ఇచ్చి పుచ్చుకునే పట్ల వివాదాలు వచ్చి మనోవ్యధకలుగుతుంది. కొత్త వ్యవహారములు అనుకూలించినా అమిత ఖర్చులవల్ల ఆ సంతోషము వుండదు. భార్యకు అనారోగ్యముకలిగే సూచనలున్నవి. మినుములు, కొర్రలు, రాగులు, ఉప్పు, నువ్వులు నూనె వ్యాపారస్తులకు లాభయోగము. ఇతర జాతుల వారివల్ల గౌరవము కలుగుతుంది. 1, 2 భార్యకు అనారోగ్యము, బంధువుల రాక, అధిక ఖర్చులు.

*** ధనిష్ఠ [గా, గీ, గూ, గే] ***

ఈ వారము ఎంత ప్రయత్నించినా యత్నకార్యములకు ఆటంకములు కలుగుతునే వుంటవి. అయిననూ పట్టుదలతో యత్నించి కార్యలాభము పొందుతారు. సోదర సహాయంవల్ల ఒడిదుడుకులు సర్దుకుంటాయి దెబ్బలుతగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. గనుల జయమానులకు, లోహ, ఖనిజ వ్యాపారస్తులకు, పోలీసు శాఖ ఉద్యోగులకు మేలుకాలం 1, 2 న ప్రమాద సూచన, అధిక ఖర్చులు.

శతభిషం [గో, సా, సీ, సూ]

ఈవారము మీకు యోగకరము. ప్రయత్నించిన పనులు నెరవేరుతవి. ధనలాభము కలుగుతుంది. ఈశాన్య దిక్కునుండి క్షేమవార్త తెలుస్తుంది. శుభకార్యములలో పాల్గొంటారు. బంధుదర్శనము కలుగుతుంది. గణిత జ్యోతిషశాస్త్ర చర్చలు జరుపుతారు. ప్రత్తి, దూది, నూలు, బట్టలు, ఇత్తడి, కంచువర్తకులకు లాభదాయకము. కవులకు, శిల్పులకు, నటీనటులకు మేలుకాలము. 27, 28 కార్యసిద్ధి. 1, 2 అధిక ఖర్చులు.

*** పూర్వాభాద్ర [సే, సో, దా, దీ]***

ఈ వారము మీకు శుభయోగము. ఆశించినసొమ్ము చేతికివస్తుంది. ఇంట్లో శుభకార్యాల ప్రయత్నములు చేస్తారు. పుణ్యకార్యాచరణ, ప్రభుత్వ సన్మానము, శాస్త్రచర్చలు జరుగుతవి. విద్యార్థులు కొత్త యాలు నేర్చుకుంటారు. న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు మేలుగా వుంటుంది ఇంట్లో వున్నవారి అనారోగ్యమువల్ల కలిగిన ఆందోళన తొలగుతుంది. పిల్లల లాభక్షేమములకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

ఉత్తరాభాద్ర [దూ, శం, ఝా, థ]

ఈ వారము మీరు తలపెట్టిన పనులలో జయము పొందుతారు. నీటిపై ప్రయాణము చేయవలసివస్తుంది. బంధుమిత్రులతో వినోదములలో పాల్గొని మృష్టాన్న భోజనము చేస్తారు. విద్యార్థులు ఉత్సాహముగా చదువుకుంటారు ప్రత్తి, దూది, నూలు, బట్టలు, వెండి, బియ్యము, ద్రవపదార్థ జనిత వస్తువులు క్రయ విక్రయములలో వర్తకులకు లాభము. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు మేలుకాలము.

*** రేవతి [దే, దో, చా, చీ] ***

ఈ వారము మీకు యోగప్రదము. ధనధాన్యవృద్ధి కలుగుతుంది. వివాహాది, కార్యాలోచనలు ఫలప్రాప్తి పొందుతాయి. ఇమ వస్తులాభము పరోపకారమువల్ల కీర్తి కలుగుతవి. విద్యార్థులకు చదువు బాగా సాగుతుంది. ఖరీదైనవస్తువుల క్రయ విక్రయములలో వర్తకులకు లాభము ఎక్కువ. వాహనయోగము కలుగుతుంది. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము. ఉద్యోగస్తులకు హోదా పెరుగుతుంది. 1, 2 కుటుంబకలహము. ★



వనితా లోకం



వేదకాలంనాటి వివాహాలు

వాడ్రేవు భానుమతిదేవి

ఈనాడు జరిగే పెళ్ళిళ్ళు-ఆ పద్ధతి చూసిన వారికి ఒకనాటి, వేదకాలంనాటి వివాహాలూ, సంప్రదాయాలూ ఎంతో చిత్రంగా కనిపిస్తాయి. ఇంక ఈ ఢిల్లీలాంటి పెద్ద నగరాలలో పెళ్ళిళ్లు జరిగే పద్ధతి, చూసేవారికి మరీ విడ్డూరంగా కనబడుతుంది. అబ్బాయీ, అమ్మాయీ ఎక్కడో, ఎలాగో కలుసుకొని ప్రేమించుకొన్నాక; లేక తల్లిదండ్రులే పిల్లను నిశ్చయించినాక ముహూర్తం సమయానికి గంట ముందుగా ఇంటిముందు ఒక షామియానా వేయించి, సినీమా రికార్డుల మోతతో; టికప్పుల రణగొణతో అరగంటలో కథ యావత్తూ ముగించేస్తారు. ఆ తర్వాత ఒక్క పిట్టకూడ కనబడదు.

ఆనాటి వారిపద్ధతులు వేరు; సంప్రదాయాలు వేరు. ఉభయపక్షాలవారి కుటుంబ సంప్రదాయాలు; ఆర్థిక స్థితిగతులు మొదలైన వివరాలు సంపూర్ణంగా పరిశీలించి కాబోయే వరుడు విద్యావంతుడు, బుద్ధిమంతుడు అవునో కాదో చూసేవారు. ఏమంటే విద్యాభ్యాసం పూర్తిఅయిన తర్వాతనే వివాహప్రయత్నాలు జరిగేవి.


వధువుకు సంబంధించి ఎన్నో విషయాలు చూసేవారు. అవయవాలన్నీ సక్రమంగా వుండాలి. మొఖకవళికలు ఆకారంలో వుండాలి. అలా వుంటే ఆమె ఆరుగురు సత్ పుత్రులను కంటుందట. సౌకుమార్యం, సౌందర్యం, సౌశీల్యం గలిగి నేత్రానందకరంగానూ, మనసుకు ఆహ్లాదంకలిగించేదిగానుకూడా వుండాలి. అతిగా నిద్రపోయేది గాని, రోగపీడితురాలుగాని, అస్తమానూ ఏడుస్తూ కూర్చునేదిగాని, ఒకసారి ఇల్లు విడిచిపోయినదిగాని, గూనిదిగాని, ఒకసారి మరొకరికి నిశ్చయమైనదిగాని, ఎల్లప్పుడూ బంధుమిత్రులతో కబుర్లుచెబుతూ కాలక్షేపం చేసేదిగాని వధువుగా ఎన్నుకొనబడరాదు. ఇంతేగాకుండ వరుని వయసుకు ఇంచుమించు సమానంగా వుండేదిగాని, అందంగా, చలాకీగా వుండే చెల్లెలుగలదిగాని వధువుగా పనికిరాదు. నదులపేర్లు గాని, నక్షత్రాలపేర్లుగాని తమపేర్లుగా గలవారు కూడ అనర్హులే. వీటన్నిటికీ మించి ఆమె రజస్వల కాకూడదు.

ఇవన్నీ గమనించిన తర్వాత కులగోత్రాదులు, గత పదితరాలుగా వారి కుటుంబ సంప్రదాయం అదిచూచి సంబంధం నిశ్చయించేవారు. ఇంత వివరంగా ఇవన్నీ చూసే అవకాశం లేనప్పుడు మరొక విచిత్రమైన పద్ధతి ఆచారంలో వుండేది. దేవాలయం, నాగటిచాలు, చెరువు, పశువులశాల, మొగసాల, జూదరిగృహం, శ్మశానం, బీడుభూమి-ఈ ఎనిమిది స్థలాలనుండి చిన్న చిన్న మట్టిముద్దలు తెచ్చి, వీటన్నిటినుండి కొంచెం కొంచెం తీసి వేరే ఒక ఉండగా చేసి ఈ తొమ్మిది మట్టిఉండలు పిల్లముందు ఉంచాలి. ఆమె తీసేవుండ మొదటి నాలుగు స్థలాలలో ఏదో చోటనుండి అయితే ఆమెను గ్రహించవచ్చునట. దేవాలయ ప్రాంతపు మట్టి ఆమెతీస్తే; మణిపూసలాంటి సంతానం పొందుతుందని; నాగటిచాలు మట్టితీస్తే ఆమెకోసమైన వారియింటి భూములు రెండుపంటలు ఇవ్వగలవనీ; చెరువు మట్టితీస్తే సర్వసంపదలూ పుష్కలంగా లభింపజేస్తుందనీ, గోశాలమట్టి తీస్తే పశుసంపద సమృద్ధిగా తెస్తుందనీ, ఆనాటివారు విశ్వసించేవారట. వరునితండ్రి, ఇతర పెద్దలు ఈవిధంగానూ, ఇలాంటివే ఎన్నోయితర సూక్ష్మాలు ప్రయోగించిన్నీ వధువుని నిశ్చయించేవారు. కొన్ని సందర్భాలలో వధువును వరునికి చూపించడం కూడ కద్దు. ఆతర్వాత ఈనాడు తాంబూలాలు పుచ్చుకొనేట్లు 'ఆవాప' మనబడే కంకణ ప్రదానము, హోమకాండ జరుపబడేది.

శిశిరఋతువు మినహాయించి మిగతా అన్ని కాలాలూ వివాహానికి తగినవే ముఖ్యంగా ఉత్తరా ఫల్గుణి, (రాముడి పెళ్ళి జరిగినవేళ) ఉత్తరాషాఢ నక్షత్ర దినాలలో అయితే మరీ శుభప్రదమనేవారు. ముహూర్తంనాడు వధువు అభ్యంగన స్నానం చేసి, పరిమళద్రవ్యాలు పూసుకుని మిలమిలలాడుతూ మెరిసేది. ఇంద్రాణి మొదలైన దైవతలను పూజించి, స్నాతకవ్రతం ముగించుకొని ఊరేగింపుగా వచ్చేవాడు, వరుడు. నూతన వస్త్రాలు సమర్పించి వరుడు వధువు కళ్ళకు ఒక లేపనం పూసేవాడు. ఆతర్వాత ఒక అద్దం ఒక తూలిక, మూడు పోగులున్న చిన్నదారం ఆమెకిచ్చి, ఇప్ప పూలమాలను ఆమెనడుముకు కట్టేవాడు. అటుపిమ్మట కన్యాప్రదానం; హోమం—ఈనాటికీ సాంప్రదాయికంగా జరిగే వివాహాలలో మనవారు జరిపించే తతంగమంతా నడిచేది.

పాణిగ్రహణ సమయంలో వరుడు తన కుడిచేతితో వధువు కుడిచేతిని స్పృశించి "నేను సామం—నీవు ఋక్కు; నీవు భువి,—నేను దివి" అని ఉచ్చరించి, ఆమెతో సహా స్థేయజలానికి ప్రదక్షిణం చేసేవాడు. మగ





చోళీపై:

కౌతా ప్రియంవద
(విజయవాడ)

టేబుల్ క్లాత్ పై:

వేదకాలంనాటి వివాహాలు

సంతానము కావాలనుకుంటే అప్పుడు అతడు ఆమె బొటనవ్రేలు, ఆడసంతానం కావాలనుకుంటే ఇతరవ్రేళ్లు; ఆడ, మగ సంతానం కావాలనుకుంటే చేయి అంతానూ స్పృశిస్తాడు.

ఈ తంతు ముగిశాక 'సప్తపది' అనే ముఖ్యవిధి. ఈ తరవాతగా దంపతులిద్దరూ "ప్రథమపాదానికి సత్త్వము; ద్వితీయానికి బలము; తృతీయానికి సంపద, చతుర్థానికి సౌఖ్యము, పంచమానికి పశుసంపద, షష్ఠమానికి దీర్ఘాయువు; సప్తమానికి స్నేహసంపద" అని మంత్రం పఠిస్తూ ఏడు అడుగులు వేసేవారు. ఆ తర్వాత పురోహితుడు వారిమీద తీర్థజలం చల్లి వారిని ఆశీర్వదించేవాడు. ఆ రాత్రి అరుంధతీనక్షత్ర దర్శనం అయినాక, భర్త, పిల్లలు సుఖంగా వున్న ఒక పెద్దముత్తయిదువ ఇంట్లో వధువు మకాం చేయవలెనట కూడా.

ద్వాదశాదిత్యులలో ఒకడైన పూషుని (సూర్యుని) స్తుతించి వరుడు వధువుని తీసుకుని రథంమీద తనగృహానికి బయలుదేరతాడు. తనవారి కానుకలుగా గుర్రాలు, పశువులు, ధన, కనక, వస్తువాహనాలు వధువు తనవెంట తీసుకుని వెడుతుంది. సలక్షణంగా గృహంలో అడుగుపెట్టిన కోడలు సర్వసంపదలూ తెస్తుందని ఈనాటికీ మనలో ఉన్న విశ్వాసం ఆ నాటిదే. అత్తవారింట కాలుపెట్టినది మొదలు ఆమె యింటి యజమానురాలు; సేవక జనంమీద పెత్తందారిణి; చిన్నవారైన మరదులు, ఆడబిడ్డలపైకూడా ఆమెదే అధికారం. యథార్థంగా గృహసంబంధమైన సర్వవిషయాలపై ఆమెదే సర్వాధికారం. తర్వాతి కాలాలలో ఆమెకు అన్యాయం జరిగినా వేదకాలంనాటికి స్త్రీ తనభర్తతో వైదిక ధర్మకార్యాచరణంలో పాల్గొనేది. ఈ నాటి వరకే అనాటకూడా, కన్యగా ఆమెతండ్రి వద్ద స్త్రీగా, ఆమె భర్తవద్ద, ఏ కే నా అశుభం జరిగితే అయినవైపు వారిపంచనే ఆమె జీవించవలసి వచ్చేది.

మనకు లభ్యమయ్యే గ్రంథాలలో సర్వసామాన్యంగా తెలిసేవిషయాలివి. వీటికి భిన్నంగా కొన్ని సంప్రదాయాలు అమలులో ఉండవచ్చును. నేడు మనలో వివాహ సంప్రదాయాలు ఒక ప్రాంతానికీ, మరో ప్రాంతానికీ ఒకే ప్రాంతంలోని వివిధప్రదేశాలలో ఎలాగు భేదిస్తున్నాయో అలాగునే ఆనాడూ వుండవచ్చును.

అయినే వివాహము, పవిత్రవివాహ బంధమూ అంటే ఆనాటివారికి ఉండిన భావాలు, విశ్వాసాలు ఈనాటివారిదగ్గరికి వచ్చేసరికి సన్నగిలి, పాశ్చాత్య నాగరికతా ప్రభావంవలన విడాకులు ఇచ్చుకోవడం మొదలైన ఆచారాలు ప్రబలి; అవి చట్టబద్ధమలవుతున్నవి. మరి కొన్నాళ్ళు గడిస్తే కొన్ని పాశ్చాత్య దేశాలలో లాగ 'కాంట్రాక్టు పెళ్ళిళ్ళు' మన సమాజంలో కూడ ప్రబలవచ్చునేమో! ★

హైదరాబాద్ లో హోళీ

ఇంతవరకూ హోళీపండుగనుగురించి వినటమేగానీ, చూడటం జరగలేదు. మొన్న హోళీ చూడటమే గాకుండా అందులో పాల్గొన్నాగూడాను. ఆ రెండు రోజులూ చాలా సంతోషంగా గడిచాయి. చాలామందికి ఈ పండగనుగురించి తెలియదుగాబట్టి వ్రాస్తున్నాను.

మార్చి 24, 25 తేదీలలో ఇక్కడ హోళీపండుగ బ్రహ్మాండంగా జరిగింది. తెలిసినవాళ్ళ ఇళ్లకు వెళ్లి అలసిపోయేదాకా హోళీ ఆడి, మిఠాయితిని, ముఖంనిండా వంటినిండా రంగులతో చేరుకొన్నారు. ఆరోజూ, మర్నాడూ ఎటు చూసినా ఆనందం సంతోషం వెల్లివిరిసింది.

మా ఇంటిప్రక్కనే ఒక బెంగాలీ కుటుంబం ఉన్నది! వాళ్లమ్మాయి షీలా నాకు అంతకితమే దోస్తు అయింది. వాళ్ళ వాకిట్లో ప్రత్యేకం హోళీకోసం ఒక హౌజ్ కట్టించారు. అది అంతా రంగునీళ్లతో నింపేవారు. హైదరాబాదులో పూర్వం హోళీనాడు చాలా అత్యాచారాలు జరిగేవట. ఆడ-మొగ విచక్షణలేకుండా ప్రతివాళ్ళనీ పట్టుకొని రంగులు పులమటం, తీసుకెళ్లి హౌజులో ముంచటం చేసేవారట. ప్రభుత్వం ఆ విషయంపై తగుశ్రద్ధ తీసుకోవటంవల్ల అల్లరులు ఇప్పుడు జరగటంలేదని మా ఇంటివాళ్లు చెప్పారు.

ఉదయం ఎనిమిదయేసరికి పిల్లలు వంటినిండా రంగులతో సీసాలు పట్టుకొని ఆడటం మొదలుపెట్టారు. మా ఇంటివాళ్ల పిల్లలు కూడా బయటకు పరుగెత్తారు. నేను మా వాకిట్లో కూర్చుని చూస్తున్నాను. ఒక అబ్బాయి అడిగాడు నన్ను "బెహెన్! హోళీఖేల్ తీ?" (హోళీ ఆడతావా అని) "నహీఁ భయ్యా! మైఁ నై ఖేల్ తీ!" అని చెప్పాను. వాళ్లు వెళ్లిపోయారు దూరంగా ఆడుతున్నారు. పక్కింటి షీలా పిలిచింది. ఎందుకో అని వెళ్లేసరికి వెనకనుంచి వచ్చి ముఖంనిండా రంగు పూసింది. ఇంకేం చెయ్యాలి. ఆ అమ్మాయి నలుగురు తమ్ముళ్లూ రంగులతో నిండిన సీసాలన్నీ నామీద గుమ్మరించి నా బట్టలు తడిపేశారు. నాకు సరదా అనిపించింది వాళ్ళ దగ్గర సీసాలు లాక్కుని నేనూ కాసేపు ఆడాను. తర్వాత షీలా అంది "ఓ ఘర్ జాకర్ ఖేలేంగే?" అని. (ఆ అమ్మాయికి తెలుగురాదు.) నాకు ఉషారుగా ఉంది. సరే పదమన్నాను. మేమిద్దరం చెరో రెండు సీసాలు రంగుతో నింపుకొని ప్రక్కనేవున్న ముస్లిముల ఇంటికి వెళ్లాము. హోళీ ఆడటం ఒక చిన్న యుద్ధంలాంటిది. యుద్ధంలో లాగానే ఎవరి కెక్కువబలముంటే వాళ్ళు రెండోవాళ్ళమీద రంగుపోసి తడిపేస్తారు. ఆ ముస్లిముల ఇంట్లో ఎనమండుగురు అమ్మాయిలు ఉన్నారు. మేమిద్దరం. పైగా నాకు కొత్త. కాసేపాటికి

నండూరి రాజ్యలక్ష్మి

సరికి ఆయాసం వచ్చింది. నలుగురమ్మాయిలు నన్ను పట్టుకొని ఇష్టం వచ్చినంత రంగు గుమ్మరించేశారు. ఇంక నేను ఆడలేకపోయాను. ఇంటికొచ్చేశాను. నేను కుంకుడుకాయలతో రుద్దితేగానీ, ఆ రంగు వదలలేదు. ఆరోజు భోజనం చేసేసరికి ఒంటిగంట అయింది. అప్పటిదాకా ఆ రోడ్డుమీద పోతున్న అందరిమీద రంగులు జల్లారు.

సాధారణంగా ఆరోజు ఎవరూ మంచి బట్టలు వేసుకోరు. ఎండగా ఉండటంవల్ల భోజనాలు చేయడానికి అందరూ ఇళ్ళకి వెళ్లారు. ఆ మధ్యాహ్నం హోళీ రంగులు ఇంకా ఆరక రంగులూ వేసుకొని పాడుకుంటూ వచ్చి డబ్బులు వసూలు చేసుకొన్నారు అడుక్కొనేవాళ్ళు. 'హోళీ ఆయా, హోళీ ఆయా' అన్న పాట ఎక్కువగా పాడారు.

తిరిగి మూడయేసరికి సీసాలతో బయలుదేరారు. పిల్లలేగాదు పెద్దవాళ్లుగూడాను. ప్రొద్దున వెళ్ళనందుకే వాళ్ళ కోపం అయింది. అందుకని షీలా పిలిచినా వెళ్లలేదు సాయంత్రం. కిటికీ దగ్గర కూర్చుని, వాళ్ళు చూడనప్పుడు వాకిట్లోకి వచ్చి, చూస్తున్నాను

ఆరోజు. అంటే హోళీనాడు ఒకరిని ఒకరు హోళీ ఆటకి ఆహ్వానించుకొంటారు. వాళ్ళు వస్తారు. పెద్ద పెద్ద కూజాల నిండా, సీసాల నిండా రంగులు తీసుకు వస్తారు. కొన్ని పాతబట్టలు లాంటివి కట్టుకొస్తారు. ఎందుకంటే ఆ రంగులు త్వరగాపోవు, ఆ తర్వాత...ఆడ



వనితా వాణి

"సంగీతం నేర్చుకోవాలంటే" వ్యాసం ఎంతో బాగుంది. వారు చెప్పినట్లు సంగీతం ఆనందాన్ని తన్మయత్వాన్ని కలిగించేటట్లుండాలి కాని హాస్యాస్పదంగా ఉండరాదు. కంఠం బాగా ఉండి అభిరుచి ఉంటే శ్రద్ధగా ప్రత్యేకకృషి సల్పటం బాగు. అంతే కాని ఏదో బ్రహ్మగుంజనుండి అవుగుంజవరకన్నట్లు ఎటూ కాని హంగామా నిష్ప్రయోజనమే కాక అభాసుకూడా.

అభిరుచి ఉండి కంఠం సరిగా లేకపోయినా ఏది నా బుల్ బుల్ తరంగ్ వంటి వానిపై తేలికసంగీతం అభ్యసించి ఆనందించవచ్చు.

అనవసరంగా పెద్దప్రయత్నాలు తలపెట్టి అర్థాంతరంగా ముగించినదానికన్న అసలు మర్యాదగా ఊరుకోవటం ఉత్తమమని నా భావన.

అభిరుచి లేనిపిల్లలపై తలిదండ్రులు తమ ఆడంబరంకై సంగీతం రుద్దటం కూడా రచయిత్రి సూచించిన హాస్యాస్పద సంఘటనలకు కారణమేమో కొంతవరకు!

భండారు సరోజ (ఖమ్మంమెట్టు.)

* * *

"సంగీతము నేర్చుకోవాలంటే" అనే వ్యాసము శ్రీ వెలిదండ్ల లక్ష్మీనరసమ్మగారు చాలా బాగా రాశారు. సంగీతమంటే అసలు అర్థం తెలియకుండా సంగీతంలో వుండే స్వరస్థాన్ని పోగొట్టుకుంటున్నారని వ్రాశారు. అదినిజమే. స్వరలీ స్వరాలు వచ్చిన దగ్గరనుంచీ కచేరీలు ప్రారంభించి సంగీతము నంగువుండే మాధుర్యాన్ని పోగొడ్తున్న కొంతమందికి, లక్ష్మీనరసరమ్మగారు బాగా బోధపరిచారు.

కె. లక్ష్మీరామకృష్ణ (బిలాస్‌పూర్)

* * *

టి. రామలక్ష్మిగారు వ్రాసిన మనకి కనిపించని మన అలవాట్లు అనే వ్యాసం చాలా బావుంది. నిజమే అలవాట్లు నలుగురిలో కూర్చున్నప్పుడు యింకా ఎక్కువ కనుపిస్తాయి. ఎవరి అలవాట్లగురించి వారు ఆలోచించుకునేందుకు దోహదంచేసిన రచయిత్రికి అభినందనలు.

వి. పద్మావతీదేవి (ఖమ్మంమెట్టు)

* * *

"మనకి కనుపించని మన అలవాట్లు"అన్న వ్యాసం చదివినాను. చాలా బాగుంది.

ఆకొండి వెంకటరత్నం (పిఠాపురము.)

* * *

"తీరని కోరికల పరివిల్లు" వ్యాసము చాల బాగుగా వున్నది. వారికి నా ధన్యవాదములు. ఎవరైన సోదరీమణులు "సెములిని" పెంచే విధానము తెలిసిన వ్రాయ ప్రార్థన. సెముళ్ళు చిలకలు మొ॥ పక్షులను పెంచు విధానము, వాటి ఆహారాది విషయములు వనితాలోకంద్వారా తెలుపమని నా ప్రార్థన.

కుమారి సంగీత (విజయవాడ.)

* * *

వేసవిలో సెగ్గడలు, చెమటపొక్కులతోపాటు, తేళ్లబాధకూడా ఉంటుంది. ఆ బాధ నివారణ విషయమై, నేనొక చిన్న సలహా ఇస్తున్నా. అప్పటికప్పుడు చెట్టునుండి కోసిన మామిడికాయకు పాలు కారును. ఆ పాలు, తేలు కుట్టినచోట పెట్టితే 10నిముషముల కల్లా తగ్గిపోవును. ఎచ్చట కుట్టినదో కూడా మనకు తెలియదు.

పి. నాగమణి (కాకినాడ.)

హైదరాబాదులో హోలీ

వాళ్ళు, మొగవాళ్ళూ అంతా రంగులు చిమ్ముకుంటూ, హౌజులోకి తోసుకొంటూ హోలీ ఆడతారు. అలా ఆడాక అందరూ తీరుబడిగా కూర్చుని చా, మిఠాయి తింటారు. ఆ ఇంటివాళ్ళే దోస్తులకీ హోలీ ఆడినవారికీ పంచిపెడతారు. అది అవగానే మళ్ళీ కాళ్లకి; ఇంకొకరింటికి వెడతారు. అట్లా ఆడి, ఆడి సాయంత్రానికి ఇంటికి చేరుకొంటారుట. ఇట్లా ఆడేటప్పుడు బద్ధవిరోధులైనా మాట్లాడుకొంటారు. సంతోషంగా పాటలు పాడుకొంటారు.

బెంగాలీలలో ఇంకొక పద్ధతికూడా ఉంటుందిట. ఇంటికివచ్చిన అతిథుల కంఠాన్ని ముందర "మనుసులోనిమాటా" అని కౌగలించుకొని, అరచేతిని ముద్దుపెట్టుకొని తర్వాత రంగులు చల్లుకుంటారుట. హోలీకి హైద్రాబాదులో ఉండటంవల్ల నేను అన్నీ ప్రత్యక్షంగా చూడగలిగాను. ఆ రోజల్లా మా అన్నయ్య బయటకు వెళ్ళలేదు. ఇంక తప్పక సాయంకాలం జడుస్తూ వెళ్ళాడు. ఒంటినిండా రంగులతో తిరిగి వచ్చాడు. ఆ సాయంకాలం ఊళ్ళోకి వెళ్లాము చూసిరావడానికి. ఆడపిల్లలం అవడం మూలాన మామీద ఎవరూ రంగులు పొయ్యలేదు. కానీ బజార్లన్నీ కోలాహలంగా ఉన్నాయి. ఎవరి బట్టలు చూసినా రంగులమయమే. ఉద్యోగస్తులు జడుస్తూ ఆఫీసులనుంచి వస్తున్నారు. గయినా బట్టలమీద పోస్తున్నారు. "క్షమా కీజియేజీ" అంటూనే పోస్తున్నారు. హోలీలోగూడా ఎంతో ఆనందం ఉందనిపించింది. ఆంధ్రుల రాజధాని హైదరాబాదులో హోలీపండుగ ఇట్లా గడించింది! ★



ఆంధ్ర మహాభారతము

ఆదిపర్వము - సప్తమాశ్వాసము

క. విమలము లయి లోకత్రిత,యమునఁ బ్రవర్తిల్లుమీ మహాగుణములు ని
త్యము విందు నారదప్రము,ఖమునీశ్వరసిద్ధసాధ్య గణములవలనన్.

క. మేరునగోత్తంసమహీ,భారధురంధరుల మిమ్ముఁ బాండవుల గుణో
దారుల ధీరుల నెఱుఁగని,వా రెవ్వరుఁ గలరె భరత వంశోత్తములన్.

వ ఏను మిమ్ము నెఱింగియు మీకు నగ్నిపరిగ్రహంబును బ్రాహ్మణసంగ్రహంబును లేమిం జేసి పరుసంబులు పలికితి మఱియును

ఉ. ఇంతులగోష్ఠి నున్న నరుఁ డెంతవివేకము గల్గెనేని య
త్యంతమదాభిభూతుఁ డగు ధర్మువు దప్పఁ బ్రియం బెఱుంగఁ డే
నెంతవివేకి నయ్యును సహింపక యింతులయొద్దఁ బల్కితిన్
వింతయె కామశక్తి యుడివింపఁగ శక్యమె యెట్టివారికిన్.

క. సురగరుడవిహోరగయ,క్షరాక్షసపిశాచభూత గంధర్వులు నో
పరు ధిక్కరింప బ్రాహ్మణ,పురస్కృతులఁ బుణ్యమతుల భూతలపతులన్.

సీ. అనవద్యవేదవేదాంగవిశారదు, జపహోమయజ్ఞప్రశస్తు సత్య
వచను విప్రోత్తము వర్గచతుష్టయ,సాధనసఖు సదా చారు సూరి
సేవ్యుఁ బురోహితుఁ జేసినభూపతి, యేలు నుర్వీతలం బెల్ల నిందు
బరలోకమునఁ బుణ్యపరులలోకంబులు, పడయుఁ జతుర్వర్గఫలము గూడ

ఆ. రాజ్య మదియు నుర్వరాసురవిరహితుఁ, డయినపతికిఁ గేవ లాభిజాత్య
శౌర్యమహిమఁ బడయ సమకూరు నయ్యతా,పత్యనిత్యసత్యభావ ముండ.

వ మీరు ధర్మానిలశక్రాశ్వినులవరంబునం బాండురాజునకుం గుంతికిం బుట్టినవారలు ధర్మవిదులరు వేదవేదాంగధనుర్వేద పారగుం డయిన భారద్వాజశిష్యుల రఖిలలోకహితులరుం గావునం బురోహితరహితుల రై యుండఁ దగదు.

ఆ. పాండుపుత్త్ర నీవు బ్రహ్మచర్యస్థుండ, వగుటఁ జేసి మన్మథార్తు నన్ను
నోడిచి తిందు రాత్రి యుద్ధంబు సేసి కా,మోపభోగనిరతుఁ డోటువడఁడె.

వ మఱియుఁ గామప్రవృత్తుం డయ్యును మహీపతి మహీసురవరపురస్సరుం డగునేని యెల్లయుద్ధంబుల శత్రుల జయించు

ఉ. వేదము వేదియుం గలుగు విప్రవరేణ్యుఁ డగణ్యపుణ్యసం
పాది పురోహితుం డయినఁ బాపము పొందునె భూపతిం బ్రతా
పోదయు గాన మీ రగుగుణోన్నతికిం దగ ధర్మతత్త్వసం
వేదిఁ బురస్కరింపుఁడు పవిత్రచరిత్రు మహీసురోత్తమున్.

తే. అనిన వానికినర్జునుం డనియె మమ్ము,ననఘ దాపత్యులనిపల్కి తతిముదమున
నేముకౌంతేయులము మఱి యెట్లు సెప్పు,మయ్య తపతి కపత్యుల మైన తెఱఁగు.

తపతి సంవరణోపాఖ్యానము

వ అనిన నర్జునునకు నంగారపర్ణు డిట్లనియె.

సీ. ఆదిత్యునకుఁ బుత్త్రి యనఘ సావిత్రికి, ననుజ యుత్తమలక్షణకోమలాంగి
తపతి యన్కన్యక ధవళాయతేక్షణ, యౌవనసంప్రాప్త యైన దానిఁ
జూచి యక్కన్యక సురుచిరగుణముల, కనుగుణుం డగు నిర్మలాభిజాత్యుఁ
బతి నెవ్విధంబునఁ బడయుదునో యని, తలఁచుచున్న యత్తపనుగుఱిఁచి

ఆ. భక్తిఁ దపము సేసెఁ బ్రభుఁడజామీఢనం,దనుఁడు భరతకులుఁడు ధర్మవిదుఁడు
సర్వగుణయుతుండు సంవరణుం డను,వాఁడు కృతజపోపవాసవిధుల.

చ. గగనమునందు నెందు నధిక ప్రభ నేను వెలుంగునట్టు లి
జ్జగతిఁ బ్రసిద్ధుఁ డై వెలుఁగు సంవరణుండ మదీయపుత్త్రికిం
దగుపతి వీని కిచ్చెద ము దంబున నీలలితాంగి నంచు మా
నుగ నెడ నిశ్చయించెఁ దపనుండు తదీయతపఃప్రసన్నుఁ డై.

వ అంత నొక్కనాఁడు సంవరణుండు మృగయావినోదార్థి యయి వనంబునఁ బరిభ్రమించి క్షుత్పిపాసాపీడిత పతిత
తురంగుండయి యేకతంబ పాదచారియై చని యొక్కపర్వతవనోద్దేశంబునందు

క. కనియె నొకకన్యఁ గోమల,కనక ప్రభ నిజశరీర కాంతి నుపాంతం
బునవృక్షలతావలిఁ గాం,చనమయముగఁ జేయు చున్న చంద్రనిభాస్యన్.

సంవరణుఁడు తపతిం జూచి మోహించుట

వ. కని యనిమిషలోచనుం డయి మనంబున నిట్లని వితర్కించె

సీ. త్రిభువనలక్ష్మి యేతెంచి యేకాంత మి, ట్లీలోకో యున్నది యివ్వనమున
గగనమణిప్రభ గగనంబునందుండి, యవనీతలప్రాప్త యయ్యె నొక్కొ
శంభుండు లావణ్య సద్గుణసముదాయ,మింద యిమ్ముగ సంగ్రహించెనొక్కొ
దీనియంగమునఁ బొం దినయివ్విభూషణ,శ్రీ యేమిపుణ్యంబుఁ జేసెనొక్కొ

ఆ. యమరకన్యయొక్కొ యక్షకన్యకయొక్కొ, సిద్ధకన్యయొక్కొ శ్రీసమృద్ధి
సర్వలక్షణ ప్రశస్తాంగి యిది దివ్య,కన్య యగు ననంత కాంతిపేర్మి.

చ. నెఱిగురులుం విలోలసిత నేత్రయుగంబును నొప్పుతెప్పవా
తెఱయును దీనియాననము తెల్వుఁ గరంబు మనోహరంబు నా
మొఱఁగినయంతనుండి నతి నిట్టిలతాలలితాంగిఁ జూచి యే
నెఱుఁగ సురేంద్రకన్యకలు నిట్టిరె రూపవిలాససంపదన్.

వ, అని వితర్కించుచు మదనకర్కశమార్గణ లక్షీభూతచేతస్కుం డయి తదీయగుణమయ పాశబద్ధుండునుంబోలెఁ
గదలనేరక తన్నివేశితచేతనుండునుంబోలెఁ దన్నెఱుంగక తద్రూపామృతపానంబున ననిమిషత్వంబునం బొంగిన
తన నయనంబులు దానియంద నిలిపి యక్కన్యక కిట్లనియె

ఆ. ఎఱుఁగఁ జెప్పు మబల యెవ్వరిదాన వి, ట్లేల యున్నదాన వేకతంబ
క్రూరవనమృగములు గ్రుమ్మరు చున్నయీ, విజనవిషమశైల విపినభూమి.

క. అని పలుకు చున్ననృపనం,దనునకు మఱుమాట యీక తామరసనిభా
నన మేఘమధ్యసౌదా,మనివోలె నడంగె దృష్టి మార్గము గడవన్.

వ, ఇట్లదృశ్య యయిన యక్కన్యకం గానక మానవపతి మానరహితుండయి మహీతలంబుపయిం బడి విలాపించుచున్న
నాతని నతియౌవనవిభ్రమోద్భాసిత నంగజాకారుంజూచి తపతియుం దానును మదనబాణబాధితయై తనరూపంబుఁ
జూపి మధురవచనంబుల నిట్లేల మోహగతుండవయి తని యడిగిన దానికి సంవరణుం డిట్లనియె.

సువర్ణచాలా మిశ్రమం

(25-వ పేజీ తరువాయి)

"సువర్ణ చాలా మిశ్రమం" అని ఓ లేహ్యం ఆయనక్కి అజీర్తే కదుటమ్మా..." అంటూ ఓడబ్బా తీసుకొచ్చి చూపించిం దావిడ.

బజార్లో ఆ మందులమ్మే అతన్ని కనుక్కోవడం సరోజినికి కష్టం కాలేదు. పట్నంలోకల్లా రద్దీ అయిన స్థలమేమో అతనికి బాగా బేరం తగిలినట్టుంది. చుట్టూ మూగిన ప్రజకి ఉపన్యసిస్తున్నాడు.

'.. అయ్యా దీని ప్రధానగుణం మలబద్ధాన్ని మాయం చెయ్యడమండి. కడుపునొప్పి ఉంటుంది; దీన్ని తింటే మరి కనిపించదండి. రాత్రులందు నిద్రఉండదు; ఇలాటి చెంచా ఒకటి పుచ్చుకుని యీ మాత్రం సేవించండి...'

'దీని పేరండీ?'

'చెప్తున్నానండి...అలా సేవిస్తే కొట్టేసినట్టు కమ్మని నిద్రపడుతుందండి. ఇంకా దీనిగుణాలు వివరంగా ఆ పేపర్లోఉన్నాయి. దీని పేరు సువర్ణ చాలా మిశ్రమమండి, బంగారమేగాక యిందులో ఇంకా చాలా చాలా కలిసివున్నందువల్ల...'

'అరరె! వైరి సమాసంచేశారే,' అని గుంపులో ఎవరో నవ్వారు.

మందులతను నవ్వుతూ 'అయ్యా మేం అజాతశత్రువులమండి. మాకు సమాసాలతో నయినా వైరం లేదు. అదీ గాక—చతుర కవిరాజ బిరుదాంకిత చరక విరచిత సువర్ణాది మిశ్రమములనే గ్రంథంలో దీని పేరు గూర్చి విశదంగా ఉందండి.. దీన్ని పెద్దవారూ పిల్లలూ కూడా వాడవచ్చును. పథ్యంలేదు. కావలసినవారు త్వరపడండి. కొద్ది డబ్బాలే ఉన్నాయి.దీని ఖరీదు ఒక్క రూపాయి మాత్రం. మీ పిల్లలకి బిస్కట్ల పొట్లం కొన్నపాటిలేదండి వారం రోజు లుంటాం. గుణం కనబడకపోతే డబ్బు వాపసుఇస్తాం.'

ప్రజలు కొంచెం ముంగుకు వచ్చారు.

అతను ఇంకొకటి తీసి చెప్ప సాగాడు: 'అయ్యా ఇది పరికించండి "భారతీ కచభార వర్ధకామృత"మని దీని పేరు. జబ్బు చేసిగాని మరోలాగాని శిరోజాలు తరిగి పోతాయి చూడండి. అలాటివారు అరచేతిలో ఆ మాత్రం నూనె వేసుగుని ప్రతిరోజూ తలకి మర్దనా చేసుగుంటే శరవేగంగా శిరోజాలెదుగుతాయి. జడవేసుగుంటే జెర్రి గొడ్డులా...'

'ఘోరం గురో! నడిరోడ్డుమీద ఆడదాని హత్య! కవితా కన్యకఖూనీ!' అని గుంపులో నవ్వులు:

'అయ్యా కొత్త ఉపమానాన్ని సృష్టించడం అపచారం అయితే "తాచులా" అనే చెప్పకుందాం. ఈ తైలం ఖరీదు సీసా ఒక్కంటికి రెండు రూపాయిలు. మూడు బుడ్లు ఒకేసారి తీసుకున్నవారికి మొత్తం మీద ఒకరూపాయి తగ్గిస్తాం.'

పిల్లలకోసం లేహ్యం కొనాలని దూరంగా నిల్చున్నదల్లా అతని తియ్యని కబుర్లువిని తనకి ఓ నూనెసీసాకూడా కొనుక్కుంటే బాగుండు ననిపించింది. అవును మరి, సరోజినికి జుత్తు ఊడిపోయిన దగ్గర నుంచి తల కొట్టేసినట్టుగా ఉంది. పిల్లల ఆరోగ్యం ఎంతో, తన అందమూ అంతే ఆ యిల్లాలికి.

మగాళ్లమధ్యకి వెళ్లడం ఎందుకని ఓ కుర్రాడి చేతికి డబ్బు ఇచ్చిపంపింది.

* * *

ఆ రాత్రి భర్తతిని లేచిన తర్వాత సరోజిని భోంచేస్తూంటే 'ఇవెక్కడివో?' అంటూ సరోజిని కొన్న లేహ్యం, తలనూనెలు పట్టుకు వంటింటిదగ్గర కొచ్చాడు చంద్రయ్య.

'ఇవ్వాళ బజార్లో కొన్నానండి. మంచి గుణం యిస్తాయని సుబ్బమ్మగారు చెప్పింది.'

'భేష్. పేర్ల డాబుతో ప్రజలనేగాక, తెల్లాన్ని కూడా వర్లీ కొట్టించావన్నమాట! వెర్రిసరోజినీ, దీన్లో సువర్ణం శుద్ధ శూన్యం. సరస్వతీ ఆకు కలిసింది. సరస్వతే కలిసింది కాబట్టి ఆమె వొంటిమీద ఎలాగూ, సరోజినిలాగాక, చిన్న మెత్తుబంగారం ఉండక పోదనే ధీమాతో దీనికి "సువర్ణ మిశ్రమం"అని పేరిచ్చాను.' అని నవ్వసాగాడు చంద్రయ్య.

సరోజినికి ఆశ్చర్యంతో నోట మాట రాలేదు. ఇందాకగుంపు మధ్య అంత చులకనయికూడా భార్యాపిల్లల పోషణకని అన్ని తంటాలు పడినవ్యక్తి తనభర్త! ఆమె జాలికళ్లు అటు తిరిగి పైటకొంగుని ఆశ్రయించాయి.

'ఇంతకీ నీకివి కొనడానికి డబ్బెలా వచ్చిందో? జీతం ఋణదాతల పాలబడింది గదా?' అని అడిగి జవాబుకోసం చంద్రయ్య చాలాసేపు వేచివుండవలసి వచ్చింది.

గుచ్చిగుచ్చి అడిగినమీదట ఎలాగైతేనేం చెప్పింది సరోజిని: 'సుందరమ్మగారేమో సవరాలు చేసేవాళ్లు ఊడిపోయిన జుత్తుని కొనుక్కుంటారని—' భర్త కళ్లనుంచి తనవైపు దుముకుతున్న జాలి జలపాతం చూసి, ఆ వాక్యం పూర్తిచెయ్యడం అనవసరమని భావించింది. ★

అంతస్తుల నాగరికత

(27-వ పేజీ తరువాయి)

గుండా ఆకాశంలోకి దీర్ఘంగా చూస్తున్నాడు.

"ఎక్కడికో చెప్పండి" కండక్టరు గట్టిగా అరిచాడు.

"రాణిగంజి ఇవతల స్టేజీకి...నాకు దాని పేరు తెలియదు" అన్నాడాయన తొణుకూ బెణుకూ లేకుండా, కండక్టరు సణుక్కుంటూ ముందుకు కదిలాడు.

ఇంకోకాయన పదిరూపాయల నోటిచ్చాడు. కండక్టరు దగ్గఱ చిల్లరలేదు. ఆయననూ, ఆయన తాలూకు సామాన్ని దుమ్మెత్తిపోశాడు. కండక్టరు. అతడు ఇంకెవ్వరితోనూ దెబ్బలాడటానికి వీలుచిక్కక కుడిచేయి గుప్పిటమూసి నుదుటికి చేర్చి "కటకటా...హా కటా" అంటూ నాటకంలోకి మళ్లే ఏకును ప్రారంభించాడు.

రెండుమూడు స్టేజీలు దాటాయి. రాణిగంజిలో బస్సుఆగింది. జనం కండక్టర్ని అనేకవిధాలుగా తిట్టి తిట్టి బస్సుదిగారు. ముసిలాయన వెనక్కి తిరిగితిరిగి తీక్షణంగా చూస్తూ వెళ్ళిపోయాడు. నేనూ బస్సు దిగాను. మళ్ళీ ఏదో మర్చిపోయినవాడిలా వెనక్కు వెళ్ళి కండక్టర్ని నిమీపించి ఇలా అన్నాను:

"అబ్బాయీ! నిన్నొకప్రశ్న అడిగి సమాధానం తెలుసుకొంటేగాని నేను ఇంటికి కులాసాగా వెళ్ళలేను. నాకు రాత్రి నిద్ర పట్టదు. నువ్వు కోపగించుకోకుండా సమాధానం చెబుతావా?"

కండక్టరు కింత వినయం చూపించి మాట్లాడినవాడు అతని గతచరిత్రలో దొరకలేదో ఏమో అతడు కోపాన్ని దిగమింగుకొని

"దానికేమిటి అడగండిబాబూ"అన్నాడు.

"నువ్వు కండక్టరు ఉద్యోగం ఎన్ని రోజులనుంచి చేస్తున్నావు?" అనడిగాను.

"మూడు నెలలనుంచి చేస్తున్నానండి"

"అంతకు పూర్వం ఏం చేసేవాడవు బాబూ?" అనడిగాను. అతడు కొంచెంసిగ్గుపడ్డాడు. కాని నేనుబుజ్జగించి అడగటంవల్ల సమాధానం చెప్పాడు.

"నాలుగు సంవత్సరాలు క్లీనరుగా పనిచేశానండి. మెల్లగా చదవటం, రాయటం నేర్చుకొన్నానండి. అందుకని నాకీఉద్యోగం ఇచ్చారండి!"

నేను బస్సుదిగి ఇంకా రెండడుగులైనా వెయ్యలేదు. మళ్ళీ ఏదో మర్చిపోయినట్టు వెనక్కు వెళ్ళాను. అప్పటికే బస్సుకదిలింది. ఫుట్ పాత్ మీద నిలబడ్డ ఆ కండక్టరు నన్ను పరీక్షచేస్తూనే వున్నాడు. నా ఆత్రుత తెలుసుకొన్నాడు. కదులుతున్న బస్సులోనుంచి "అప్పుడు నాటకంలో వేషాలుకూడా వేసేవాణ్ని"అని అతడు అరచినట్లయింది. సంతృప్తితో వెనక్కు తిరిగాను. హోటల్ లో రేడియో మొరుగుతోంది. ప్రాచీన భారత నాగరికతనూ, ఆధునిక పాశ్చాత్య నాగరికతనూ పోల్చి చెబుతూ ఆయనెవరో గాలిని పాడుచేస్తున్నాడు! ★

వర్షం ★ (23 వ పేజీ తరువాయి)

ఉండిపోయింది. బస్సు ఎక్కడో ఆగిపోయింది. ఆకాశం విరుచుకు పడిపోతోంది. పురుషోత్తం లేచి నిల్చున్నాడు.

"వరమానవుడన్నవాడు కోట అడుగెట్టడానికీ ల్లేదు" అన్నట్టు లేనివాళ్ళ పురుషోత్తం అటూ ఇటూ తిరిగేడు. పని లేక గింజుకున్న వాళ్ళు గింజుకున్నాడు.

అగ్గుందా బాబూ?"

"లేదు"

"ఉండదనే అనుకున్నాను. నీట్లో అగ్గి పుట్టించాలగాని, మరి దొరకదు. ఈడు జాస్తే ఇంకా రానేదు. ఎక్కడ టిక్కడి పోనాడో ఏటో? గేటు కాణ్నుండి బొగ్గులుపట్టుకొస్తానని పారెళ్ళాడు బాబూ. కుర్రోడేగాని కండనేసనమ్ముండకోడు కలే! ఒరసవేఁనన్నమా శేటి. దిమదిమలాడుతూ ఏనుగులు దిగేసినా సొక్కసెయ్యు," కుర్రవాడు వెళ్ళడం, బొగ్గులు తేవడం, ఏనుగులు దిగడం—వీటిగురించి వినడం లేదు పురుషోత్తం. చుట్టూ పాకంతా బందిఖానాలా అవుపిస్తోం దతనికి. ఇనపఊచలు దిగ్గొడుతున్నట్టుగా వర్ష ధారలు చుట్టూ దిగుతున్నాయి. అతను ఆలోచనలతో ఉక్కిరిబిక్కిరవుతున్నాడు. పరిస్థితులకి చిరాకుపడిపోతున్నాడు.

పెళ్ళి వెళ్ళంటే వెళ్ళిపోయి వచ్చేడు తను. ముందు కలకత్తా వేవెళ్ళి అక్కడి పరిస్థితులు చూసుకొని ఆతరవాతే వచ్చి పెళ్ళికూతుర్ని చూడవలసింది. ఎప్పుడూ ఇలాగే అవుతోంది. ఆపిల్ల కరెక్టుగానే ఆచోట్కి కట్టిపట్టుంది. ఛ! తనెప్పుడూ ఇంతే. కలకత్తా రావాలిస్మే అన్నారు. వస్తున్నానన్నాడు. అడివిపాలెం పో అన్నాడు మామ. పోతున్నా నన్నాడు. చిన్నప్పటినుంచీ కూడా ఇంతే. చదువుకోకపోతే చెడిపోతావు, చదువుకో అన్నారు. చదువుకుంటానన్నాడు. బుద్ధిగా ఉండకపోతే బాగుపడవుస్మీ అన్నారు. బుద్ధిగా ఉంటానని లెంపలు వేసుకున్నాడు. మజా లేని పెద్దలు మంచిగానే ఉంటారు మరి అన్నాడొక స్నేహితుడు. అవునవునని తను ఒప్పుకున్నాడు. ఇలాగే అన్నీను. ఈత రాకుండా నీట్లోకి దిగేవు జాగ్రత్త! "దిగను". దీపం లేకుండా చీకట్లో నడిచేవు జాగ్రత్త! "నడవను". చక్కని రాజమార్గాలుండగా సందులంట తిరిగేవు జాగ్రత్త "తిరగను" వాళ్ళలా చస్తే నీకెందుకు? వాళ్ళ జట్టీల్లోకి నువ్వు వెళ్ళేవు జాగ్రత్త "వెళ్ళను" అన్యాయం, అధర్మం! నీకేలదంతా? నీపని నువ్వుచూసుకో. లేకపోతే తన్నులు తగిలేను జాగ్రత్త! "అదంతా నాకెందుకు?!

బాల సాహితి

ముక్కుకు సూటి

అ. వెంకటరమణమూర్తి

బాలలూ! మీకొక చక్కని కథ చెపుతాను. అందరూ శ్రద్ధగా వినండేం! ఎప్పు డేపని చేయాలో తెలియకపోతే, ఎంత చదువుకున్నా, ఆ చదువు నిష్ప్రయోజనం.

అనగా, అనగా ఒక వూళ్ళో వేదాధ్యయనంగారనే గురువుగారొకరుండేవారు. ఆయన చాలామంది శిష్యులకు పాఠంచెప్పేవాడు. సిద్ధప్ప అనేవాడు ఆయన ప్రియశిష్యుడు. ఆ శిష్యులందరికీ ఎప్పుడూ పాఠాలు కంఠతాపట్టడమేకాని, ఆ చదువు ఎప్పు డెలా వుపయోగించాలో ఏమీ తెలియదు. ఇలావుండగా, సిద్ధప్ప ఒకనాడు గురువుగారి ఆజ్ఞ తీసికొని తనవూరికి ప్రయాణమయ్యాడు. కొంతదూరం వెళ్ళాక దారికాస్తా మర్చిపోయేడు. ఆకాలంలో రైళ్ళుకాని బస్సులుకాని లేవు. ఎంతదూరం అయినాసరే, నడిచి తీరవలసిందే. ఎండ మండిపోతోంది.

సిద్ధప్ప అలాగ కొంతదూరం నడిచివెళ్ళేసరికి, ఒక చాకలివాడు గుడ్డలమూట భుజానవేసుకొని ఎదురొస్తున్నాడు. సిద్ధప్ప, తన వూరుపేరు చెప్పి దారేదని చాకలివాణ్ణి అడిగాడు. చాకలివాడు "ముక్కుకు సూటిగా పోవయ్యా," అని చెప్పి, తనదారిని తాను వెళ్ళిపోయేడు. చాకలివాడు ముక్కుకు సూటిగా అన్నాడుకదా అని చెప్పి సరిగా తిన్నగా వెళ్ళిపోతున్నాడు, మన సిద్ధప్ప. కొంతదూరం వెళ్ళేసరికి దారిలేదు; సరిగ్గా, దారికి అడ్డంగా ఒక కొబ్బరిచెట్టు వుంది. ముక్కుకిసూటిగా వెళ్ళకపోతే దారి తప్పిపోతానేమో అని భయంవేసింది సిద్ధప్పకి. ఏమయితేం అయిందని అతి కష్టంమీద ఆ కొబ్బరిచెట్టు ఎక్కేసాడు, సిద్ధప్ప.

కాని, తీరా పైకి ఎక్కాక భయంవేసింది. దిగిపోదా మనుకున్నాడు. కాని దిగడం ఎలా? చెట్టు పట్టుకొని, గబగబా జారిపోదామనుకున్నాడు, కాని అలాచేస్తే, పళ్ళు కొట్టుకు



మేధమేట్రిక్స్

ఒక వర్తకుడు మంగళగిరి తిరణాలకు 100 రూ. తీసుకునివెళ్లి రూపాయకు 10 ఒంటెలు చొ॥న కొన్ని ఒంటెలు, రూపాయకు ఒక గుర్రం చొప్పున కొన్ని గుర్రాలు, 5 రూపాయలకు ఒక ఏనుగు చొప్పున కొన్ని ఏనుగులు (ప్లాస్టిక్ సామాను) కొన్నాడు. ఇంటికివెళ్లి లెక్కచూచుకోగా 100 రూపాయలకు 100 జంతువులూ వచ్చినట్లు తెలుసుకొన్నాడు. అయితే ఏ రకానికి ఎన్ని జంతువులు కొన్నాడు?

నల్లాని చక్రవర్తుల రంగనాయకమ్మ
వాల్లభఘారం - మంగళగిరి.
బాలల సంఘం 'ఏ' గ్రూపు సభ్యురాలు

(జవాబు 56-వ పేజీ చూడండి)

ఆ తమ్ములు నాకెందుకు? నాపని నే చూసుకుంటాను." టైఫాయిడ్, న్యుమోనియా, మరేదో మరేదో ఏదైనా వస్తుంది. వర్షంలో చొరబడేవు జాగ్రత్త! "చొరబణ్నే. ఇక్కడే ఉంటాను."

తుళ్ళిపడ్డాడు పురుషోత్తం. మరి తే కలకత్తావెళ్ళడం ఎలాగ? గంటన్నరకంటె మరింక టైమ్ లేదు. ఏం చెయ్యడానికీ పాలుపోక పురుషోత్తం మళ్ళీ బల్లమీద కూర్చోబోతూ వుండగా దుకాణంతాత చూరుకింద నించి రోడ్డువైపుచూసి "ఆ! ఒస్తడోస్తను కూడిగదీ! లేసుకుక్కా! పారా! పారా!" అని ఉత్సాహంతో కేకలు వేసేడు. పురుషోత్తంకూడా వంగొని, చూరుకిందనుంచి చూసేడు.

ఎదురుగా తిన్నగా దూరానికీ కనిపిస్తోంది రోడ్డు. రెండుపక్కలా ఉన్న చెట్లు సిపాయిల్లా నిల్చొని అలజడిచేస్తున్నాయి. రోడ్డంతా నీటితో ఏటికాలవలా ఉంది. అందుమీద ఆరని నిప్పుతునకలా, నీటిమీద బోటులా, చెట్లని చీల్చుకొని బాటవేసుకొని వస్తున్నట్టుగా ఓ కుర్రవాడు భుజాన్న మూటవేసుకొని పరిగెట్టుకొని వొస్తున్నాడు.

కుర్రవాడికి హుషారిచ్చినతరవాత దుకాణంతాత బుగ్గలు పూరించి పొయ్యి ఊది "ఆరిపోనా దనుకున్నాను. అగుండిరా బాబూ" అని ఇంకా జోరుగా ఊదడం ప్రారంభించేడు.

కుర్రవాడు పరిగట్టి పరిగట్టి పాకలోకి ఒక్కసారిగా విరుచుకుపడ్డాడు. "ఒచ్చేసినా తాతా" అని వచ్చేరావేశంతో కేక వేసి, మూటనుండి భుజాన్ని సుళువుగా తప్పించి, బొగ్గులమూటని చక్కన కిందకి విసిరేడు. కుర్రవాడికి పన్నెండేళ్లకి మించి ఉండదు వయసు. సరిగ్గా రేచుకుక్కలాగే ఉన్నాడు. అరనిమిషంలో, జుట్టునుంచి నీటిని నొక్కేసి, బట్టల్నించి నీటిని పిండేసి ఆ పాకలో పాడిగా గంతులు వేసేడు.

"వొరషంలో దార్లో సతే ఏటికేద్దువురా మనవడా" అన్నాడు దుకాణంతాత, బొగ్గులమూట విప్పుతూ. మూట విప్పగానే రాతిసిబొగ్గులు నిగనిగ మెరిసేయి. "ఒరవవా! మన సంగతెలేటి తాతా? ఒరసాన్ని సంపిడిసిపెడతా డీపోతురాజు" అని మూడు లోకాలూ ఏలేవాళ్లా జవాబు చెప్పి, పొయ్యి విసరడానికి విర్రవీగుతూ వెళ్ళేడు కుర్రవాడు.

ఆ పాకలో పాతుకుపోయినట్టుగా నిశ్చలుడై నిల్చుండిపోయేడు పురుషోత్తం. ఆకాశం ఒక్కసారి గప్పున మెరిసింది. అంతవరకూ పురుషోత్తాన్ని వెంటతరిమిన పెళ్ళికుమార్తె చూపు ఆ క్షణంలో అతని ముందుకొచ్చి మూర్తీభవించి నిల్చొంది. ఆమె చూచిన చూపు, ఆనాటి నర్సు నవ్విన లేనవ్వు; చిగిర్చిన మామిడిమొక్క, ఎగసిన కొబ్బరిచెట్టు; ఈదురుగాలి, హోరున వర్షం; నీటిలో నిప్పు, మనిషిలో జ్వాల–అన్నీ అతనికి అర్థమయ్యేయి. అర్థయుక్తంగా, స్పష్టంగా తెరమీది కథలా అతని కంతా బోధపడింది. అంతా చూస్తూ అతనలా నిల్చుండిపోయేడు.

పైన వర్షపుధారలు స్తంభించినట్టుగా అలానే ఉండిపోయేయా అన్నట్టుగా అనిపిస్తోంది. ఆకాశం ఇంకా దట్టంగా మూసుకొంటోందే గాని పల్చబడ్డం లేదు. గుర్రాల్ని కట్టుకొని ఝామ్మని అన్నింటినీ తోసుక్కుపోతోంది ఈదురుగాలి. మెరుపులు పిడుగులయి అందిన దాన్నల్లా హతమార్చేస్తున్నాయి. మబ్బులు కమ్మిన కొద్దీ పాకలో చీకటి చిక్కనవుతోంది.

పొయ్యి విసురుతూన్న కుర్రవాడు ఇనుంలా ఎర్రగా మెరుస్తూన్నాడు.

కొద్దిసే పయింది.

అటూ ఇటూ హడావిడిగా తిరుగుతూన్న దుకాణంతాతవిదో గుర్తుకొచ్చినట్టుగాటక్కున ఆగి, కళ్ళు చిట్లించి, అటూ ఇటూ చూసి, మనవణ్ని "పోతురాజో రే" అని పిల్చి "ఇప్పుడిప్పుడిక్కడున్నాడు! చిటేబా బెక్కడికి పోనాడ్రా?" అని ఆశ్చర్యపడుతూ, సిటీ బాబుని ఎన్నమ్మకొని ఎత్తుకుపోయిందా?! అన్నట్టుగా అడిగేడు.


"అగుగో" అన్నాడు పోతురాజు.

"ఏడీ?"

"అడుగడుగడుగో" అని రోడ్డువైపు చూపించేడు పోతురాజు.

"ఏటి!! పప్పుముద్దనా సతికిలబడిపోన్డు; ఒరసం ఒగ్గవట్టు పాకొగ్గడనుకున్నాన్రోరే. ఆ! ఆ! దల్నాడే!" అంటూ మోకాళ్ళు వంచి వీపు విరిచి చూర్లోంచి పైకి చూసేడు దుకాణం తాత.

మసకచీకట్లో తిన్నగా సూటిగా, ఈదురుగాలి కెదురుగా, వర్షాన్ని సరకుచేయకుండా, తెరల్ని ఛేదించుకొంటూ చకచకా ముందుకి వెళ్తున్నాడు పురుషోత్తం. అతణ్ని చూసి తల పంకించి, హసించి "సెబాసా" అని మెచ్చుకున్నాడు దుకాణం తాత. ★





పోతుంది. అందుచేత, సిద్ధప్ప ఒక పని చేద్దామనుకున్నాడు. "మట్ట పట్టుకొని జారితే చెట్టు సగానికి వస్తాంకదా!, మిగిలిన సగందూరం పాటు దూకితే పర్వాలేదు. అట్టే దెబ్బలు తగలవు. మన ఊరు, తర్వాత ఎవరినేనా సరిగ్గా దారి అడిగి వెళ్ళవచ్చు" అనుకున్నాడు. ఎలాగో అలాగ మట్టపట్టుకుని మెల్లిగా, కొనదాకా వచ్చాడు. కిందికి దూకేద్దామనుకుంటే, కింద ముళ్ళున్నాయి. సిద్ధప్పకి బాగా భయంవేసింది. కళ్ళు తిరుగుతున్నాయి. మట్ట తెగిపోయేలా వుంది. దారిని పోయేవాళ్ళందరిని బతిమాలాడు. కాని, లాభం లేకపోయింది.

అంతలో ఆదారమ్మట, ఆవూరి రాజుగారు గుఱ్ఱంమీద వస్తూ, మన సిద్ధప్ప కేకలు విని రక్షిద్దామని దగ్గరకు వచ్చారు. రాజంటే మరి ఆ రాజ్యంలోని జనాన్నంతా ఏ బాధా లేకుండా చూడాలిగా! ఆ రాజుగారు తిన్నగా కొబ్బరిచెట్టు క్రిందకువెళ్ళి గుఱ్ఱాన్ని నిలబెట్టి దానిమీద నించొని, సిద్ధప్ప నడుం పట్టకొని మట్ట వదిలెయ్యమన్నాడు. కాని సిద్ధప్ప మట్టని వదిలెయ్యలేదు. భయంవేసి, కళ్ళుమూసుకుని నించున్నాడు. అప్పుడు రాజు "హేయ్ బ్రాహ్మడా! అంత భయం ఎందుకు? మట్ట వదిలేయ్" అన్నాడు. "రాజు "హేయ్" అండంతోనే గుఱ్ఱం గభాలున పరుగెత్తింది. రాజు గభాలున సిద్ధప్ప నడుంపట్టుకున్నాడు.

కొబ్బరిమట్ట పట్టుకొని సిద్ధప్ప, సిద్ధప్ప నడుంపట్టుకొని రాజు, వేళ్ళాడుతున్నారు. రాజు సిద్ధప్పతో "బ్రాహ్మడా, మట్టవదిలెయ్యకు, మనిద్దరంకూడా కిందపడితే బుఱ్ఱ బద్దలవుతుంది. కావలసివస్తే నీకు బోలెడంత ధనం ఇస్తాను. ఎవరేనా వచ్చేదాకా మట్టవదలకు" అన్నాడు. సిద్ధప్పకు డబ్బు అనగానే ఎక్కడలేని ఆశ, వచ్చింది. మట్ట వదలి, రెండుచేతులు జాచి "ఇంత డబ్బు ఇస్తావా" అన్నాడు. ఇంకేంవుంది! సిద్ధప్ప మట్ట వదిలెయ్యగానే, వాళ్ళిద్దరూ కింద ముళ్ళకంపలో పడ్డారు. వళ్ళు అంతా హూనం అయిపోయింది. "చావుతప్పి కన్ను లొట్టోయినట్ట" యింది వాళ్ళపని. దారిని పోయే వాళ్ళెవరో వారిని లేవదీసి, ఇంటికి పంపారు.

చూచారా బాలలూ! ఎంత చదువుకుంటే మాత్రం ఏం లాభం! దేనికేనా సమయస్ఫూర్తి వుండాలి.

★


సైన్సుమేష్టారు అడిగారు:

"నీరు గడ్డకట్టి మంచుఅయినప్పుడు జరిగే గొప్ప మార్పు ఏమిటి?"

ఒకడు లేచి సమాధానమిచ్చాడు:

"ధర పెరుగుతుందండి సార్."

రంగులరాట్నం-6. వాల్ట్‌డిస్నీ



"మా అబ్బాయి వూరికే పొగమంచు పొగమంచు అని ఏడుస్తుంటేనూ........"

బాలల సంఘం
కొందరు సభ్యుల పేర్లు

181. రాయల పూర్ణచంద్రజోషిబాబు (జొన్నలగడ్డ కృష్ణాజిల్లా) 182. ఎమ్. వెంకటరమణ (డిండిప్రాజక్టు నల్లగొండజిల్లా) 183. నడుపల్లి ఉమాసుందరి (సికింద్రాబాదు) 184. రాంపల్లి విశ్వేశ్వరరావు (నిడదవోలు ప. గో. జిల్లా) 185. సయ్యద్ మహమ్మద్ గౌస్ (మార్కాపురం కర్నూలుజిల్లా) 186. కుంకర శంకరసుభాష్ (దెందులూరు ప. గో. జిల్లా) 187. పాలెపు నారీరత్నము (భీగంపేట విశాఖజిల్లా) 188. కుచెర్లపాటి నరసింహరాజు (గుడివాడ కృష్ణాజిల్లా) 189. టి. ప్రేమావతి (పోరుమామిళ్ళ కడపజిల్లా) 190. ఎల్. జిలాల్ సాహెబ్ (కలికరి చిత్తూరు జిల్లా) 191 శేకుమళ్ళ ధర్మావతి (మచిలీపట్నం) 192. వాడ్రేవు లలితాకుమారి (అమలాపురం) 193. ఎ. జయగోపాల్ (మద్రాస్) 194. ఎస్. భానుమూర్తి (కాళహస్తి చిత్తూరుజిల్లా) 195. జి. భవాని (అముదాలవలస) 196. తాత రామలింగస్వామి (ఖుర్దారోడ్ పూరీజిల్లా) 197. కేవశరావు పండేశ్వర్ (గుంటూరు) 198. కొత్తపల్లి సత్యవతీదేవి (పెదకొత్తపల్లి గుంటూరుజిల్లా) 199. గంథం లక్ష్మీనారాయణ (బాదేపల్లి మహబూబ్‌నగర్ జిల్లా) 200. ఎం. మురహరిరావు (ఉమ్మెడ నిజామాబాద్ జిల్లా).

201. కోట తిరుమలరావు (బాపట్ల, గుంటూరుజిల్లా) 202. ఎరాసు వెంకటనారాయణమ్మ (గడిగరావుల, కర్నూలుజిల్లా) 203. పర్వతం రాధాకృష్ణమూర్తి (డిప్పకాయలపాడు, ప. గో. జిల్లా) 204. పులిగడ్డ ప్రసాద్ (ఏలూరు, ప. గో. జిల్లా) 205. నాగవరపు వెంకటరమణమూర్తి (శ్రీకాకుళం) 206. ఎమ్. పాపరాణి (ఐపురం, గుంటూరుజిల్లా) 207. తాతా విశ్వనాథం (చోడవరం, విశాఖ జిల్లా) 208. ముత్యాల సూర్యప్రకాశ ఆనందరావు (కొమరవరం, ప. గో జిల్లా) 209. జక్కంశెట్టి దుర్గాప్రసాద్ (విజయవాడ) 210. జయశ్రీ (కలకత్తా) 211. వుద్దగిరి బాల్జీ (నరేంద్రపురం, తూ.గో. జిల్లా) 212. విశ్వనాథ రోజాకుమారి (ఖైరతాబాద్) 213. కర్రా సీతామహాలక్ష్మి (పాలకొల్లు, ప. గో. జిల్లా) 214. పెనుమర్తి శచీవిజయ (ముప్పాళ్ల, గుంటూరుజిల్లా) 215. కె. ఎస్. సత్యనారాయణ (హైదరాబాదు) 216. ఆకెళ్ళ సూర్యాదేవి (విశాఖపట్నం) 217. జి. చంద్రశేఖరుడు (హోసూరు-సేలంజిల్లా) 218 కె.గోపాలకృష్ణన్ (బుజుడి-దన్‌బాద్ జిల్లా) 219 సి. ఎ. సుబాసుచంద్ర ప్రేమకుమర్ (ధర్మవరం, అనంతపురంజిల్లా) 220 కనకాల రామదాస్ (యానాం-తూ.గో.జిల్లా)

221 ఊరక్కర శివకుమార్ (గుంతకల్లు) 222 దామరాజు రామారావు (కాకినాడ) 223 యలమర్తి తిరుమలరావు (రాజమండ్రి) 224 చుండూరి హనుమప్రసాదరావు (విజయవాడ) 225 కె. జైజైవంతి (హైద్రాబాదు) 226 కురిశెట్టి విశాలాక్షి (ఏలూరు) 227 మాస్టర్ రవి (మద్రాసు) 228 కొమ్మరాజు కామేశ్వరరావు (చేబ్రోలు-గుంటూరు జిల్లా) 229 అమర్తులూరు లక్ష్మణగుప్త (చేజర్ల, నెల్లూరుజిల్లా) 230 గోకరకుండ శ్యామలాదేవి (అమలాపురం-తూ. గో. జిల్లా) 231 గబ్బిట సత్యనారాయణమూర్తి (విజయవాడ) 232 ప్రేరేప మాణిక్యాంబ (తిరుపతి-చిత్తూరుజిల్లా) 233 కుంభారి నాగమణి (గుంటూరు) 234 వల్లూరి సీతాదేవి (చినలింగాయపాలెం-గుంటూరుజిల్లా) 235 ఎమ్. మధుకుమార్ (చిలకలూరిపేట- గుంటూరు జిల్లా) 236 పుల్లాభొట్ల రాజరాజేశ్వరి (పోలసానిపల్లి-ప.గో.జిల్లా) 237 శిద్దుల వీరభద్ర టాంపెన్ (తెనాలి) 238 నడింపల్లి నరసింహారావు (మచిలీపట్నం) 239 అద్దేపల్లి సుధాకర్ (అల్లూరు, నెల్లూరుజిల్లా) 240 ఎమ్. జగన్ మోహన్ (ప్రొద్దుటూరు - కడప జిల్లా).

241 కొర్లిమర్లి వెంకటరమణమూర్తి (గుంటూరు) 242 యండూరు వెంకటవిజయలక్ష్మీదేవి (ఆకిరిపల్లి-కృష్ణాజిల్లా) 243 చోడవరపు భాస్కరరావు (కొలవెన్ను-కృష్ణాజిల్లా) 244 శ్రీ గిరిరాజు అనంతపద్మనాభరావు (గుంటూరు) 245 ఎన్. నీతిమోహన్ గౌడు (వజ్రకరూరు-అనంతపురం జిల్లా) 246 శివలెంక కుమార విశ్వనాథశాస్త్రి (విజయవాడ) 247 ఎమ్. రాధాకిషన్ రావు (ఖమ్మంమెట్టు) 248 ఆర్. రవీంద్రనాథరెడ్డి (హైదరాబాదు) 249 కాశీనాథుని సత్యనారాయణప్రసాద్ (విజయవాడ) 250 ఎస్. విజయలక్ష్మి (చీరాల-గుంటూరుజిల్లా) 251 వడ్లమూడి ఝాన్సీలక్ష్మి (అమరావతి-గుంటూరుజిల్లా) 252 తణుకు సూర్యవెంకటరత్నం (భద్రాచలం-తూ.గో.జిల్లా) 253 రూపెనగుంట్ల సత్యవతి (ఉప్పలపాడు-గుంటూరుజిల్లా) 254 అవ్వారి రామకృష్ణ (కాకినాడ) 255 అద్దేపల్లి లక్ష్మీభానుమతి (బాపట్ల-గుంటూరుజిల్లా) 256 మంత్రి శేషగిరిరావు (ఏలూరు) 257 చావలి లలితాకుమారి (పెనమలూరు) 258 ఈరంకి అరుణాదేవి (పాలకొల్లు,ప.గో.జిల్లా) 259 బోయన వరలక్ష్మి (మచిలీపట్నం) 260 కట్టా సుబ్బారెడ్డి (గూడూరు-నెల్లూరుజిల్లా).

సరసము - విరసము ★ (10-వ పేజీ తరువాయి)

లో కా డు. నిర్లక్ష్యం గా షాపులోని చాలామంది అదేమో చూసేందుకు ముందుకువచ్చేరు. ఆ విద్యుద్దీపాల కాంతిలో వారికళ్ళు ఆ వస్తువనిచూసి, మిరుమిట్లు గొందాయి.

ఖరీదైనరాళ్లు పొదగబడిన కంఠహారం అది. ఆరాళ్ళు, వాటి సహజమైన రంగులలో, ఆదీపాలకాంతిలో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి.

హారంయొక్క కూర్పుచూడ బహు ముచ్చటగావుంది. అతి నేర్పుతో కూడిన, సున్నితమైనపనివాడితనం. ఇక దానిసొంపు నవ్య నాగరికంగా వుంది.

అందరూ వుత్సాహంగా పరిశీలించారు హారాన్ని.

ఆమె హారంకేసి దీక్షగా చూసింది. హారాన్ని చేతుల్లోకి తీసుకుని మైకంకమ్మినట్లు వుండిపోయింది కొంతసేపు. ఇలా కొంతసేపు గడిచాక తలఎత్తి అతడికళ్లలోకి చూసింది. తళుక్కున ఆమె ముఖాన హాసం వెలిసింది. మంత్ర ముగ్ధుణ్ణి చేసేంత అందంగా వుంది ఆముఖం.

"ఇది కావాలి" అన్నదామె అస్పష్టంగా క్లుప్తంగా. అని తిరిగి హారంకేసి, దృష్టి మరల్చుకుంది.

అగండి అన్న యువకుడి ముఖం విజయ గర్వంతో వికసించింది. తెలుసుకుని వుండిపోయిన షాపు యజమాని నోరు మూతబడిపోయింది. అతను తక్కినపనులు చూసుకో సాగాడు.

"ష్! తీసుకో! అనబోయిన ఆమె భర్త నోరు ఆమాటలనలేదు. అతడు ప్రశ్నార్థకంగా యువకుడికళ్లలోకి చూశాడు.

ఆ యువకుడు జవాబుగా ఆ పెట్టె ముఖమలు మడతలలో దాగివున్న ఒక అచ్చు కార్డుముక్కని చూపించేడు.

ఆ కార్డు చూశాక పై ప్రేక్షకులు అక స్మాత్తుగా పలాయనం చిత్తగించేరు.

అతడు కార్డుని చూశాడు. ఆమెకేసి చూశాడు. ఆమె ఇవేమీ గమనించే స్థితిలో లేదు. ఆమె హారంకేసే మంత్రముగ్ధలా చూస్తోంది. యువకుడు ఇద్దరివేపూ ఇప్పుడు వినోదంగా చూస్తున్నాడు.

ఆమె తనవేపు చూస్తుందేమోనన్న ఆశ పెట్టుకుని భర్త కొంత సేపలా ఉన్నాడు. ఆమె ఆ సూచనలేమీ చెయ్యలేదు.

"సీతా!" లాలనగా పిలిచాడతడు.

"ఊ" అంటూ, తలెత్తి అతడి కళ్లలోకి ప్రాధేయ పూర్వకంగా చూసింది.

"చూడు సీతా! మనం ఇంకొన్ని షాపులు చూసి, రేపు మళ్లా తీరుబాటుగా వద్దాం" అన్నాడతడు.

"నా కిది కావాలి" అందామె మళ్లా, అతడివేపు దీనంగా చూస్తూ.

"అలాగే తీసుకుందాం...ఇంకా ఎన్నో షాపులున్నాయి...ఇంతకన్న మంచిది వుండొచ్చు..."

షాపుకుర్రాడు, ఇంక ఉరుకుంటే లాభం లేదని దఖలు పుచ్చుకున్నాడు. "అమ్మా! ఇటువంటి హారం...ఈ ఖరీదుకి మరింకే షాపులో దొరికినా, నేను వంద రూపాయలు ముదరా యిస్తాను చూశారా!..." అన్నాడు ధీమాగా.

అతడు యువకుడికేసి విసుగ్గా చూసి, తనదృష్టి ఆమెకేసి తిప్పుకున్నాడు.

"తీసుకోరూ..?" అన్నదామె హృదయం ద్రవించేలా.

అతడు చాలా ఇబ్బందిలో పడిపోయేడు. అప్పుడే షాపులోని చూపరులు, తమకా విపత్తు తప్పిందన్న ధీమాతో, వారి పరిశీలక దృక్కులు, వీరిమీద కేంద్రీకరిస్తున్నారు, కుతూహలం కొద్దీ.

అతడామె భుజం మీద చెయ్యివేసి, ఆమెకు తనలో నమ్మకం కుదిరేంగుకులా కాస కుదిపి, చిన్న గొంతుతో అన్నాడు ప్రాధేయ పూర్వకంగా—

"పిక్చరుకి వేళయింది...పద సీతా...

దాన్లోని కన్నీ చెప్తా...నన్నర్థం చేసుకో సీతా..."

ఈ మాటలువిన్న ఆమె ప్రవర్తన ఆశ్చర్య జనకమైనది.

తన చెవులను, కళ్ళను తాను నమ్మలేనట్టు ఏదో ఒక వింత, భయంకర వ్యక్తిని కాని, దృశ్యాన్ని కాని అనుకోకుండా చూసినప్పుడు మనుష్యులు ఎలా కొయ్యబారిపోతారో, ఆ విధంగా కళ్ళప్పగించి అతడి ముఖానికేసి చూస్తూఉండిపోయింది. కొన్ని సెకండ్లలా చూసి ఆమె తల వంచుకుంది. తల వంచుకుని నేలని చూస్తూ ఉండిపోయింది.

అతడిముఖం, నేరం చేశాక అందరి ముందు నిల్చున్న దోషి ముఖంలా మార్పు చెందింది. కాని అతడు వెంటనే సర్దుకుని, హారపు పెట్టిమూసి తన చేతిలోకి తీసుకున్నాడు.

యువకుడు, ఓ పెద్ద బరువు తగ్గినట్టు నిట్టూర్చాడు. ప్రేక్షకులంతా, నాటకం అయిపోయినట్టుగా ఎక్కడివారక్కడికి జారుకున్నారు.

ఆమెమాత్రం తలఎత్తలేదు. వేరొక ప్రపంచంనుండి, తను ఉంటున్నానని అనుకుంటున్న స్వర్గాన్నుంచి, బలవంతాన ఈ భూమిమీదకి విసరబడి, ఇక్కడి పరిస్థితుల నెదుర్కోలేక ఉక్కిరిబిక్కిరయే వ్యక్తిలా ఆమె ఉంది.

వారు షాపునుండి బయటపడ్డారు. ఇద్దరూ టాక్సీ ఎక్కారు.

అతను మామూలుకన్న ఎక్కువ ఉత్సాహం కనపరుస్తూ "పిక్చరుకి వెడదాము... సీతా!" అన్నాడు. కాని, ఆ ఉత్సాహం ఎంతో ప్రయత్నంమీద తెచ్చిపెట్టుకున్నదని తెల్సిపోతోంది.

ఆమె, "మీ ఇష్టం" అంది నీరసంగా.

టాక్సీ పోతోంది. ఇద్దరికీ ఏమీ మాటాడుకునేందుకి సరైన మాటలు రావటంలేదు. అతడు పెట్టెతెరిచి, హారంతీసి, దానిని ఆమె మెడకు అలంకరించేడు. ఆమె పేలవంగా చిరునవ్వు నవ్వింది.

మెడలోని హారం ఆమెకు నిప్పుల తోరణంలా వుంది. ఆమె ఆ వేడికి తట్టుకోలేక, ఊపిరాడక బాధపడుతోంది. తన కోరిక తీరింది. కాని ఎంత ప్రయత్నించినా తనకు ఆనందం కలగటంలేదు. ఎందుకో ఆమెకి తెలియదు సరిగ్గా.

టాక్సీ సినిమాహాలుముందు ఆగింది. అతను ఆప్యాయంగా ఆమె చేతిని తన చేతులోకి తీసుకుని దించేడు.

ఇద్దరూ డ్రెస్ సర్కిల్లో కూచున్నారు. సినిమా ఆరంభమయిపోయింది.

"సీతా!" అంటూ ఆమెచేతిని తనచేతిలోకి తీసుకున్నాడు అతను. మరేమీ ఇద్దరూ మాటాడుకోలేదు. సినిమా సాగిపోతోంది. ఎయిర్ కండిషన్డ్ హాల్లో అతనికి చెమటలు పోస్తున్నాయి. ఇద్దరి చేతులూ వారికి తెలియకుండానే విడివడ్డాయి.

ఎందుకిలా అయిపోయిందో ఆమె కర్థం కావటంలేదు. అతడిపై ప్రేమ ఏమాత్రమూ తగ్గలేదు. కాని తమ ఇద్దరికీ సంబంధించిన అమూల్యమైనదేదో తమకిక లేకుండా పోయింది...ఆమె విస్తుపోతోంది. అది తమ కింక లభ్యంకాదు– తను కలకీ, నిజానికీ మధ్యస్థితిలో ఈ రెండునెలలూ గడిపింది...అది స్వర్గతుల్యమైన అవస్థ ... అదే కావాలి తనకు...కాని ఒక్క 'షాక్'లో తను ఈ వాస్తవిక ప్రపంచంలో పడ్డది...ఆమెకేమీ కారణం తెలియ దు.. ఆమె ఇంక భరించలేక మెళ్ళోని హారంతీసి అతడికందించింది. అతడాశ్చర్యపోలేదు. హారాన్ని మౌనంగా అందుకుని పెట్టెలో ఉంచేడు.


"నాకు బాగోలేదు...పోదాం పదండి" అన్నదామె, కన్నీ రాపుకుంటూ–

అతడి గొంతుకూడా దుఃఖపూరితమయింది. "పద" అన్నాడతడు గద్గదస్వరంతో.

ఇద్దరూ హాలువదిలివెళ్ళేరు. ఇది వారి ఆఖరి మజిలీ–

వారు కూర్చుండిన కుర్చీలు కలిసేవుంటే, కుర్చీల చేతులమీద వారు వదిలివెళ్ళిన రాధాకృష్ణులు, అంతరిక్షంలోకి ఎగిరిపోతూ నవ్వుతూ ఉన్నారు ఆ చీకట్లో ★





"సినిమా పాటలో అర్థం పర్థం వెతికి పసి గట్టవచ్చు. అస్తి నాస్తి సందేహం కలిగించే ప్రబంధనాయికా నడుముగురించి అంతేసి ఉందని నిర్ధారణ చేయవచ్చు తీస్తున్న సినిమాలో కథ ఏదారిన పోతుందో ఊహించవచ్చు దిలీప్‌కుమార్‌ని వేళకి సెట్ మీదకి తేవచ్చు సౌతిండియన్ మ్యూజిక్ ప్రొడ్యూసర్ల చేత బొంబే మ్యూజిక్ కాపీ కొట్టడం మాన్పించవచ్చు కాని—కాని

"—కాని ప్రజాభిప్రాయం, ఫలానా సరుకుంటే ప్రజలు ఈసినిమాని చూస్తారు అన్నది నిర్ధారణగా చెప్పలేము" అన్నాడొకాయన మొన్న తీవ్రంగా వాదిస్తూ

ఎండమావులు

ఈసత్యం ఎవరికి తెలీనంత మహారహస్యం కాదు అయినా అంతకూ— కనీసం చాలా మంది— బాక్సాఫీసుతో కలుపుకుని గోదావరి ఈదబోతున్నారు గమ్మత్తేమిటంటే, కొందరి చిత్రాలు ఈదిగట్టెక్కిపోతున్నాయి మిగతవారివి కొండెక్కిపోతున్నాయి

సర్వ సర్వ భ్రాంతి

డబ్బుతిన్న నిర్మాతలంతా "మనం తాడు అనుకున్నది పామైకరిచిందే" అని బాక్సాఫీసున్ను తాళ్లను పారేసి, కొత్తవి పేనబోతున్నారు. డబ్బు తిన్నవాళ్లంతా "మనం తాడు అని అనుకుని పట్టుకున్నది తాడే అయింది" అని ఆశ్చర్యపోతున్నారు పామును మాని పాముఅని భ్రమపడి బాగుపడ్డవాళ్ళు ఉన్నారుగాని తక్కువ. మొత్తానికి ఎవరు ఎలా పడిలేచినా మానినా, పడేదిమటుకు భ్రమమటుకే అన్నది నిజం. ఈ నాటి సినిమాలనూ, సినిమాకారులనూ చూస్తే వాళ్ల దృక్పథాలలో భజంత్రీలు పెట్టుకు ఊరేగుతున్నది ఈ నిజమే అని

(55-వ పేజీ చూడండి)




నవశక్తివారి తొలిచిత్రం 'మాయింటిమహాలక్ష్మి'లో కొత్తనటుడు హరనాథ్, గుమ్మడి.

హాస్యనట చక్రవర్తికి సన్మానం

మే 14 వ తేదీ సాయంకాలం ఆరు గంటల వేళ 'తెలుగుసినిమా', తలపైకెత్తి చలన చిత్ర తారాపథం పాండీబజారులో ఏనుగు నెక్కి వస్తున్న రేలంగిని చూసి, రొమ్ము విరుచుకుని, కాలరు పైకెత్తుకుని, సగర్వంగా నవ్వి జయధ్వానం చేసింది సన్నాయి బ్యాండు మేళాలలో అది కూడా ఒక వాద్యమై అందంగా కలసిపోయింది రేలంగితో వేషాలు వేసేవారు, సినిమాలు తీసేవారూ, తీయించేవారూ మటుకే కాక, చూసి ఆనందించే చాలమంది కూడా ఆ వన్ని వేశాన్ని చూసి ఆనందించారు తెలుగు సినిమాలో 'హాస్యనట చక్రవర్తి' రేలంగి పట్ల ప్రేక్షకులకూ కళాకారులకూ ఉన్న అభిప్రాయానికి 'ఏనుగమీద రేలంగి' సరియైన అనువాదం ఈ రూపకల్పన చేసినది మద్రాసులోని తెలుగు సినిమా పత్రికా రచయితల సంఘం 'తెలుగుసినిమా' కథగా, మద్రాసు, ఒక నటుడికి ఇటువంటి ఘన సన్మానం తలపెట్టడం ఇదే తొలిసారి రేలంగి ఇంటినుండి పాండీబజార్ పానగల్ పార్కుల మీదగా ఊరేగింపు, వాణీమహల్ కు సాగిపోయింది దారిలో కృష్ణాపిక్చర్స్ వారూ, మేకప్ ఆర్టిస్టు భద్రయ్య, ఉత్సవం కోసం అప్పుడే రైలు దిగివచ్చిన విద్యార్థులు, పలువురు చలనచిత్రకారులూ ఊరేగింపును ఆపి పూలమాలలు వేసి సత్కరించారు వాణీమహల్ వద్ద ఫిలిం జర్నలిసుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు, తెలుగు హాస్యనటు లందరూ రేలంగికి పూర్ణకుంభంతో మంగళవాద్యాలతో స్వాగత మిచ్చారు


"తెలుగునటుల అభ్యున్నతి కోరి 1946లో ఈ వాణీమహల్ ను కట్టించాను ఇక్కడ కవులూ గాయకులూ సన్మానాలు పొందారు ఈ నాటికి, తొలిసారిగా ఒక గొప్ప నటుడికి జరుగుతున్న ఈ సన్మానంతో ఈ మందిరం చరితార్థమైంది" అన్నారు ఆ సభకు అధ్యక్షత వహించిన నట, దర్శక, నిర్మాత, గాయకుడు, సంగీత రచయిత అయిన శ్రీ చిత్తూరు నాగయ్య-పత్రికా రచయితలంతా పుష్ప వృష్టితో రేలంగిని ముంచెత్తారు నటరాజ విగ్రహాన్ని, పట్టుశాలువలను ఇచ్చి సత్కరించారు సన్మాన పత్రంఇచ్చి ప్రశంసించారు

హాస్యానికి మారుపేరు

"హాస్యానికి పర్యాయపదం రేలంగి" అన్నారు బి ఎన్ రెడ్డి. రామలింగడి పేరువచ్చినపుడు ఒక్కొక్కసారి మనలోని హాస్యాన్ని కూడా కథలో పొదిగి అతడి పేరిట చెప్పినవ్వి నవ్విస్తాం ఈరోజు రేలంగి ఆ స్థాయిని అందుకున్నాడు అన్నారు రంగారావు వంటలో ఉప్పులా, సరిగా పాళ్ళు చూసి వాడితే తప్ప రాణించని హాస్యాన్ని రేలంగి అద్భుతంగా సద్వినియోగం చేశాడన డానికి ఆయన నూరుచిత్రాలు మన్నడమే నిదర్శనం అన్నారు సదాశివబ్రహ్మం నటులంతా విద్యుద్దీపాల వంటివారు ఎటొచ్చీ వాటేజ్ లో తేడా ఉంటుంది కొన్ని వాట్ లవి ఉంటాయి నూరు వాట్ లవి ఉంటాయి రేలంగి మెర్క్యురీ లైట్ అన్నారు కవి ఎన్ శర్మ- రేలంగి నవ్వు బొగడ పువ్వు లాటిది సినిమా అయినతరువాత కూడా పరిమళం మరింత గాగుబాళిస్తుంది అన్నారు పేకేటి శివరాం హాస్యబ్రహ్మ కామేశ్వరరావు గారి సమక్షాన 'హాస్యనట చక్రవర్తి' బిరుదు అందుకొన్నవాడుగా అంతా రేలంగిని ప్రశంసించారు తెలుగు సినిమాలో హాస్యానికి ప్రాముఖ్యాన్ని సంపాదించిపెట్టిన వాడని జోహార్లర్పించారు

ఈ సన్మానానికి ప్రశంసావాక్యాలకు కృతజ్ఞత తెలిపినపుడు రేలంగి కంఠం రుద్ధమైపోయింది తన తండ్రిని తలచుకు నేవరకు కంట నీరు తిరిగింది "తోటి నటులకూ, దర్శకులకూ, ప్రేక్షకులకూ, ఇంతటి సన్మానం

కళాకారులు జరిపిన సన్మానసభలో రేలంగిని అభినందిస్తున్న సభాధ్యక్షుడు శ్రీ రాజమన్నార్





మే 14 న ఆంధ్రాఫిలిం జర్నలిస్టుసంఘంవారు రేలంగిని ఏనుగుపై ఊరేగించి, వాణీమహాల్ లో సన్మానించారు

చేసిన ఫిలిం పత్రికా రచయితల సంఘానికి సర్వదా కృతజ్ఞుడిని" అన్నారాయన

నటుడు మెచ్చిన నటుడు

మర్నాడు సాయంకాలం, ఇంత విశిష్టమైన సభా మరొకటి జరిగింది ఆదర్శ మైత్రికే అందం అన్నట్టు, సాటినటుడి ప్రశంసలందుకున్నదే ఎన్నతగ్గ నటన అవుతుందని నాగయ్య, అక్కినేని నాగేశ్వరరావు ఎన్ టి రామారావు జగ్గయ్య, రంగారావు, సుబ్బారెడ్డి, అంజలీదేవి, సావిత్రి, జి వరలక్ష్మి ఆతిథ్యసంఘంగా ఏర్పడి శతాధిక చిత్రనటుడు (మొదట నాటకరంగంలోను) రేలంగి గౌరవార్థం నిండు పెద్ద సన్మానసభ జరిపారు మనోహరంగా అలంకరించబడిన విజయోద్యానవనంలో జరిగిన ఈ సభకు మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి వి రాజమన్నార్ అధ్యక్షత వహించారు తెలుగు తమిళ నటీనటులూ దర్శకనిర్మాతలూ రచయితలూ, టెక్నీషియన్లూ అంతా వచ్చారు పెనుంగొండ పుష్పవృష్టితో పూలమాలలతో జరీ, కాశ్మీర్ శాలువలతో, రజతఫలకాలతో హారాలతో రేలంగిమీద అభిమానాన్ని గౌరవాన్ని ఘనంగా ప్రకటించారు సింహాసనంమీద కూర్చున్న రేలంగి, సింహాసనమూ కూడా సభికులకు కనిపించనంతగా పూలు మునిగాయి ఒక ఘట్టంలో రాజమన్నారుగారు లేచి చూచి, ఎక్కడున్నారండీ అని ఛలోక్తి విసిరారు నాగేశ్వరరావు సాగి వచ్చి కొన్ని హారాలు తీసివేసి, చో తెరిపిచేసిన పిదప

తరువాత రాజమన్నారుగారు ప్రసంగిస్తూ ఈ సన్నివేశాన్ని ఒక * కందపద్యంలో పొదిగి చదివారు

పిల్లల్ని పెద్దల్ని కూడా రంజింపచేస్తు ఎక్కడా ఎబ్బెట్టుగా లేకుండా, మంచి సంస్కారంతో ఎన్నతగ్గ లక్ష్య శుద్ధితో సిద్ధితో ఒప్పే రేలంగి హాస్య నటనాశిల్పాన్ని, హాస్యంకోసం అశ్లీలాలకు చోటివ్వని ఆయన ఉత్తమ సంస్కారాన్నీ ప్రశంసించారు ఆయనను హాస్యనటుడని కాక, నిజమైన నటుడని పిలవాలన్నారు

తరువాత, అంజలీదేవి సావిత్రీ రేలంగి నొసట తిలకం దిద్ది, గంధం పూసి, పన్నీరుజల్లి మంగళహారతి ఇచ్చారు

తరగనిగని

ప్రసిద్ధ తమిళనటుడు ఎం జి రామచంద్రన్ ప్రసంగిస్తూ కళాకారులకు భాషా ప్రాంతీయ భేదాలు తగవనీ, దక్షిణ భారతంలో అవి లేవనీ రావనీ అన్నారు నూరుచిత్రాలు మనగలిగి కోట్లాదిజనాన్ని ఇన్నేళ్ళు నవ్వించగల ప్రజ్ఞగల మనిషి అరుదుగా దొరుకుతాడు కాబట్టి వెయ్యిచిత్రాలు పూర్తి చేసేదాకా ఈయన ఇలాగే ఆడుతూ పాడుతూ నవ్వుతూ నవ్విస్తూ నటించాలని ఆయన అన్నారు

"పదేళ్లు సినిమాల్లో నిలవడం కష్టం అందులోను హాస్యనటుడు నూరు చిత్రాలో చేసిన తరవాతకూడా, జనం అతన్ని సింహాసనం ఎక్కించారంటే, ఆ మనిషి హాస్యానికి తరగనిగని అని విశదం అవుతుందని లింగమూర్తి అన్నారు అన్నిటికీ కాలేజీలు ఉన్నట్టే, నటన నేర్చుకోడానికో 'నాటకకాలేజీ' కావాలనీ, అందుకు పెద్దలంతా కృషిచేయాలనీ ఆయన అన్నారు

"కొన్నాళ్ళ క్రితం నేను ఇంటర్వ్యూ చేయబోయినప్పుడు రేలంగి తన నటజీవితం గురించి మాటలాడుతూ "చుక్కల పర్వతం ఎక్కేశాను, మూకొళ్ళ పర్వతం దాటేశాను" అన్నారు, ఈ రోజున ఆయన నటనస్థాయి చూడగా ఆయన మిగతా పర్వతాలు దాటేసి గర్భగుడిలో ప్రవేశించారనే నాకు నమ్మకం కుదిరింది" అన్నారు ఆరుద్ర

ఎన్ టి రామారావు వందనసమర్పణ చేస్తూ అపార ప్రజ్ఞావంతుడైన రేలంగికి ఈ సన్మానం చంద్రుడికో నూలుపోగువంటిదన్నారు

ఆనందోద్వేగంతో కదిలిపోయిన రేలంగి, సభ్యులందరికీ సహజమైన వినమ్రతతో తనను సన్మానించిన వారికీ, తనను పైకి తెచ్చి ప్రోత్సహించినవారికీ, తనను ఇన్నాళ్లుగా ఆదరిస్తూ ఈ నాటి ఉన్నతికి కారకులైన వారికీ కృతజ్ఞత తెలిపారు

"ఈ సన్మానాలతో నా బాధ్యత మరింత పెరిగిందని నేను ఎన్నడూ మరువను. నా విధి నిర్వాహాలలో, పాత్ర నిర్వాహాలలో ఇంకా జాగ్రత్తగా వ్యవహరించాలనీ, మీ అభిమానానికీ ప్రేమకూ సర్వదా అర్హుడనై ఉండాలనీ ఆకాంక్షిస్తు, ఆ కాంక్షతోనే యథోచితమైన సేవ చేస్తాను" అన్నారాయన ★

* మేలైన హాస్యరసమును భూలోకము
మెచ్చునటుల పోషించిన ఈ,
రేలంగి నటపతిం గని, పూలంగిలోడగి
మనము పూజింపవలెన్

'గాంధారి గర్వభంగం' లో సులోచన



రేలంగి—
వెంకటరామయ్యా-



రెండు పుష్కరాల చిల్లర ముందర కాకినాడయంగ్ మెన్స్‌హాపీ క్లబ్‌లో చిల్లరవేషం వేస్తున్న ఒకపిల్లాడిని చూసి, ఒకనటుడు పుట్టాడు అన్నాడు క్లబ్ డైరెక్టరు. ఆపిల్లడి పేరురేలంగి.

ఆంధ్రదేశంలో నవ్వుకి పుట్టిల్లుగా హాస్యానికి మారుపేరుగా మారుమోగవలసి ఉన్న ఈ పేరు రెండోభాగం పేరు వెంకట రామయ్య. నాటికి రెండు పుంజీల సంవత్సరాల క్రితం రేలంగి రామదాసుగారు అనే హరికథ కుడిఇంట పుట్టాడు వెంకటరామయ్య కుల దీపకుడు వెలశాడు అనుకున్నారాయన హరికి నమస్కరించి.

*   *   *   *   *

యంగ్ మెన్స్‌హాపీ క్లబ్‌వారి రంగస్థలంమీద పుట్టాడు రేలంగిని నటుడు. వచ్చీరానిలేత రెక్కలతో పసి ఊహలతో దాదాపు ఎనిమిదోఏటనే జీవితంమీద స్వయంగా ఎగరడం ఆరంభించాడు. పడ్డాడు. దెబ్బతగిలి ఏడుపొస్తే "ఫర్వాలేదు దెబ్బ నీకు తగలేదు బ్రదర్. నీకు తగిలింది దెబ్బకాదుగుకూ" అని తననుతనే ఓదార్చు కున్నాడు. అంతలోనే తన చమత్కారానికి తనే నవ్వేసుకున్నాడు ఆకలేస్తే మంచినీళ్లు తాగచ్చుట. చాలామంది ఈ ట్రిక్కు చేసి కడుపులో కాముడికి టోకరా యిస్తారు అని చుట్టూఉన్న జీవితం మీద చగువుకుని విట్ మీద హీట్ ఎక్కుపెట్టి లోతైన వాక్యాలు తనమీద తనే ప్రయోగించి నవ్వుకోడం, నవ్వడం, నవ్వించడం అల వాటు చేసుకున్నాడు.

ఈ 'స్వయంపాకానికి' కారణం వాళ్ళ నాన్నగారు రేలంగిలో నట్టుడి పరిమళాన్ని హర్షించ లేకపోవడమే.

ఆయన హరికథలు చెబుతూ ఉండేవారు. ఒక హార్మోనియం పాపు ఉండేది. రేలంగి ఆయనవెంట ఉంటూ, మంచి చిడా వింటూ, ప్రసాదాలూ, అపుడపుడు అల్లరికి తేలిగ్గా చీవాట్లు తింటూ ఉండేవాడు.

ఒకరోజున "నాన్నా నాటకం చూదుగాని రా" అని తీసు కెళ్ళారు నాన్నగారు. శ్రీ కృష్ణుడి నాటంం అది. కృష్ణుడు, మాయావాళ్లూ ఆకాశంలో ఎత్తుగా ఉండి మాట్లాడారు.

"నాన్నా వాడు అంతపైన ఎలా ఉన్నాడూ?" అన్నాడు రేలంగి.

'వైర్ వర్కు' అన్నాడు తండ్రి. తరవాత, లోపలికి తీసు కెళ్ళి అదంతా చూపించాడు. గ్రీన్‌రూమ్‌లో దేవతలూ, కంసుడూ, కృష్ణుడూ వాళ్లు హడావుడిగా ఉన్నారు. ధగధగమని కిరీటాలూ, రంగులూ, అవీ చూసి "గుమ్మైపోయాడు" రేలంగి...

*   *   *   *

"భధ నువ్వు నాటకాలు వెయ్యకూడదు. వాళ్ళు మర్యాద స్థులు కారు ..వాళ్ళతో కలిస్తే, నీకెవరూ పిల్లనివ్వరు.. పెళ్ళి కాదు తెలిసిందా" అన్నారు రామదాసుగారు మర్నాడు.

రేలంగికి తెలియలేదు. "మరీ వాళ్లంతా మనపాపుకివచ్చి నీకు దణ్ణం పెడతారుగా నాన్నా" అన్నాడు.

రేలంగి తొలి-చిత్రం తులాభారం 100వ చిత్రం 'రేచుక్క పగటిచుక్క' ఈ నూరులోనూ పది తమిళంలోనూ, ఒకటి (పాతాళ భైరవి) హిందీలోనూ కూడా విడుదల అయ్యాయి. మొత్తంమీద సాంఘికాలదే అగ్రస్థానం. అవి 50 కాగా, జానపదాలు 34, పౌరాణికాలు 16 ఉన్నాయి. వాటి వివరాలు :

సాంఘికాలు

అన్న తమ్ముడు, ఆడపెత్తనం, అప్పుచేసి పప్పుకూడు, అమ్మలక్కలు, ఆడబిడ్డ, ఇంటిగుట్టు, ఇలవేల్పు, ఇల్లరికం, ఎత్తుకు పైయెత్తు, కోడరికం, భలేరాముడు, భాగ్యరేఖ, భలే అమ్మాయిలు, బ్రతుకు తెరువు, చరణదాసి, చెరపకురా చేడేవు, దాసి, దాంపత్యం, దొంగల్లో దొర, దొంగరాముడు, మనదేశం, మాలతీ మాధవం, మంచి మనసుకు మంచిరోజులు, మాంగల్యబలం, మిస్సమ్మ, మేనరికం, మా గోపి, పక్కయింటి అమ్మాయి, పరదేశి, పరోపకారం, పెద్దమనుషులు, పెద్దరికాలు, పెంకి పెళ్ళాం, పేదరైతు, పేరంటాలు, ప్రియురాలు, ప్రేమ, రాజేశ్వరి, రేపు నీదే, రోజులు మారాయి, లక్ష్మమ్మ, వదిన, వరవిక్రయం, శోభ, షావుకారు, సంసారం, సంతానం, సంకల్పం, సంతోషం.

జానపదాలు

అగ్గిరాముడు, అగ్ని పరీక్ష, అల్లావుద్దీన్ అద్భుత దీపం, అమరసందేశం, బాలనాగమ్మ (రాజరాజేశ్వరి), బాల సన్యాసమ్మ, చంద్రహారం, చండీరాణి, చింతామణి, జయభేరి, ధర్మదేవత, గొల్లభామ, గుణసుందరి కథ, జయసింహ, జయంమనదే, కీలుగుర్రం, రాజనందిని, రాజూపేద, సదారమ, సారంగధర, సువర్ణసుందరి, సౌదామిని, స్త్రీసాహసం, టింగు రంగా, ఉమాసుందరి, విజయగౌరి, మదాలస, మానవతి, పరమానందయ్య శిష్యులు, పాతాళభైరవి, వీరభాస్కరుడు, రేచుక్క పగటిచుక్క.

పౌరాణికాలు

అనసూయ - ధ్రువవిజయం, సతీ అనసూయ, సతీ సావిత్రి, సత్యనారాయణవ్రతం, సక్కుబాయి, చెంచు లక్ష్మి, శ్రీ గౌరీమాహాత్మ్యం, భూలోకరంభ, హరిశ్చంద్ర, తులాభారం, శ్రీ కృష్ణతులాభారం, వాలిసుగ్రీవ, విప్రనారాయణ, మాయాబజార్, మోహినీ భస్మాసుర, నలదమయంతి.

రాముడాయుగారు నవ్వి ఊరుకున్నారు

కేలంగి ఊరుకోలేదు "వరాసరి కంపెనీకి వెళ్ళిపోయి కేసు వేసుంచేస్తానండి" అన్నాడు.

"పోదురూ!"

"ఛా!"

వైఅన్నాంగారి ఆఫీసుల్లో మనపాటందుకే గంధర్వులా వాళ్ళా అనాయపడి గిలగిల తన్నుకునే ప్రమాదం ఉంటేది కాదు అన్నాడు కేలంగి. ఒకమాటం అగి "మనలోమనమాట ఈఆఫీసుల్లోనూ లేదనుకోండి అలాటి కొంపరు" అన్నాడు

వెంకన్నకి రిహార్సల్ గదిలో ఆఫీసు కేలంగిపాట విని ప్రొడ్యూసరుగారి ఇతర నటీనటులుగాని తన్మయులై వెంపరచిపోలేదు అయినాటికి నే కేలంగికూడా తనపాటవిని ఏమంత పరవశం చెందినట్టు వాస్త్రకో భావాలులేవు నిజానికి వడ్డ వందమాలునట్టి వచైద్యుం దగ్గరికి వచ్చేసరికి కేలంగికి పెద్ద అనుమానం వచ్చింది

'మనపాయిస్ కంఠ ప్రత్యుండంగా ఉందనుకో, అయితే ఇది వినడానికి జనం విరగబడిపస్తారా. మరి పోలీసులు లాఠీఛార్జీ చేసి వాళ్ళని పొద్దులో పెట్టాల్సివస్తుందా అని అంతేని దూరదృష్టితో ఆలోచించి పాపాపాలు పటసం అడిగి చుట్టూరాయాని వివరంగా చెప్పాడు క్రొత్తకూడా గానకళ పోషపాగించమని కేలంగి కొప్పాళ్ళావడి ఒతిమాలలేదు.

"కాని, శిష్యులుగానికే అందాకా కేసులు కొందున్నా" అన్నాడు-ఈ ఆఫీసుల్లో అంజలిదేవికి, సావిత్రికి ఉన్నంత గ్లామర్ సంపాదించి పెరిగిన సాయికో పాత్రధారి వద్దమని దిక్కసాధం. "వైకో" అన్నాడు కేలంగి అప్పటి తనధోరణిలో.

* * *

రాత్రి పొద్దుపోయినా పిల్లడు ఇంటికి రాకపోయేసరికి రాముడాయుగారు కంగారుపడి పదిగంటల కేలంగిలో ప్రశ్నించి వదిలేసేకి క్రితందరకూ గట్టిగా పనికట్టేకపోయిన సినిమా విరొట్టి తిరిగి కేలంగి ఫిలిమా ప్రొడ్యూసరు కంపెనీలో సైడ్ వింగన్న పాటున ఉండి ఉద్యోగంలాంటి కన్ను వివ్వాళ్ళి చూస్తూ ఆ రాత్రికేక నిజంకాకపోతే నగటికంలా కంటున్నాడని రాముడాయుగారు ఊహించలేకపోయారు. ఉన్నాడు పొద్దుట కబురు

పొన్నలూరివారి 'దైవబలం'లో రామారావు, జయశ్రీ.



రేలంగి

తెలియగానే ఆయన పరుగుపరుగున కంపెనికి వెళ్ళి "ఏడీవాడు" అని గర్జించాడు

'వాడు' దగ్గిరకి వచ్చి శాయన పీడవలేదు చేసింది తప్పేకాని, హైటులా కనిపిస్తోంది అంది అతడి వాలకం

'నేను రాస్తున్నా నాటకాల్లో వేషాలు వేస్తాను' అన్నాడు రేలంగి

"పోనీండి ఉణ్ణీండి పిల్లలతో ఇక్కడే వుండి చదువుకుంటూ నాటకాలు వేస్తూవుంటాడు" అన్నాడు క్లబ్ పెద్ద

ఆ క్లబ్బులో వుండి పని చేసిన విదేళ్ళూ రేలంగి నిరాఘాటంగా సెకండుఫారం చదువుకున్నాడు

అతని మాటలలోనే—"నేనక్కడ చేరినపుడు సెకండు ఫారంలో ఉన్నాను; విదేళ్ల తరవాత మానేసినపుడూ సెకండుఫారం లోనే ఉన్నాను"

మానేశాక, కొన్నేళ్ళపాటు సెకండుఫారంచదువుకు ఆటంకాలొచ్చాయి—థర్డ్ ఫారం, ఫోర్తు ఫారంలాటివి ఆసమయంలోనే తొలిసారి కంపెనీతో టూర్ వెళ్లివచ్చాడు కంపెనీవారు వంద రూపాయ లిచ్చారు మొదటి సంపాదనను భక్తి పురస్సరంగా పట్టి కెళ్ళి తండ్రికి ఇచ్చాడు రేలంగి ఆయన పొంగిపోయారు దీవించారు విద్యావంతుడవుకమ్మని

తరవాత జీవితంమీద లాటరీ ఆరంభమైంది నాటకాళ్ళమీద నడచిపోతున్న రేలంగికి ఒకసారి నాలుగు డబ్బులు గిట్టేవి ఒకసారి వాటికి బొత్తిగా ఇతగాడి పొడగిట్టేదికాదు ఈస్థితి దాదాపు 1947 దాకా సాగుతూనే వచ్చింది అయినా తెరమీద రేలంగి లాగే తెర వెనుక రేలంగి కష్టాలు పడ్డాడే తప్ప విచారపడలేదు ఒకప్పుడుఆయన తండ్రిగారికి సుస్తీచేసి ఆస్పత్రిలో చేరారు భార్య ప్రసూతి ఆస్పత్రిలో ఉంది అర్జెంటుగా 50 రూపాయిలు కావాల్సి వచ్చాయి తెలిసినవాళ్ళని, తనవల్ల ఉపకారాలు పొందినవాళ్ళనీ అడిగిచూడబోయాడు రేలంగి

అప్పిచ్చువాడు కనబడలేదు; కనబడ్డవాడు అప్పివ్వలేదు

(సశేషం)

'కూతురుకాపురం'లో హేమలత పెరుమాళ్లు



చిత్రలేఖలు

ఆర్యా,

సిలోన్ రేడియోలో ఇంగ్లీషు రికార్డులు పెట్టడంవల్ల బొంబాయి మ్యూజిక్ డైరెక్టర్లూ, హిందీ రికార్డులు పెట్టడంవల్ల నాలిండియన్లూ ఫాన్ లెటర్లతో పడుతున్న బాధలు అర్థం చేసుకుని సానుభూతి తెలుపుతున్నాను ఈ సందర్భంలో నాదికూడా ఇలాటిది మనవే ఉంది ఇది మ్యూజిక్ డైరెక్టర్ల పాటలా కాపీ అయిడియా అనుకోకండి మరేంలేదు ఆ రికార్డులాగే మంచి మంచి ఇంగ్లీసు పిక్చర్లూ అవీ, ఇండియాలో ప్రజాబాహుళ్యం—సినిమావాళ్ళు తప్ప—చూడకుండా శాసనం వేయించాలి దేశీయ పరిశ్రమరక్షణకి ఈ యంపోర్టు కట్ చాలా అవుసరం,

—[కథల (ఇం)పోర్టర్

ఆర్యా,

బాక్సాఫీస్ చిత్రమనగా విపరీతముగా ధనము కురిపించు గొప్ప చిత్రమని ప్రజలలోనూ, చిత్రనిర్మాత, దర్శక, నటీనట ప్రభృతి బృందములోనూ ఒక దురభిప్రాయము ప్రబలియున్నది కాని—బాక్సాఫీసు చిత్రమనగా అట్టిది కాదనియూ, చిత్రం విడుదలయిన మొదటిరోజునే ఆ "బాక్స" "ఆఫీసు" నకు తిరిగి వచ్చు చిత్రమే బాక్సాఫీసు చిత్రముగాయూ ఇంగుమూలముగా ప్రకటించడమైనది బాక్సాఫీసు అని మొహంమీద పేరు రాసుకున్న చిత్రాలుకూడా విజయవంతముగా దెబ్బతింటునవిన్నందువల్ల ఈ సవరణ తేవడమైనది

—[బాక్సాఫీసర్

చలనచిత్ర సోపానపటము

(31-వ పుట తరువాయి)

పనిచేసి తీరతానని ధైర్యం చెప్పింది (ఒకధాన్సు వదులుకోండి)

63 ఒక సకుటుంబరావుగారు పరివార సమేతంగాషూటింగు చూడవచ్చారు మర్యాదలకి అరకాల్షీటుఖర్చు, ఓ ధాన్సు వదులుకోండి.

65 రాఫీలిం కోటాకోసం ఘోరతపస్సు! రెండుధాన్సులు మానుకోండి

66. సెబాష్ రామారావు, రంగారావు, రేలంగి, రాఘవయ్య గారలంతా మీ సెట్టుమీద ఒకే ముహూర్తంలో కలుసుకొన్నారు ఇందర్ని ఒకరిమీదకు తెచ్చినందుకు ప్రమోషన్ పని చురుగ్గా సాగింది 72 కు వెళ్ళండి

71 ఫిలింకోటా వచ్చేసింది! ఇంకోధాన్సు

71 లోకి సరిగ్గా రాకపోతే 71-A లో పడతారు మళ్లీ ప్రదక్షిణం.

73 ఇంతవరకూ తీసిన పిక్చరులో కథ ఏమిటో రైటరు కొంతవరకు పసిగట్టి చెప్పగలుగుతున్నాడు! ఆనందంతో డాన్సు, ఇంకో ధాన్సు

76. సెన్సారీదినం తాడిచెట్టుకింద పాలుతాగినా కల్లే అంటారు కాబట్టి, తాడినీడన తల్లి పిల్లడికి పాలిచ్చేసీను కట్. మళ్లీ తియ్యాలి కాబట్టి 60 వ గడికి వెళ్ళండి

79 ఇంకోపాటని మరమ్మతు చేయుచున్నారు సెన్సారువారే మళ్లీ రికార్డింగు ఓ ధాన్సు వదులుకోండి

80 ఒకసీనులో కొత్తగొకర్కు నగ్నసత్యం అనే డైలాగు గాని, ఆ మాట వినబడేటపుడు కనబడే సీనుగాని కట్ చెయ్యాలి 57 కు వెళ్ళండి

84 రిలీజుకి పోళ్లరద్దీ 81 కి వెళ్లండి. ★

ఎండమావులు

(49 వ పేజీ తరువాయి)

పిస్తుంది. తాడును చూసి తాడు అనుకున్న వాడు—అది తాడు అని భ్రమతో పట్టుకుంటున్నాడే తప్ప, తాడు అని నమ్మి, తెలుసుకుని కాదు. చెలమలో నీళ్లు తాగుతున్న వాడు, ఒకచిత్రం క్రితం తాను దానిని చూసి ఎండమావి అని భయపడ్డాడు అన్న సంగతి మరిచిపోతున్నాడు. అందువల్ల నేటి మనచిత్రాలలో నూటికి బోలెడన్ని—కేవలం భ్రమదారే అవుతున్నాయి. ఫలానా తరహా కథ, కమామిషు, అందులో పాట, ఫలానావాడికి డబ్బిచ్చాయి కాబట్టి మనమూ అదే అలాగే వండుదాం అన్న ధోరణిలోనే సినిమాలు తీస్తున్నారు. అంతేతప్ప ఇది మంచి పద్ధతి' అని గట్టిగా నిర్ణయించి మరీ సాగటం లేదు.



విశ్వరూపావారి సాంఘికచిత్రం 'కూతురు కాపురం'లో అమర్‌నాథ్, జమున.

కథా పదార్థాలు

కథలుకూడా డ్యూయెట్ల దగ్గర్నించి పెళ్ళిసీనుకు చేరేవి ఒకరకం, పెళ్ళినించి పెడాకులమీదుగా గ్రూపుఫొటోకి బయలుదేరేవి ఒకరకం ఇక జానపదాలది ఒకటేదారి

కాగా, లేటెస్టు హిట్ చిత్రం ధోరణిని బట్టి ఈ చిత్రాల వేషభాషలు అమరుతున్నాయి అందువల్లనే సాంఘికాలు జానపద వేషభాషలూ, జానపదాలు సోషల్ ఫాన్సీడ్రెస్సులూ, పౌరాణికాల్లు రకరకాల డైలాగులూ తొడుక్కు బజారుకొస్తున్నాయి ప్రతిఒకటీ, రెండోదానిలా కనిపించబోతోంది. ఆయా కథావస్తువుల ప్రత్యేకత, వాటిపరిమళం విలువ, అవితొడుక్కున్న కొత్తవలువలలో అణగారి పోతున్నాయి ఇవన్నీ జీవితంమీద బులబులాగ్గా వచ్చే ఏకుపా తేలుతూపోతున్నాయి ఈ గందరగోళంలోనే 'డబ్బిచ్చే ధోరణుల'రూపురేఖలను లీలగానైనాచూసి వాటిని అనుసరించాలని ప్రయత్నించడం జరుగుతోంది.

ఈపద్ధతివల్ల చేకూరిన జయాపజయాలనూ లాభనష్టాలను బేరీజువేసిచూస్తే ఇది నిలకడలేనిదనీ, ఫుట్ బాల్ పూల్లు, గాలట్ ఆటల్లో మోసపర్లను పసిగట్టడం లాటిదేననీ తేలుతోంది మూఢనమ్మకాలకి వివక హేతువాదం వెతుక్కొని ఆత్మవంచన చేసుకోవడం లాటిదిఇది అయితే మూఢనమ్మకాలలాగే, బాక్సాఫీసు మంత్రాలకీ మంచి హాస్యరచనా పటిమ, సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఎక్కువ ఎంత మేధావినైనా మొండినైనా శకునాలు ఒకొక్కసారి కంగారు పెట్టి పాడలగొడతాయి అలాగే ఇదీను. కాని అ సమానుకాదు అందులోనూ ఒకడిని అనుకరించేవాడిని అంతకన్న కాదు.

హాలివుడ్‌లో ఈనాడు ఇదే సమస్య ప్రొడక్షన్ చీఫ్‌ల బల్లలమీద పిడికిళ్ళ కింద నలుగుతోంది అక్కడ బాక్సాఫీసు సూత్రాన్ని పేనడానికి హేమాహేమీలు పాత కథలకు పురిపెడుతున్నారు ఆడవాళ్ళ సబ్జెట్టు అనీ, అదనీ ఇదనీ సిద్ధాంతాలూ చెపుతున్నారు అక్కడా, శామ్యూల్ గోల్డ్విన్‌వంటి అనుభవశాలులు ఈ ధోరణిని ఖండిస్తూనే ఉన్నారు

"బాక్సాఫీసు ధోరణి అంటూ ఏమీ లేదు కొత్తదనానికి ఎపుడూ డబ్బొస్తుంది కాపీ సరుకుకు ఎన్నడూ రాదు' అని గోల్డ్విన్ అన్నారు

కథలు కట్టడంలోనైనా మనం ఈ మాటను మన్నించి శ్రద్ధగా ఆలోచించడం మంచిదని ఒక తెలుగు సినిమానీషి అంగీకరించారు ★

పుస్తక సమీక్ష

చిక్కుప్రశ్నకు జవాబు

18 ఏనుగులు, 2 గుర్రములు, 80 ఒంటెలుగాని, లేక, 9 ఏనుగులు, 51 గుర్రములు, 40 ఒంటెలుగాని వర్తకుడు కొని ఉండాలి.

ఘాటూ, ప్లాటూ

బూచి :: (పెద్దకథ): బలివాడ కాంతారావు.

క్రౌన్ సైజులో 181 పేజీలు. వెల 1. 25 న. పై. ప్రచురణ: శోభా ప్రచురణలు, విజయనగరం సిటీ.

రమణారావు అనే బీదగుమస్తా, తులసి అనే భాగ్యవంతుల పిల్లను ప్రేమిస్తాడు. వసంత అనే ఇంకో అమ్మాయి ఈ రమణారావును ప్రేమిస్తుంది. చివరకు వసంతకు రమణారావు రాసిన ఉత్తరంతో, అతన్ని అర్థం చేసుకున్న తులసి రమణారావును పెళ్లి చేసుకోటానికి సిద్ధపడి, ఆమె “లేత గులాబీ రంగుబుగ్గలు సొట్టలు” జేరటంతో ఈ చిన్న కథ పెదకథ రూపంలో ముగుస్తుంది.

ఘాటైన ఘాటూ, ఘాటయిన ప్లాటూ వున్న కొద్దిమంది రచయితలో కాంతారావు గారూ ఒకరు. ఈ పెద్దకథ బలంగానే వున్నా, సన్నివేశాలూ సందర్భాలూ ‘దళం’గా లేకపోవటంవల్ల, కథలో అంతర్గతంగా జరుగుతున్న ‘ప్లాటూ’, రచయిత మస్తిష్కంలో వున్న ‘ఘాటూ’ పాఠకుడికి సుగమంగా అర్థంకాక ఇబ్బందిపెట్టే అవకాశాలున్నై. ఐనా పుస్తకం ప్రారంభిస్తే చివరదాకా చదివించే ఉత్సాహం కలిగిస్తుంది. అక్కడక్కడ, సూటిగా చెప్పే వాక్యాలను, సుడులుగా చెప్పటంవల్ల, రచన గొప్పతనానికి నిదర్శనంగా నించోక పోగా, చదివేవాళ్లను శ్రమపెడుతుంది. “ఆశాపూరితమైన హృదయంతో వచ్చిన రమణారావుకు వసంతహృదయంలో స్వాగత వాక్యాలు చెప్పుతుంది. ఎదుటి హృదయంలో ఇంకో స్త్రీ ప్రతిబింబము ఆరాధింపబడుతోందని పొరపాటునైనా వూహించలేక పోవటం, ఆమెలో కలిగిన ఆనందదీప్తికి కారణం. తన ఆరోగ్యం తులసిద్వారా అడిగిన ప్రేమమూర్తి గంభీరంగా నిశ్చలంగా వున్నట్లు కనబడ్డాడు.”—లాంటి వాక్యాలు సూటిగారాస్తే వుంటే సొగసు వేరు! మన తత్వాలను వివరించటంలో అక్కడక్కడ చక్కని మెళకువలు కనిపిస్తాయి. లక్ష్మణరావుపాత్ర చిత్రణ హాయిగావుంది. వాస్తవ ప్రపంచంలో ఈ పాత్ర లక్షణాలుగల వ్యక్తుల్ని ‘చాలా’మందిని చూడకపోయినా పాత్రతీరూ, ఏ మెచ్చినా తేలిగ్గా తీసుకునే జోరూ చూస్తే మనకు సన్నిహితమైన మనిషిలా కనిపిస్తాడు లక్ష్మణరావు జాలిగా సిగరెట్లు కాలుస్తూ. తమాషా ఐన వేదాంతి అతను. ఒక్కొక్కచోట, “విశాల ప్రపంచంలో సంకుచితంగా బ్రతకటం చితికిపోటానికేగాని పురోభివృద్ధికి మాత్రం కాదు” వంటి ‘ఉవాచ’లు మనకు ధైర్యం చెబుతాయి! తెలుగు నుడికారం కరువు కావటం, కథ చెప్పే విధానం నిదానంగా లేకపోవటం, వున్నట్టుండి ఎక్కడినుంచో ప్రవేశించిన వసంత తపీమని రమణారావును ప్రేమించేయటంలాంటివి మాత్రం హాయిగా నడిచిపోతున్న విశాలమైన సిమెంటురోడ్డుమీద కూడా, ముళ్ళు గుచ్చుకుంటున్నట్లు వుంటాయి!

‘ఆర్కే’

* * *

అతిజాతీయత

స్వాతంత్రయజ్ఞము (నాటిక)

రచన: శ్రీ సూరంపూడి భాస్కరరావు, గవర్నమెంటు కళాశాల, అనంతపురం. పుటలు: 32 వెల: ఒక రూపాయి. పబ్లిషర్సు: పద్మా బుక్ స్టాల్, అనంతపురం.

ఇది ప్రథమ భారత స్వాతంత్ర్య సమరం ఇతివృత్తం గాగల నాలుగు దృశ్యాల నాటిక. అప్పటి సంగతులు చిన్నప్పుడు పెద్దలు చెప్పగా వింటున్నప్పుడే ఒళ్లు పులకరించేది. కాని ఈ నాటికలో ఆ ఆవేశం కనిపించదు. “భగవంతుడు నీ ప్రత్యక్షదైవాన్ని కాజేసు”వంటి పేలవమైన సంభాషణలున్నాయి. 20వ శతాబ్ది ఉత్తరార్థపు జాతీయ భావాలను రచయిత అప్పటి తాంత్యాతోపేతోను, నానా సాహేబ్‌తోను అనిపించడం ‘అతి జాతీయత’ అవుతుందనుకుంటాను.

“మైఁ నహీఁ హుం నజ్మయే జాఁఫిజా
కోయిముఝ్ కో సున్ కే కరేగా క్యా”

అన్నదానికి

“కాను నే నానందనీతిని
వీనులకు విందొసగిక రెవ్వడుకు?”

అని అనువాదం. రెండవ చరణం అనువాదం సరిగా లేదు. “కోయి ముఝ్ కో సున్ కే కరేగా క్యా?” అంటే నా నీతివిని ఎవరికేమి ప్రయోజనం?’ అని భావం.

మూడో దృశ్యంలోని సైనికుల “మార్నింగ్ సాంగులూ” శ్రీ శ్రీ “మరో ప్రపంచం” ముద్రలున్నాయి. ముద్రణ స్ఖాలిత్యాలు దీని విశిష్టత లాగుంది.


నాటికలు

ఇది ఎనిమిది నాటికల సంపుటి. రచయిత: శ్రీ సూరంపూడి భాస్కరరావు, గవర్నమెంటు కళాశాల అనంతపురం. పుటలు 117. వెల: 1-4-0. ప్రకాశకులు: మెహతా పబ్లిషర్సు, అనంతపురం.

దీనిలోని మొదట మూడు నాటికలు— ఆమ్ర, కవి, శునశ్శేపుడు—గేయ నాటికలు. ‘ఆమ్ర’లో ఆమ్రపాల, బింబిసారుని భోగ స్త్రీ. తథాగతుని శరణుపొందడం, ‘కవి’లో మాఘకవి దారిద్ర్యగాథ,’ శునశ్శేఫుడు’లో అంబరీషుని యజ్ఞ పశువైన శునశ్శేఫుని విశ్వామిత్రుడు రక్షించడం ఇతివృత్తం. ఇవన్నీ లోగడ పత్రికలలో ముద్రితమైనవే.

నాటకాల్లో, నాటికల్లో గేయానికీ, పద్యానికీ సందు ఇవ్వరాదనే వారికి ఈ గేయనాటికలు యక్షగానాల లాగ, భామాకలాపాలలాగ ఉంటయికదూ. ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras-1 Editor S. Sambhu Prasad



వలపుల తలపులు

చిత్రకారుడు : బి. నరసింహస్వామి-(కోటబొమ్మాళి-శ్రీకాకుళంజిల్లా)


కొద్ది సన్‌లైట్
చాలా బట్టలను ఉతికింది
-అట్లు చేసినట్టిది దాని అధిక నురగ
కళ్లారా చూస్తే నమ్మకం శంకరం సీత ఉతికిన మెరిసే తెల్ల షర్టును చూచి చాలా సంతోషించినట్లున్నాడు తెల్లగాను, కాంతిగాను, ఉతుకబడిన ఈ బట్టల దొంతర, దుప్పట్లు, తువ్వాళ్లు, చూడండి—ఇవన్నీ అంత కొద్ది సన్‌లైట్‌తో ఉతుకబడినవి !
సన్‌లైట్ యొక్క గుణవంతమగు సమృద్ధయిన నురగ బట్టలను చాలా శుభ్రముగా ఉతుకును మరియు బాదక్కర్లేకుండానే బట్టలోగల ప్రతీ మురికి అణువునూ తొలగించి వేయును ! దీనిని మీరే స్వయంగా ఋజువు చూచుకోండి!
SUNLIGHT SOAP
Rs.10,000 Reward!
SUNLIGHT SOAP
సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును
S 267 X52 TL
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి